సమావేశము - VI
వాల్యూము - III
నెం. 1

వెల : రూ. 21-00
29 డిసెంబర్, 2016
గురువారం,
(శక సం. 1938,
మార్గశిరం - 15)

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

విషయ సూచిక


| | | | |
|---|---|---|---|
| I. | ప్రశ్నోత్తరాలు | ... | 1 |
| II. | సభా కార్యక్రమం : | ... | 16 |
| | 1. ప్రత్యేక ప్రస్తావనలు | | |
| | 2. ప్రకటన | | |
| | 3. వాయిదా తీర్మాన తిరస్కరణ | | |
| III. | లఘు చర్చ : "రాష్ట్రంలో జాతీయ రహదారుల గురించి". | ... | 18 |
| IV. | ప్రభుత్వ బిల్లు : | ... | 28 |

# తెలంగాణ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | శ్రీ కె. స్వామిగౌడ్ |
| డెప్యూటీ ఛైర్మన్ | : | శ్రీ నేతి విద్యాసాగర్ |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శి | : | డా. వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గాప్రసాద్<br>శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి వి.ఎస్. ప్రసన్నకుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి యస్. నాగమణి |

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

## (ఆరవ సమావేశము – పదకొండవ రోజు)

## గురువారం, డిసెంబర్ 29, 2016

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

### I. ప్రశ్నోత్తరాలు

మిస్టర్ ఛైర్మన్: సభకి నమస్కారం. ఇప్పుడు క్వశ్చన్ అవర్. క్వశ్చన్ నెం. 1453..

### బిందు సేద్యం అమలు

ప్రశ్న నెం.1453(101)

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి, ఎం.ఎల్.సి.:- గౌరవనీయులైన వ్యవసాయ శాఖామంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) రాష్ట్రంలో బిందు సేద్యం క్రింద సాగు చేస్తున్న జిల్లావారీ విస్తీర్ణ వివరాలు ఏమిటి?

(ఆ) బిందు సాగు వ్యవస్థను ప్రోత్సహించడానికి రైతులకు సమకూరుస్తున్న ప్రోత్సాహకాల వివరాలేమిటి?

(ఇ) బిందు సేద్యంపై రైతులకు ఏవేని ప్రత్యేక శిక్షణా తరగతులను నిర్వహించడమవుతున్నదా?

ఈ) అయితే, ఆ వివరాలేమిటి?

గౌరవనీయులైన వ్యవసాయ శాఖామంత్రి (శ్రీపోచారం శ్రీనివాసరెడ్డి):- (అ) సవివరమైన పట్టికను సభా సమక్షంలో ఉంచడమయింది

(ఆ) సవివరమైన వివరణను సభా సమక్షంలో ఉంచడమయింది

(ఇ) అవునండీ

(ఈ) సవివరమైన వివరణను సభా సమక్షంలో ఉంచడమయింది

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి: (ఉపాధ్యాయ నియోజకవర్గం- మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ మరియు కరీంనగర్) అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం వచ్చిందే నిధులు, నీళ్లు, నియామాల కోసం. తెలంగాణ రాష్ట్రమంతా మెట్టప్రాంతం కాబట్టి మెట్టప్రాంతంలో వ్యవసాయాన్ని బిందుసేద్యం ద్వారా చేసినట్లయితే కొద్దిగా రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందనే ఉద్దేశంతో, మన రాష్ట్రంలో బిందు సేద్యాన్ని ప్రోత్సహించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని తీసుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిందు సేద్యాన్ని ఎంత విస్తీర్ణంలో సాగు చేస్తున్నారో జిల్లాల వారీగా సవివరంగా మంత్రిగారు సభకి సమర్పించిన పట్టికలో స్పష్టంగా పొందుపరచడం జరిగింది. బిందు సేద్యం చేస్తున్న రైతులకు ఎలాంటి రాయితీలు ఇస్తున్నారనే సమాచారాన్ని కూడా చాలా స్పష్టంగా ఇచ్చారు. మన మంత్రిగారు స్వయంగా రైతు, మన ముఖ్యమంత్రి గారు కూడా రైతే. వీరిద్దరూ కూడా రాష్ట్రంలోని రైతుల సంక్షేమ దృష్ట్యా ఎన్నో వినూత్నమైన కార్యక్రమాలు చేస్తున్నారు, అధునాతనమైన పద్ధతులు అవలంబిస్తున్నాం. ఇంకా దీన్ని విస్తరించడానికి ఏమైనా చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉందా? మా ప్రాంతంలో కాలువల ద్వారా వ్యవసాయం జరగడానికి అవకాశం లేదు, కేవలం బోరు బావుల ద్వారా మాత్రమే వ్యవసాయం చేస్తున్నాం. మా ప్రాంతమైన హుస్నాబాదు కరువుకాటకాలున్న ప్రాంతం. యల్ఓపి గారికి తెలిస్తే కొద్దిగా న్యాయం చేస్తారని అనుకుంటున్నాను. హుస్నాబాదు నియోజకవర్గంలో బోరు బావుల మీద ఆధారపడి ఎక్కువ వ్యవసాయం చేస్తారు కాబట్టి అక్కడ బిందు సేద్యం అనుకూలంగా ఉంటుంది. వ్యవసాయ విస్తరణాధికారులు ఎవరైతే ఉన్నారో వారు భూసార పరీక్షలు నిర్వహించి, సాయిల్ హెల్త్ కార్డులను రైతులకు ఇచ్చి... ఇదిగో మీ

పొలంలో ఈ పంట వేస్తే బాగుంటుందని రైతులను ప్రోత్సహించాలి. దానికి అనుగుణంగా ఏవైనా చర్యలు తీసుకునే అవకాశం ఉన్నదా? దయచేసి చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా రాష్ట్రంలో వివిధ జిల్లాలలో 170.12 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో బోరు బావుల క్రింద రైతులు పంటలు పండిస్తున్నారు. అందులో 5.5లక్షల హెక్టార్లు ఇప్పటి వరకు డ్రిప్ మరియు స్ప్రింక్లర్స్ క్రింద కవరై ఉంది. ప్రత్యేకంగా గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక రైతు కాబట్టి దేశంలో ఎక్కడా లేని విధంగా, నేను కూడా వ్యవసాయదారుణ్ణే కానీ ఎక్కడా వినలేదు, రైతులకు సంబంధించి నిర్ణయాలు తీసుకున్నారు. గతంలో ఒక రైతుకి ఒక హెక్టారుకి మాత్రమే సబ్సిడీ ఇచ్చేవారు, ఒక హెక్టారు మించితే ఇచ్చే వారు కాదు. ఎస్సీ, ఎస్టీలకు అప్పుడు కూడా నూరు శాతం సబ్సిడీ ఉండేది. కేవలం ఒక లక్ష రూపాయలు మాత్రమే సబ్సిడీ ఇచ్చేవారు. రైతు ఏ సామాజిక వర్గానికి చెందిన వారైనా సరే ఇప్పుడు సబ్సిడీకి సంబంధించి ఒక హెక్టారును ఐదు హెక్టార్ల విస్తీర్ణానికి అంటే 12.5ఎకరాలకు పెంచారు గౌరవ ముఖ్యమంత్రిగారు. ఒక ఎస్సీ లేదా ఎస్టీ రైతు 12.5 ఎకరాలలో డ్రిప్ వేసుకుంటే ఆ రైతుకి సబ్సిడీ క్రింద రూ.6.09లక్షలు, బిసిలకైతే 90శాతం సబ్సిడీ ప్రకారం రూ. 5.48లక్షలు వస్తోంది. ఇప్పటి వరకు దేశంలో ఎక్కడా కూడా బిసిలకి సబ్సిడీ లేదు, బిసి రైతాంగానికి సబ్సిడీ ప్రవేశపెట్టిన మొట్టమొదటి రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. అదే విధంగా ప్రతి కులంలో ఉన్న చిన్న, సన్నకారు రైతులకు 90శాతం సబ్సిడీ ఇస్తున్నాం. ఈవిధంగా దేశంలో ఎక్కడా లేదు. మిగిలిన రైతులకు 80శాతం అంటే వారికి సబ్సిడీ రూపంలో ఐదు హెక్టార్లకు రూ.4.87లక్షలు ఇస్తాం. ఇంత భారీ మొత్తంలో ఇవ్వడం ఇప్పటి వరకు ఎక్కడా లేదు.

మన ప్రభుత్వం వచ్చిన తర్వాత 1,05,921 హెక్టార్లను కవర్ చేశాం. గౌరవ సభ్యులు అన్నట్లుగా తెలంగాణ ప్రాంతంలో ఎక్కువ మంది రైతులు బోరు బావుల మీద ఆధారపడి జీవిస్తున్నారు. బిందు సేద్యానికి మంచి రాయితీలున్నాయి, దీని ద్వారా దిగుబడి కూడా పెరుగుతుంది. భూగర్భజలాలు తక్కువగా ఉన్నప్పటికీ కూడా, తక్కువ నీటితో ఎక్కువ పంట పండించే అవకాశం ఉంటుంది, ఎక్కువ విస్తీర్ణంలో పండే అవకాశం ఉంది కాబట్టి అనేక దరఖాస్తులు వచ్చాయి. రాష్ట్రవ్యాప్తంగా 1.32లక్షల మంది రైతులు దరఖాస్తులు పెట్టుకున్నారు. మెట్ట ప్రాంతాలలో బిందు సేద్యానికి సంబంధించి దరఖాస్తులు పెరుగుతున్నాయని చెప్పి మొన్న బడ్జెటు సెషన్స్ అయిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రి గారు విషయాన్ని పరిశీలించి నాబార్డుకి రికమెండ్ చేశారు. నాబార్డు అప్రూవ్ చేసింది, బాంబేకి పంపించాం. మొన్ననే మంజూరు చేస్తున్నట్లుగా లెటర్ వచ్చింది. రూ.1092కోట్లలో రూ.874కోట్లు నాబార్డు ఇస్తుంది, రూ.126కోట్లు రాష్ట్ర ప్రభుత్వం భరించుకోవాలి, రూ.92కోట్లు బెనిఫిషియరీ కంట్రిబ్యూషన్. రైతుకి సబ్సిడీ ఇస్తూ నాబార్డు దగ్గర తెచ్చుకున్న అప్పు ప్రభుత్వమే కడుతుంది, రైతు కాదు. పెండింగులో ఉన్న దరఖాస్తులకు సంబంధించి నాబార్డుతో ఒకవారంలో అగ్రిమెంటు చేసుకుంటున్నాం. అగ్రిమెంటు అయిన వెంటనే పెండింగు దరఖాస్తులన్నీ పరిశీలించి మంజూరీ ఇస్తాం. హుస్నాబాదు, కరీంనగర్, సిరిసిల్ల, జహీరాబాదు, మెదక్ లాంటి జిల్లాలలో మెట్ట ప్రాంతాల నుంచి బాగా దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తులను స్క్రుటినీ చేసి నాబార్డు ఇచ్చిన నిధులతో గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశాలతో వీటన్నింటినీ మంజూరు చేస్తాం.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: (శాసనసభ నియోజకవర్గం) అధ్యక్షా, ధన్యవాదాలు .గౌరవ వ్యవసాయం శాఖామంత్రిగారు మాట్లాడుతూ డ్రిప్ మరియు స్ప్రింక్లర్స్ క్రింద రాష్ట్రంలో దగ్గర దగ్గర 5.50లక్షల హెక్టార్లకి మంజూరీ ఇచ్చామన్నారు. ఒక లక్షకు పైగా అప్లికేషన్స్ పెండింగులో ఉన్నాయని చెప్పారు. కామారెడ్డి, నిజామాబాదు జిల్లాల మధ్య ఎంతో తేడా ఉంది. కామారెడ్డి జిల్లాలో ఒక టైములో పంట వేస్తారు, నిజామాబాదు జిల్లాలో మరొక టైములో వేస్తారు. ఈ విషయం రెండు సంవత్సరాల నుంచి తమరి దృష్టిలో కూడా ఉంది. అప్లికేషన్స్ పెట్టుకొన్నప్పుడు కోటా అయిపోయిందని వాళ్లకి ప్రతిసారీ చెబుతున్నారు. కామారెడ్డి జిల్లాలో డ్రిప్ చెరకు పంటకు వాడుతారు, నిజామాబాదు జిల్లాలోనేమో వరికి వాడతారు. నేను స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. మీరు 2014-15, 2015-16, 2016-17 సంవత్సరాలలో ఏఏ సంవత్సరం ఎన్ని హెక్టార్లకు డ్రిప్ సదుపాయం కల్పించారు? ఒక లక్షకు పైగా దరఖాస్తులు పెండింగులో వున్నాయని అంటున్నారు. వాటన్నింటికీ ఇస్తామని చెప్పారు, చాలా సంతోషం, ఇవ్వండి. 2014-15, 15-16, 16-17 లలో ఏ సంవత్సరం ఎంత మందికి ఇచ్చారు? చెప్పాలని కోరుతున్నాను. ఒక లక్షకి పైగా అప్లికేషన్స్ పెండింగులో ఉన్నాయని అంటున్నారు. దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఇస్తామంటున్నారు, చాలా సంతోషం, ఇవ్వండి.

2014-15లో ఎంతో జోరుగా ఇప్పించారు కానీ 2016-17లో చాలా పూర్‌గా ఉంది. దాని మీద పట్టింపు లేకుండా డిపార్టుమెంటు నిర్లక్ష్యం చేసింది. దాని మీద వాళ్లు ఇంట్రెస్టు చూపించడం లేదు. మనది 74శాతం మంది ప్రజలు వ్యవసాయం మీద ఆధారడి ఉన్న రాష్ట్రం కాబట్టి నిర్లక్ష్యం చేయకండి. మంచి వర్షాలు పడ్డాయి కాబట్టి ఈ డ్రిప్ ఇరిగేషన్ మీద దృష్టిసారించి అప్లికేషన్స్ వస్తే కన్సిడర్ చేసి ఇవ్వండి. అసలు టార్గెట్ ఏమి పెట్టారు? కొత్త జిల్లాలు వచ్చాయి, జనాభా ప్రాతిపదికన చేస్తారా, జిల్లావైజ్‌గా తీసుకుంటారా, ఏ టైపులో

చేస్తారో అడ్వాన్సుగా చెబితే అప్లికేషన్స్ పెట్టుకునే వారికి సులభంగా ఉంటుంది.

శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డిః అధ్యక్షా, గౌరవ యల్ఓపి గారు మాట్లాడుతూ మూడు సంవత్సరాలలో ఎన్ని హెక్టార్లకి డ్రిప్ సదుపాయం కల్పించారని అడిగారు. జూన్ 02, 2014న తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. 2014-15లో 25998 హెక్టార్లకి డ్రిప్ ఇచ్చాం, 4594 హెక్టార్లకి స్ప్రింక్లర్స్ ఇచ్చాం. 2015-16లో 31191 హెక్టార్లకి డ్రిప్ ఇచ్చాం, 8666 హెక్టార్లకి స్ప్రింక్లర్స్ ఇచ్చాం. 2016-17లో దరఖాస్తులు బాగా రావడం జరిగింది. పెండింగు ఉన్న మాట వాస్తవం. 2016-17లో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఇచ్చిన నిధులను ఆధారంగా చేసుకొని 26027 హెక్టార్లకు డ్రిప్, 9445 హెక్టార్లకి స్ప్రింక్లర్స్.. అంటే 35వేల హెక్టార్లకి శాంక్షన్ ఇచ్చాం. అవన్నీ గ్రౌండ్ అయ్యాయి. పెండింగు అప్లికేషన్స్ ఎక్కడెక్కడ ఉన్నాయో వాటన్నింటికీ శాంక్షన్ చేయమని కోరారు. కంబైన్డ్ జిల్లా ఉన్నపుడు నేను కామారెడ్డి మెట్ట ప్రాంతానికి వెళ్లినపుడు నన్ను అడిగారు, కామారెడ్డి ప్రాంతంలో చెరకు పండించడానికి డ్రిప్ సదుపాయం కల్పించాలని కోరారు. కామారెడ్డి అవసరాలను దృష్టిలో పెట్టుకొని వారికి సరిపడ కోటా కేటాయిస్తాం. టెంపరరీగా కోటా కేటాయించాం, ఆ లిస్టు కూడా ఉంది. ఒకసారి నాబార్డు అగ్రిమెంటు అయిన తర్వాత, ఫైనలైజ్ చేసి, జిల్లా అవసరాలను బట్టి అక్కడ చెరకు పండించే రైతాంగానికి ఇస్తాం, గతంలో వాళ్లు కొంత నిర్లక్ష్యానికి గురయ్యారు, ఈసారి డబ్బు ఉంది కాబట్టి వాళ్ల దరఖాస్తులను తీసుకొని, కామారెడ్డికి టార్గెట్ పెట్టి ఆ రైతాంగానికి దీన్ని అందజేస్తాం.

## BASIC FACILITIES IN GOVERNMENT SCHOOLS

LCQ No. 1407(102)

Given Notice of by Sri M. Ranga Reddy, MLC, Sri Mohammed Ali Shabbir, MLC, Sri Ponguleti Sudhakar Reddy, MLC, Smt. Akula Lalitha, MLC:- Will the Deputy Chief Minister & Minister for Education be pleased to state:

(a) Whether it is a fact that more than 17,000 Government Schools in the State donot have Water and Toilet facilities for the students;

(b) Whether it is also a fact that the enrolment in Government Schools has been drastically decreasing; and

(c) If so, measures taken by the Government in this regard ?

Hon'ble Deputy Chief Minister (Education) (SRI KADIYAM SRIHARI):- (a) No Sir, All the 25,966 Government / Local body Schools in the State have at least one functional toilet separately for boys and girls with water arrangement either by way of bore well, tap connection, hand pump, open well etc.

(b) & (c ) No Sir, there is no drastic decrease in the admissions in Government Schools. However, to sustain the enrolment in the Government Schools, admissions have been allowed in Class-I by introducing English medium in 4,872 Government / Local Body Primary Schools in the Academic Year 2016-17 resulting in an increase of 12,012 students when compared to 2015-16. Further, Enrolment drive was conducted under Prof. Jaya Shankar Badi Beta' in the month of June, 2016, involving local teachers, parents and public representatives resulting in the improvement of enrolment in certain zero/low enrolment schools.

Most of the Government buildings are in a very bad condition as most of them were constructed during the period of British. Further, in respect of school buildings, near about 175 schools have no class rooms and 3745 schools are running in single rooms in the state.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ః అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు సమాధానం చెబుతూ ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీరు, విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా టాయిలెట్స్, అన్ని సౌకర్యాలున్నాయని చెప్పారు. ఇది పచ్చి అబద్ధం. ఒక్క హైదరాబాదు గురించే చెబుతున్నాను. రాష్ట్ర ప్రభుత్వం సుధీర్ కమిటీని వేసింది. ఆ కమిటీ రిపోర్టు కూడా ఇచ్చింది. ఒక్క హైదరాబాదులోని ఉర్దూ మీడియం హైస్కూల్స్, ప్రైమరీస్కూల్స్ మొత్తం 171 ఉంటే అందులో 137 స్కూల్స్‌లో ఎలక్ట్రిసిటీ లేదు. 70 స్కూల్స్‌లో తాగునీరు లేదు, దాదాపు 67 స్కూల్స్‌లో ఫర్నీచర్ లేదు, క్లాసురూములు లేవు. ఈ విషయాన్ని సుధీర్ కమిటీ రిపోర్టులో చెప్పారు. అది మా నాలెడ్జ్‌లో కూడా ఉంది.

سب اسکولوں میں پورے facilities ہیں۔

మీకు తెలుసు, రాష్ట్రంలో 1231 స్కూల్స్ స్టూడెంట్స్ లేక మూతపడ్డాయి. మనందరికీ తెలుసు, జాతీయ స్థాయిలో అక్షరాస్యత 70 శాతం ఉంది కానీ 29వ రాష్ట్రమైన మన తెలంగాణలో అక్షరాస్యత శాతం 64.76శాతంగా ఉంది.

శ్రీ కడియం శ్రీహరి : వారు స్కూల్స్‌లో అవసరమైన మౌలిక సదుపాయాల గురించి మాట్లాడకుండా వేరే విషయాలు మాట్లాడుతున్నారు.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: మంత్రిగారూ, మీరు చాలా అనుభవం ఉన్న వారు, ఎడ్యుకేషన్ మీకు pet subject. ప్రభుత్వ పాఠశాలల్లో చదివేది దళిత విద్యార్థులు, పేద విద్యార్థులే. కాబట్టి మీరు ఈ విషయంలో కోపానికి రాకుండా కొంచెం ఓపికతో వినండి. ప్రభుత్వ పాఠశాలల పరిస్థితిని బాగు చేయండి. ఎందుకు పిల్లలు ప్రైవేటు పాఠశాలలకు వెళుతున్నారు? ప్రైవేటు స్కూల్స్‌లో బి.ఇడి క్వాలిఫైడ్ టీచర్స్ కూడా ఉండరు, ఆ టీచర్స్‌కి నెలకి కేవలం రూ.5వేలు, రూ.10వేలు జీతాలు ఇస్తూ, పిల్లల నుంచి మాత్రం వేల కొద్ది ఫీజులు వసూలు చేస్తున్నారు ఆ స్కూల్స్ మేనేజ్‌మెంటు వాళ్లు. సెయింట్ మేరీస్ అని, సెయింట్ ఫాతిమా అని ఏదో ఒక పేరు పెట్టుకొని పెద్ద మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నారు. గవర్నమెంటు స్కూల్స్‌లో ఒక్కొక్క టీచర్‌కి నెలకి రూ.50వేల నుంచి లక్ష రూపాయల వరకు జీతం వస్తోంది. ఈవిధంగా టీచర్స్‌కి పెద్ద ఎత్తున జీతాలు ఇస్తున్నా కూడా విద్యార్థులు ఎందుకు రావడం లేదు? ప్రభుత్వ పాఠశాలలు ఈ స్థితిలో ఉండడానికి కారణం మా ప్రభుత్వమా, మీ ప్రభుత్వమా అని అనకండి. ఎవరు చేసినా ఉమ్మడి రాష్ట్రంలో మనకి అన్యాయం జరిగిన మాట వాస్తవం.

**10.20 ఉ.** దాని గురించే ప్రత్యేక తెలంగాణ కావాలని కోరుకున్నాం, తెచ్చుకున్నాం. గత ప్రభుత్వాలని, గత ప్రభుత్వాలని ఊరికే ఊతపదంగా వాడకుండా ఈ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు అయింది. మన రాష్ట్రం అక్షరాస్యతలో చాలా వెనుకబడి ఉంది. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు

یعنی جنگی پیانہ پر آپ war type میں ایک package بنائیے۔ بنا کر ٹیچرس کا۔۔۔ میں ایک بات بتاتا ہوں ہمارے سدھاکر ریڈی صاحب کچھ نہیں سمجھا۔۔۔

నేను చాలా గ్రామాలను పర్యటించినప్పుడు చూడడం జరిగింది. ఉపాధ్యాయులు మూడు, నాలుగు సి.ఎల్. లెటర్స్ పాఠశాలలో పెట్టి పోతారు, absent ఉంటారు. వారు పాఠశాలకు రారు. ఎప్పుడైనా ఎవరైనా అధికారులు తనిఖీలకు వస్తే ఆ లేఖలు చూపిస్తారు. ఎందుకంటే, కొన్ని వాస్తవాలు మాట్లాడుకోవాలి. టీచర్ అసోసియేషన్ వారికి మామీద కోపం వస్తుంది. కానీ, మన పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించాలి.

غریب بچوں کی زندگی کا سوال ہے یہ۔ تو وہ لگا دیتے وہ لوگ application. کیا بولے تو ٹیچر کل ہی لگائے۔ ارے۔۔۔

శ్రీ పూల రవీందర్ : (ఉపాధ్యాయ నియోజకవర్గం-వరంగల్, ఖమ్మం మరియు నల్గొండ) అధ్యక్షా, ఎల్‌ఓపి గారు మాట్లాడిన దానిని మేము పూర్తిగా, తీవ్రంగా ఖండిస్తున్నాము. గౌరవ ఎల్‌ఓపి గారు మాట్లాడుతూ, పాఠశాలల్లోని ఉపాధ్యాయులు నాలుగు అప్లికేషన్స్ పెట్టి బడికి రాకుండా సంతకాలు పెడుతున్నారని అంటున్నారు. దీనిని వెనెక్కి తీసుకోవాలని కోరుతున్నాను. రికార్డుల నుండి తొలగించాలని కోరుతున్నాను. ఈ శాసనపరిషత్తులో ఉన్నటువంటి గౌరవ సభ్యులు, పెద్దలందరు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొని వచ్చినవారే. అలాగే మరుగుదొడ్ల గురించి గౌరవ ఎల్‌ఓపి గారు అడిగారు. అధ్యక్షా, నేను ఒక ఉపాధ్యాయ సంఘం నాయకుడిగా పలు సందర్భాల్లో చాలా విషయాలు పలుమార్లు ఆరోజు ఉన్నటువంటి ముఖ్యమంత్రుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. అందులో భాగంగా మరుగుదొడ్లు లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని అప్పుడున్నటువంటి ముఖ్యమంత్రుల దృష్టికి తీసుకువెళ్లాను. కానీ, ఏనాడు పట్టించుకోలేదు.

మిస్టర్ ఛైర్మన్ : మీరు మీ అభ్యంతరం ఏమిటో చెప్పండి.

శ్రీ పూల రవీందర్ : అధ్యక్షా, దానికి సంబంధించిన అంశమే మాట్లాడుతున్నాను. తెలంగాణ ఏర్పడిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారికి దరఖాస్తు చేసుకోగానే వెంటనే ప్రతి ప్రభుత్వ పాఠశాలలకి ఒక స్కావేంజర్ మరియు ఒక అటెండర్‌ని ఇవ్వడం జరిగింది. ఇది సత్యం. అన్ని పాఠశాలలకు మేము తిరుగుతుంటాం.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, నేను ఆన్ రికార్డు చెబుతున్నాను. కామారెడ్డి జిల్లా, సదాశివనగర్ మండలం, ఉప్పల్‌వాయి గ్రామంలో 29రోజులుగా ఒక ప్రధానోపాధ్యాయుడు పాఠశాలకు రానే రావడం లేదు. కానీ, ఆయనకు అటెండెన్స్ పడుతూనే ఉంటుంది. పేపర్లో కూడా వచ్చింది, ఆన్ రికార్డు ఉంది. కావాలంటే మీద్వారా మా సభ్యుడికి కూడా పంపిస్తాను. ఒకసారి మా సభ్యుడు సుధాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ, ఈ విషయాన్ని ఈ హౌజ్‌లోనే ప్రస్తావన తీసుకువచ్చారు. కాబట్టి, నేనేదో వాపస్ తీసుకోవాలి, నేనేదో నేరంగా మాట్లాడినాను. అంటే ఎలా... అనేక గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో బీదవారి పిల్లలు చదువుతున్నారు. తాండాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో అనేకమంది పేదపిల్లలు చదువుతున్నారు. ఉపాధ్యాయులు పాఠశాలలకు వెళ్లడం లేదు. దాని బదులు ఇంకో ఉపాధ్యాయులను పెట్టుకుంటున్నారు. చాలా ప్రభుత్వ పాఠశాలల్లో తక్కువ శాతం పిల్లలు చదువుకుంటున్నారు. మనదగ్గర మౌలిక వసతులు బాగున్నాయి. ఉపాధ్యాయుల వేతనాలు బాగున్నాయి. లెక్కలు, సైన్స్, ఇంగ్లీష్ బాగా చదువుకున్న ఉపాధ్యాయులున్నారు. బి.ఈడి. పాస్ అయినటువంటి ఉపాధ్యాయులున్నారు. అలాంటి

క్వాలిఫికేషన్స్ ఏమీ లేకుండా చెప్పేటువంటి ప్రైవేటు పాఠశాలలకు పిల్లలు వెళ్తున్నారు. ప్రైవేటు పాఠశాలల్లోనే అయితే మన పిల్లలు బాగా చదువుతారనేది మైండ్‌సెట్ మన వాళ్లలో ఉన్నది. ఆ పార్టీ, ఈ పార్టీ అని కాకుండా అందరం కలిసి ప్రభుత్వ పాఠశాలలను ముందుకు తీసుకుపోవాలి. మా ప్రభుత్వంలో కూడా అలానే జరిగింది. నేనేదో వేరేగా అంటలేను. ఈ సిస్టమ్‌ని పూర్తిగా మార్చేందుకు మనందరం ఒక మూమెంట్‌ను తీసుకువచ్చి

سرکاری اسکولوں میں پڑھو۔حکومت ہر چیز دینے کے لئے تیار ہے۔ہمارے پاس آپ کے لئے بہتر سے بہتر teaching staff ہے، آپ کے لئے پینے کا پانی ہے، latrine ہے،ارے صاحب، private schools میں کوئی playground نہیں ہے۔اپنے ہاں اسکولس میں playground ہے، اور ہر چیز کی سہولت ہے۔مگر publicity دینے میں ہم نا کام ہو رہے ہیں۔وہ private والے اچھا marketing کر رہے ہیں۔وہ اپنے بچوں کو لے کر چلے جا رہے ہیں۔ہم مارکٹنگ میں فیل ہو رہے ہیں، ہمارے بچوں کو ہم نہیں پڑھا سک رہے ہیں۔

శ్రీ ఎన్. రామచంద్ర రావు : (పట్టభద్రుల నియోజకవర్గం– మహబూబ్‌నగర్, రంగారెడ్డి మరియు హైదరాబాద్) అధ్యక్షా, ఈమధ్య నల్గొండ జిల్లాలో ఏదో పాఠశాలలో ఒక పాప వేడి, వేడి సాంబార్‌లో పడి చనిపోవడం జరిగింది. ఈ విషయంలో స్పందించి పాఠశాలల్లో వంటలు చేసే స్థలం ప్రత్యేకంగా ఉండాలని National Human Rights Commission ఒక డైరెక్షన్ కూడా ఇవ్వడం జరిగింది. ఈ విషయాన్ని గౌరవ మంత్రివర్యులు దృష్టిలో పెట్టుకోవాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ ఫారూక్ హుస్సేన్ : (నామినేటెడ్)అధ్యక్షా, గౌరవ ఎల్‌ఓపి గారు మాట్లాడుతూ, సుధీర్ కమిటీ ఒక రిపోర్టు ఇచ్చిందని చెప్పారు. ఎల్‌ఓపి గారు 2006లో మంత్రిగా పని చేశారు. అప్పుడు పాఠశాలల్లో ఎడ్లను కూడా కట్టేయలేమని సచార్ కమిటీ రిపోర్టు ఇచ్చింది. కానీ 2004 నుండి 2014వరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నది. అప్పుడు ఏమీ చేయలేక ఈ రెండు సంవత్సరాల్లో మీరు ఏమి చేశారని అడిగితే ఎలా అధ్యక్షా.

శ్రీ డి. రాజేశ్వర రావు : (నామినేటెడ్) అధ్యక్షా, మీరు ఎల్‌ఓపి గారికి సీనియర్ మెంబర్ అని టైటిల్ ఇచ్చారు. సెంట్‌మేరీ అని పదం పలుకుతూ, సెంట్‌మేరీ అని పేరు పెట్టుకొని తప్పులు చేస్తున్నారని అన్నారు. సెయింట్‌మేరీ అనే పదాన్ని వాడినందుకు ఆయన క్షమాపణ చెప్పాలి. ఆ పదాన్ని రికార్డుల్లోంచి తొలగించాలి. ఏ పాఠశాల వారైతే తప్పు చేశారో వారిపై చర్యలు తీసుకోవాలి.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, సెయింటమేరి పేరు ఒక కమ్యూనిటీకి respectable word ఉంది.

اسلام میں بھی بی بی مریم کو پیغمبر کی ماں کا درجہ ہے، بالکل، میں اپنے الفاظ واپس لے رہا ہوں۔

శ్రీ పూల రవీందర్ : అధ్యక్షా, సుమారు 26వేల పాఠశాలలు ఉన్న మన రాష్ట్రంలో ఒక్క పాఠశాలను ఉదాహరణగా తీసుకొని చెప్పారు. ఒకవేళ ఆ పాఠశాలలో పొరపాటు జరిగితే వారు ఒక ప్రజాప్రతినిధిగా వెంటనే అధికారులకి ఫిర్యాదు చేయాలి. అంతమాత్రానా రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ఉపాధ్యాయులందరినీ అగౌరవపరుస్తూ మాట్లాడడం ఎంతవరకు సమంజసం? ఆ పదాలను వారు వెనక్కి తీసుకోవాలి. ఆ పదాలను రికార్డుల్లోంచి తొలగించాలని కోరుతున్నాను. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గింది అన్నారు. నేను ఆనాడు ఉన్నటువంటి ముఖ్యమంత్రులకి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలు ఏర్పాటు చేయాలని దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఏనాడూ ఎవరూ స్పందించలేదు. ఆ ప్రభుత్వ హయాంలో ఒక్కొక్క జిల్లాలో మూతపడ్డటువంటి దాదాపు వంద పాఠశాలలను తిరిగి తెరిపించాలని నేను ఒక ఎమ్మెల్సీగా గౌరవ ఉప ముఖ్యమంత్రి గారికి ఒక దరఖాస్తు పెట్టుకుంటే వెంటనే స్పందించి గంట లోపలే నిర్ణయం తీసుకొని ఒక్కొక్క జిల్లాలో వంద ఇంగ్లీష్ మీడియం పాఠశాలలను పున ప్రారంభించిన ఘనత ఈ ప్రభుత్వానికి ఉంది.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : (శాసనసభ నియోజకవర్గం) అధ్యక్షా, పాఠశాలల యొక్క మౌలిక సౌకర్యాలు పెంచాల్సిన అవసరం ఉంది. సర్వశిక్ష అభియాన్‌కి గానీ, రూసా క్రింద కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు గతంలో వచ్చాయి, ఇప్పుడు కూడా వస్తున్నాయి. Utilization Certificates ఎన్నింటికి ఇచ్చారు? ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి? దానివల్ల ఎన్ని నిధులు ల్యాప్స్ అయ్యేటువంటి పరిస్థితి ఉంది? మధ్యాహ్న భోజన పథకం క్రింద చెల్లించాల్సిన డ్యూస్ ఎన్ని ఉన్నాయనేది స్పష్టంగా తెలియజేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నా దగ్గర ఉన్నటువంటి సమాచారాన్ని కూడా ప్రభుత్వానికి ఒక నోట్‌ద్వారా పంపిస్తాను. పాఠశాలల్లో మరుగుదొడ్లు లేక అనేక మంది ఆడపిల్లలు పాఠశాలలకు పోలేనటువంటి అనేక సంఘటనలు ఉన్నాయి. పత్రికల్లో వచ్చిన సమాచారం నా దగ్గర కొంత ఉంది. ఈ విషయాన్ని మానవీయ కోణంలో ఆలోచించి ప్రభుత్వం ఏవిధంగా చేస్తారో ఆలోచించుకొని అన్ని జిల్లాల్లో ఒకసారి రెవ్యూ చేసి కనీస వసతుల కల్పించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎన్ని పాఠశాలలకి క్రీడా మైదానాలు ఉన్నాయి? ఎన్ని పాఠశాలలకు త్రాగునీటి వసతి కల్పిస్తున్నారనే విషయాలు కూడా స్పష్టంగా హౌజ్ ముందుంచాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ నారదాసు లక్ష్మణరావు : (స్థానికసంస్థలు–కరీంనగర్) అధ్యక్షా, కరీంనగర్‌లో చాలా పురాతనమైన ఒక ఉన్నత పాఠశాల ఉంది. అందులో 150 మంది మాత్రమే విద్యార్థులుండేవారు. అక్కడున్న ప్రధానోపాధ్యాయులు ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని 8, 9, 10వ తరగతుల్లో విద్యార్థుల సంఖ్య 450కి పెంచడం జరిగింది. దానికి అనుబంధంగా ఒక integrated social welfare hostel కూడా ఉంది. ఆ పాఠశాల ఉపాధ్యాయుడు 8, 9, 10వ తరగతుల్లో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టాలని ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారు. ఆ పాఠశాలకి ఇంగ్లీష్‌మీడియానికి కావాల్సిన అన్ని అర్హతలు, వసతులు ఉన్నాయి. కానీ, ఆ దరఖాస్తు ఇంకా ప్రభుత్వం వద్దనే పెండింగ్‌లో ఉంది. నాకు తెలిసి అది విద్యాశాఖ డైరెక్టర్ దగ్గర ఉన్నది. అదేవిధమైనటువంటి అర్హతలు, సౌకర్యాలు ఉన్నటువంటి సిద్ధిపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకి అనుమతి ఇవ్వడం జరిగింది. కానీ, కరీంనగర్‌లో ఉన్నటువంటి ఈ ప్రభుత్వ పాఠశాలకు ఇంతవరకు ఆ అనుమతి ఇవ్వలేదు. కాబట్టి ఆ పాఠశాలలోని 8, 9, 10వ తరగతుల్లో ఇంగ్లీష్‌మీడియం ప్రవేశపెట్టడానికి అనుమతి ఇవ్వాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, ఎల్‌ఓపి గారు మంచి ప్రశ్న వేశారు. ప్రజాప్రతినిధులుగా మేము ఏమి చేస్తే, ప్రభుత్వం ఏమి చేస్తుంది అనే సమాచారాన్ని ఇవ్వాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

SRI SYED ALTAF HYDER RAZVI: (Assembly Constituency) Regarding facilities to be provided in the Government educational institutions particularly in the primary and high schools across the State, is a very important subject which needs to be taken care of by the Government on top priority. A large number of schools in the State are lacking basic infrastructural facilities and where the facilities are provided, there is no proper maintenance. After formation of the State of Telagana, the Home Department has sanctioned a specific fund for the maintenance of the Police Stations both in rural and urban areas and similarly during the course of the Legislature Welfare Committee meeting held recently, we have suggested to the Government to provide some funds towards maintenance of the essential services in the schools. My party demands immediate action by the Government to provide facilities and allocation of funds towards maintenance of the same in all the schools in the State.

శ్రీ కడియం శ్రీ హరి : అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థను పటిష్టం చేయవలసిన అవసరం ఉంది. వారసత్వంగా వచ్చిన అవలక్షణాలు అనేకం తెలంగాణ విద్యా వ్యవస్థలో నెలకొని ఉన్నాయనడంలో నాకు ఎలాంటి సందేహం లేదు. ఆ ప్రభుత్వం, ఈ ప్రభుత్వం అని కాదు కాని, వాస్తవ పరిస్థితులు దృష్టిలో పెట్టుకొని అందరం కలసి విద్యా వ్యవస్థను బాగు చేసుకోవాలని, మెరుగుపరచుకోవాలని పెద్దలు మహమ్మద్ అలీ షబ్బీర్ గారు కూడా చెప్పారు. దానితో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. నేను విద్యాశాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత అప్పటి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పది జిల్లాలలో అన్ని ప్రాంతాలను నేను సందర్శించడం జరిగింది. అన్ని జిల్లాలలోని మంత్రులతో, ప్రజాప్రతినిధులతో, అధికారులతోని చాలా సుదీర్ఘమైన సమీక్షా సమావేశాలు నిర్వహించి పాఠశాలల్లో ఉన్నటువంటి వాస్తవ పరిస్థితులను తెలుసుకోడానికి ప్రయత్నం చేశాను. ప్రతి సంవత్సరం కూడా ప్రభుత్వ పాఠశాలల నుండి ప్రైవేటు పాఠశాలలకి విద్యార్థులు వెళుతున్నారు. పేద, బడుగు బలహీన వర్గాలకు చెందిన పిల్లలు కూడా ప్రైవేటు పాఠశాలల్లో చేరిపోతున్న కారణాలేంటో తెలుసుకోడానికి మేం ప్రయత్నం చేశాం. వాస్తవంగా మా దృష్టికి వచ్చిన మూడు ముఖ్యమైన కారణాలు ఏమిటంటే, ఒకటి–ప్రభుత్వ పాఠశాలల్లో సరియైన కనీస వసతులు లేకపోవడం. రెండు–ఉపాధ్యాయులు రెగ్యులర్‌గా పాఠశాలలకి రాకపోవడం. మూడు–ఇంగ్లీష్‌మీడియంలో పిల్లలను చదివించాలనే కోరిక తల్లిదండ్రులలో ఉండడం వలన ఎక్కువ మంది తల్లిదండ్రులు పేదవాళ్లయినా అప్పులు చేసి వాళ్ల పిల్లలను ప్రైవేటు పాఠశాలలకి పంపిస్తున్న పరిస్థితులను మేము గమనించడం జరిగింది. దానికొరకు మన పాఠశాలలను పటిష్టం చేస్తే తప్ప, మనం ఈ మైగ్రేషన్‌ని అరికట్టడానికి వీలు కాదని భావించడం జరిగింది. ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల నుండి దాదాపుగా లక్షా, లక్షా యాభైవేల మంది పిల్లలు ప్రైవేటు పాఠశాలలకి వెళ్తూ ఉంటారు. ఇది ఈ సంవత్సరం, ఆ సంవత్సరమని కాదు ప్రతి సంవత్సరం కూడా ఇది జరుగుతున్నది. ఏదైతే మైగ్రేషన్ జరుగుతున్నదో దానిని అరికట్టాలని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి ఆదేశాలతో అనేక చర్యలు చేపట్టడం జరిగిందని తమరి ద్వారా గౌరవ సభ్యులకి తెలియజేస్తున్నాను.

చాలా పాఠశాలల్లో టాయ్‌లెట్స్ ఉన్నాయి. చాలా పాఠశాలల్లో ట్యాప్స్ ఉన్నాయి. గౌరవ సభ్యులు తెలియజేసినట్లుగా కాకపోతే మెయింటనెన్స్ సరిగ్గా లేకపోవడం వలన ఆ కట్టిన టాయ్‌లెట్స్ సరిగ్గా

పని చేయడం లేదు. ఉన్న ట్యాప్స్ కూడా పని చేయడం లేదని తమరి ద్వారా గౌరవ సభ్యులకి తెలియజేస్తున్నాను.

అందుకనే మెయిన్‌టనెన్స్ కొరకు ఈ సంవత్సరం ప్రత్యేకంగా సర్వశిక్ష అభియాన్ నుండి, ఆర్ఎంఎస్ఏ నుండి ఇప్పటికే పాఠశాలలకు రూ.63కోట్లు విడుదల చేయడం జరిగింది. ఈ మెయింటనెన్స్‌లో ఉన్నత పాఠశాలలకి లక్ష రూపాయల చొప్పున, ప్రాథమికోన్నత పాఠశాలలకి యాభైవేల చొప్పున సంవత్సరానికి విడుదల చేశాం. విడుదల చేయడమే కాకుండా ఆ నిధులను ఏ రకంగా ఖర్చు చేయాలనే స్పష్టమైన గైడ్‌లైన్స్ కూడా ఇవ్వడం జరిగింది.

నేను గౌరవ సభ్యులందరినీ కోరుతున్నాను. వందమందికి ఎక్కువగా ఉన్న ప్రతి ఉన్నత పాఠశాలకి కూడా లక్ష రూపాయలు మేము విడుదల చేశాం. అంతకంటే తక్కువగా ఉన్నటువంటి ప్రాథమికోన్నత పాఠశాలలకి, ప్రాథమిక పాఠశాలలకి యాభైవేలు విడుదల చేశాం. ప్రతి ఉన్నత పాఠశాలలో మెయిన్‌టనెన్స్ కొరకు ఇద్దరిని అపాయింట్ చేసుకోవడం కొరకు స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీకి అధికారం ఇచ్చాం. అందులో ఒకరేమో రాత్రంతా నైట్ వాచ్‌మెన్‌గా పని చేసి తెల్లారే సరికి టాయ్‌లెట్స్‌ని శుభ్రపరచడం, ఒకవేళ మొక్కలు గనుక ఉంటే వాటికి నీళ్లు పట్టడం, పాఠశాల ప్రాంతమంతా క్లీన్‌గా స్వీప్ చేసి ఉదయం తొమ్మిది గంటలవరకు ఉండి అతను వెళ్లిపోవడం. మరొకరేమో రోజంతా పాఠశాలలో ఉండి అటెండర్ డ్యూటీ చేయడం. ప్రాథమికోన్నత మరియు ప్రాథమిక పాఠశాలల్లో ఒక వర్కర్‌నే పెట్టుకోమని చెప్పాం.

దయచేసి గౌరవ సభ్యులందరినీ కోరుతున్నాను. మీరు ఎప్పుడైనా ఏదైనా పాఠశాలలను సందర్శించినప్పుడు సభలో మంత్రివర్యులు ఈరకంగా చెప్పారు. మీకు గ్రాంట్స్ వచ్చాయా? లేదా. వస్తే మీరు అపాయింట్ చేసుకున్నారా? లేదా. వారు పని చేస్తున్నారా? లేదా. ఏదైనా సాంకేతిక పరమైన సమస్యలు ఉన్నాయా అని తెలుసుకొని నాకు రిపోర్టు చేస్తే అవి definitely rectify it. దయచేసి గౌరవ సభ్యులు చూసి చెప్పండి. ప్రభుత్వం తప్పకుండా చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నది. పాఠశాలల్లో కనీస వసతుల మెయింటనెన్స్ కొరకు ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నది.

ఒకవైపు ఈ పని చేయడమే కాకుండా స్వచ్ఛ పాఠశాలల్లో గత సంవత్సరం 17వేల టాయ్‌లెట్స్ నిర్మించడం జరిగింది. ఆ రకంగా ఈనాడు 25,966 పాఠశాలల్లో టాయ్‌లెట్స్ నిర్మించడం జరిగింది. కాకపోతే నిర్మించిన టాయ్‌లెట్స్ కొన్ని ఫంక్షనింగ్‌లో లేవు. నిర్మించిన టాయ్‌లెట్స్ కొన్ని బాలురకి, బాలికలకి సపరేట్‌గా లేవు. నిర్మించిన టాయ్‌లెట్స్‌లలో కొన్ని విద్యార్థుల సంఖ్యకి సరిపోయినన్ని టాయ్‌లెట్స్ లేవు. This I will agree. మొత్తానికి మొత్తంగా లేవని కాదు గాని, ఉన్నవి సరిపోయేన్ని లేవు. కొన్ని ఉన్నా కూడా అవి పని చేయడం లేదు. వాటిని మెయింటెన్ చేయడానికే ఈ గ్రాంట్స్ విడుదల చేయడం జరిగిందని తమరిద్వారా గౌరవ సభ్యులకి తెలియజేస్తున్నాను.

వాస్తవంగా దాదాపు రూ.235కోట్లు ఇప్పటికే కనీస వసతుల కొరకు వివిధ హెడ్స్ క్రింద మేము పాఠశాలలకు విడుదల చేయడం జరిగింది. ఇవి వాటర్ సప్లై కొరకు కావచ్చు, టాయ్‌లెట్స్ కొరకు కావచ్చు, అదనపు తరగతి గదుల కొరకు కావచ్చు, డిజిటల్ క్లాస్‌రూములు ఏర్పాటు కొరకు కావచ్చు, కాంపౌండ్ వాల్స్ కొరకు, కిచెన్ షెడ్స్ కొరకు, పవర్ సప్లై కొరకు విడుదల చేయడం జరిగింది.

ఒక హైదరాబాద్ జిల్లాలోనే పదిహేను మంది ఎమ్మెల్యేలు వారి, వారి నియోజకవర్గ అభివృద్ధి ఫండ్ నుండి రూ.1కోటి చొప్పున మాకు కాంట్రిబ్యూషన్ ఇస్తే దానికి మ్యాచింగ్‌గా రూ.3కోట్లు చేసి దాదాపు రూ.45కోట్లతోటి హైదరాబాద్ జిల్లాలోని పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నాను.

**10.40 ఉ.** గత నెలలోనే ప్రొసీడింగ్స్ కూడా ఇచ్చాం. యస్.యస్.ఏ. నుంచి గానీ, ఆర్.యం.ఎస్.ఏ. నుంచి గానీ ఏ component అయితే దానికి సరిపోతుందో ఆ component నుంచి డబ్బులు ఇచ్చే ప్రయత్నం చేస్తున్నాం. అదే కాకుండా చాలా మంది ఎంఎల్ఏలు మాకు ప్రపోజల్స్ ఇచ్చారు. ఆ ఎంఎల్ఏలు ఇచ్చినటువంటి ప్రపోజల్స్ అన్నీ కూడా మేము పరిశీలిస్తున్నాము. పరిశీలించిన తదుపరి వాటన్నింటిని కూడా శాంక్షన్ చేసే ప్రయత్నం చేస్తున్నాం. నేను గౌరవ ఎంఎల్ఏలను కోరేదేమంటే, పాఠశాలలను అభివృద్ధి చేసి మౌలిక వసతులను కల్పించవలసిన అవసరమున్నది. వారు గనుక వారి సిడియఫ్ నుంచి ఒక కోటి రూపాయలిస్తే, రాష్ట్ర ప్రభుత్వం నుంచి మ్యాచింగ్ గ్రాంట్ ఇచ్చి పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించే విధంగా ప్రయత్నం చేద్దాం. అందుకు అందరూ సహకరించాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

నాలుగు నెలల క్రితం ఎంఎల్ఏలకు, ఎంఎల్సీలందరికీ నేను ఒక లేఖ వ్రాయడం జరిగింది. ఆ లేఖలో మన పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు మీ సహకారం కావల్సిన అవసరమున్నది, మీ స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ నుంచి ఒక కోటి రూపాయలు ఇవ్వండి, రాష్ట్ర ప్రభుత్వం రూ.3.00 కోట్లు ఇచ్చి మొత్తంగా మీరు ఎంపిక చేసిన పనులకు రూ.5.00 కోట్లు ఇస్తానని చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఇంతకు ముందు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు అడిగారు. నేను అందరికీ ఆ లేఖ పంపించడం జరిగింది. బేసిక్ ఫెసిలిటీస్ అంటే ఏమిటనేది కూడా నేను డిఫైన్ చేశాను. ఆ పనులు

మీరు గుర్తించి డబ్బులు పంపించినట్లయితే తప్పకుండా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, జీరో ఎన్‌రోల్‌మెంట్ స్కూల్స్ ఉన్నాయని శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారు చెప్పారు. I do agree. ఎందుకు జీరో ఎన్‌రోల్‌మెంట్ స్కూల్స్ ఉన్నాయి? టీచర్స్ రెగ్యులర్‌గా వెళ్లకపోవడం, ఇంగ్లీష్ మీడియం కావాలని కొంతమంది పిల్లలు కోరడం, అందులో సరైన సదుపాయాలు లేకపోవడం వలన అటువంటి పరిస్థితి వచ్చింది. వాస్తవంగా రాష్ట్రంలో 405 జీరో ఎన్‌రోల్‌మెంట్ స్కూల్స్ ఉండేవి. కానీ ఈ అకాడమిక్ ఇయర్ (2016-17) విద్యా సంవత్సరం జూలై మాసంలో ప్రభుత్వం నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమంలో మూతపడిన 239 పాఠశాలలను ఇంగ్లీష్ మీడియంలోకి convert చేసి ఫస్ట్ క్లాస్‌లో అడ్మిషన్స్ ఇచ్చి ఆ పాఠశాలలని ఇప్పుడు నడుపుతున్నామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అదేవిధంగా మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి పెండింగ్ బిల్స్ ఎన్ని ఉన్నాయి, సర్వశిక్ష అభియాన్, ఆర్‌యంయస్‌ఏ బిల్స్‌కి మీరు Utilization Certificates ఇచ్చారా అని ఏల్‌ఓపి గారు అడిగారు. Utilization Certificates అన్ని కూడా క్లియర్ చేసి కేంద్ర ప్రభుత్వానికి Utilization Certificates అన్నీ కూడా పంపించాము. ప్రభుత్వానికి ఇన్‌స్టాల్‌మెంట్స్ కూడా రావల్సిన అవసరమున్నది. నవంబర్ 2016 వరకు ఉన్నటువంటి మధ్యాహ్న భోజన పథకం బిల్స్ అన్నీ కూడా క్లియర్ చేయమని జిల్లాలకు నిధులు విడుదల చేశాం. మధ్యాహ్న భోజన పథకంలో రెండు components ఉంటాయి. ఒకటి – కుకింగ్ కాస్ట్ ఉంటుంది, ఇంకొకటి ఆనరోరియమ్ ఉంటుంది. ఎక్కడైనా ఇంకా కుకింగ్ కాస్ట్‌కి సంబంధించిన బిల్స్ గాని, ఆనరోరియంకి సంబంధించిన బిల్స్ గాని రాలేదని గౌరవ సభ్యుల దృష్టికి వస్తే నాకు సమాచారమివ్వండి వెంటనే మా అధికారులకు చెప్పి ఆ బిల్స్ అన్నింటికీ కూడా పేమెంట్ చేయించే ప్రయత్నం చేస్తామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

తెలంగాణ రాష్ట్రంలో వారసత్వంగా వచ్చిన అవలక్షణాల వల్ల అక్షరాస్యత భారతదేశంలోని ఇతర రాష్ట్రాలతో పోల్చినప్పుడు తక్కువగా ఉన్నది. దేశ సగటు అక్షరాస్యత 73 శాతం ఉంటే మన రాష్ట్ర సగటు అక్షరాస్యత 66 శాతం ఉన్నది. దీనిని గణనీయంగా పెంచుకోవాల్సిన అవసరమున్నది. తెలంగాణ ఒక వైపు అభివృద్ధిలో ప్రగతి పథాన పరుగెత్తుతూ ఉంటే అక్షరాస్యతలో వెనుకబడి ఉండడం మనందరికీ సిగ్గు చేటని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. అందుకే మేము పక్కా ప్రణాళికతో వస్తున్నాం. రాజకీయాలకు అతీతంగా ప్రజలందరినీ కూడా భాగస్వాములను చేస్తూ దాంట్లో ఇన్వాల్వ్ అయి మన రాష్ట్ర సగటు అక్షరాస్యతను పెంచడానికి కూడా మీ అందరూ సహకరించాలని నేను కోరుతున్నాను.

ప్రభుత్వ పాఠశాలలపైన నమ్మకం కలిగించే విధంగా అందరం ప్రయత్నం చేయాలి. ప్రభుత్వ పాఠశాలలో ఇలా ఉన్నాయి, అలా ఉన్నాయని మనమే విమర్శలు చేసుకునే ప్రయత్నం చేస్తే ప్రజల్లో మరింత అపనమ్మకం పెరిగే అవకాశముంటుంది. కాబట్టి ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన వస్తువులు కల్పిస్తూ ఉపాధ్యాయులు బడికి రెగ్యులర్‌గా వెళ్లే విధంగా చూస్తూ, ప్రమాణాలను పెంచే ప్రయత్నం ప్రతి ఒక్కరు చేయవల్సిన అవసరమున్నది. ఆ దిశగా తెలంగాణ ప్రభుత్వం కృషిచేసే విధంగా  మీ అందరి సహకారాన్ని ఉండాలని కోరుతూ తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

## ప్రభుత్వ పాఠశాలలకు నూతన భవనాలు

ప్రశ్న నెం.1475 (103)

డా. ఆర్. భూపతి రెడ్డి, ఎం.ఎల్.సి.:- గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (విద్యా) గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలోని అనేక ప్రభుత్వ పాఠశాలల భవనాలు శిథిలావస్థలో ఉన్న విషయం వాస్తవమేనా?

(ఆ) అయితే, వాటిని కూల్చివేసి, వాటి స్థానంలో కొత్త భవనాలను నిర్మించే ప్రతిపాదన ఏదైనా ఉందా?

గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (విద్యా) (శ్రీ కడియం శ్రీహరి):- (అ)&(ఆ) లేదండీ. అయితే, కొన్ని పాఠశాలలలోని కొన్ని గదులు శిథిలావస్థలో ఉన్నాయి. ఆ గదులను కూల్చివేసి, రాష్ట్ర ప్రణాళిక / సర్వ శిక్షా అభియాన్ (ఎస్ఎస్ఏ) / రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ (ఆర్ఎంఎస్ఏ) నిధులను వినియోగించి కొత్త గదులను నిర్మించేందుకు చర్యలను తీసుకోవడమవుతున్నది.

డా. ఆర్ భూపతిరెడ్డిః (స్థానికసంస్థలు-నిజామాబాద్) అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ప్రవేశ పెట్టడం జరిగింది. దానివల్ల ఎన్‌రోల్‌మెంట్ చాలా పెరిగింది. చాలా సంతోషకరం. చాలా పాఠశాలల్లో అడ్మిషన్స్ పెరగడం వల్ల అడిషనల్ రూమ్స్ అవసరమున్నాయి. పోయిన సంవత్సరం వర్షాకాలంలో చాలా వర్షాలు పడ్డాయి. కాబట్టి, హరిత హారంలో

భాగంగా మేము చాలా పాఠశాలలను పర్యటించడం జరిగింది. పాఠశాల ఆవరణలోని చాలా గోడలు వర్షానికి నాని శిథిలావస్థలో ఉన్నాయి. వాటిని dismantle చేసి పునర్నిర్మించాలని విద్యాశాఖకు ప్రపోజల్స్ పంపించారు. అడిషనల్ రూమ్స్ కూడా చాలా పాఠశాలలో శాంక్షన్ కూడా అయినాయి.

నా ప్రశ్న ఏమంటే dismantle ఎవరు చేయాలి? పంచాయతీరాజ్ శాఖ వారు చేయాలని విద్యాశాఖ వారు అంటున్నారు. dismantle చేయాలంటే దాన్ని తీసి బయట వేయాలంటే దానికి డబ్బు ఖర్చవుతుంది. కానీ విద్యాశాఖ వారి నుండి డబ్బులు ఇవ్వడం లేదు. పంచాయతీరాజ్ శాఖ వారు చేయాలా, విద్యాశాఖ వారు చేయాలా? ఒకవేళ విద్యాశాఖ వారు చేస్తే కేవలం అడిషినల్ క్లాస్ రూమ్స్‌కే వీరు నిధులిస్తున్నారు, dismantle కి ఇవ్వడం లేదు. దానివల్ల రూమ్స్ శాంక్షన్ అయినాగాని కట్టలేని పరిస్థితి ఉంది. కాబట్టి ఈ విషయంలో గౌరవ మంత్రివర్యులు వివరణ ఇవ్వాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా అనేక జిల్లాల్లో 40, 50 సంవత్సరాల క్రితం నిర్మించిన పాఠశాల భవనాలున్నాయి. చాలా వరకు గూన పెంకుతో నిర్మాణమై ఉన్నాయి. ఆ పాఠశాలలు ఇప్పుడు శిథిలావస్థలో ఉన్నాయి. ఈ సమస్య గురించి మొన్న జరిగిన కలెక్టర్స్ కాన్ఫరెన్స్‌లో వనపర్తి జిల్లా కలెక్టర్‌గారు గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకొచ్చినప్పుడు, ముఖ్యమంత్రి గారు మాకు ఆదేశమివ్వడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా ఈ రకమైన శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాలు ఎన్ని ఉన్నాయి? ఎన్నింటికి మనం మరమ్మత్తులు చేపట్టవచ్చు? ఎన్నింటికి కొత్త భవనాలు నిర్మించవలసిన అవసరముందో వివరాలు సేకరించి ఆ సమాచారాన్ని ఇవ్వండని అన్నారు.

ప్రస్తుతం అన్ని జిల్లాల్లోని మండలాల్లో తాలుకా గ్రామాలలో ఉన్న పాఠశాలలకు సంబంధించిన భవనాల సమాచారాన్ని సేకరిస్తున్నాం. గౌరవ ముఖ్యమంత్రి గారికి ఆ సమాచారాన్ని ఇచ్చి తప్పకుండా ఎక్కడైతే అదనపు తరగతి గదులు అవసరమున్నాయో, ఎక్కడైతే మరమ్మత్తులు అవసరమున్నాయో, వాటిని టేకప్ చేస్తామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అంతేకాకుండా గౌరవ సభ్యులు డా. ఆర్. భూపతిరెడ్డి గారు చెప్పినట్లుగా మేము చాలా పాఠశాలలో అదనపు తరగతి గదులు నిర్మించడం జరిగింది. కాని 40, 50 సంవత్సరాల క్రితం నిర్మించిన ఆ పాత భవనాలను కూలగొట్టాల్సిన అవసరమున్నది. నిజానికి ఆ పనిని పంచాయతీరాజ్‌శాఖ వారు గాని, ఆర్&బి వారు గాని చేయాలి. నేను త్వరలోనే ఆర్&బి మంత్రి గారితో మాట్లాడి ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని ఆ శాఖ ద్వారా అడిషినల్ క్లాస్ రూమ్స్ కట్టిన దగ్గర పాత భవనాలను తొలగించే దానిపైన ఒక నిర్ణయం తీసుకుంటామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## హైదరాబాదు నగరంలో నూతన నీటి పైపులైన్లను వేయుట

ప్రశ్న నెం.1576 (104)

శ్రీ యం.యస్. ప్రభాకర్ రావు, ఎం.ఎల్.సి.:– గౌరవనీయులైన సమాచార, సాంకేతిక విజ్ఞాన, మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) కృష్ణా, గోదావరి నదుల నుండి త్రాగునీటి సరఫరాలను పెంచడానికి హైదరాబాదు నగరంలో కొత్త నీటి పైపులైన్లను వేయాలని ప్రతిపాదిస్తున్నారా?

ఆ) అయితే, ఆ వివరాలేమిటి?

(ఇ) ఈ పనులను ఎప్పటిలోగా పూర్తి చేయడమవుతుంది?

గౌరవనీయులైన సమాచార, సాంకేతిక విజ్ఞాన, మున్సిపల్ పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కె. తారక రామారావు):– (అ) అవునండీ.

(ఆ) నీటి సరఫరా సర్వీసులను మెరుగుపరచడానికి, ఆల్వాల్, కాప్రా, ఉప్పల్ రామచంద్రాపురం, కుత్బుల్లాపూర్, ఎల్.బి.నగర్, గడ్డి అన్నారం, రాజేంద్రనగర్, కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, పటాన్‌చెరు సర్కిళ్లలో ఫీడర్ మెయిన్‌తో పాటు అవసరమైన స్టోరేజి రిజర్వాయర్లు, పంపిణీ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయడం కోసం హడ్కో ప్రాజెక్టు క్రింద హైదరాబాదు మహానగర మున్సిపల్ కార్పోరేషన్ శివారు సర్కిళ్లకోసం నీటి సరఫరా పంపిణీ నెట్‌వర్క్ ప్రాజెక్టును చేపట్టడమయింది. ప్రాజెక్టు కాలపరిధి 24 నెలలుగా ఉంది.

(ఇ) శివారు సర్కిళ్ల నీటి సరఫరా ప్రాజెక్టును 2018, ఫిబ్రవరి నాటికి పూర్తి చేయాలని నిర్ణయించడమయింది.

శ్రీ యం.యస్. ప్రభాకర్ రావు : (స్థానికసంస్థలు–హైదరాబాద్) అధ్యక్షా, ఈరోజు మనకు కృష్ణా, గోదావరి నదుల నుంచి ఎంత ఎంజిటి వాటర్ చుట్టుపక్కల ఏరియాలలో వస్తోంది, ఎన్ని కిలోమీటర్ల వరకు పైప్‌లైన్లు వేస్తున్నారు, ఎంత డబ్బు ఖర్చు పెడుతున్నారు? ఎందుకంటే హడ్కో సంస్థ నుండి తీసుకున్నామని అన్నారు. అది రీ–పేమెంట్ ఎట్లా చేస్తారు, ఎన్ని కోట్లు తీసుకున్నారు, ఎన్ని లక్షల మందికి ఇది ఉపయోగపడుతుందనేది వారు డిటేయిల్డ్‌గా చెప్పినట్లయితే బాగుంటుంది.

ఇంకో విషయం ఏమిటంటే, హైదరాబాద్ కోర్ ఏరియాలలో దాదాపు 30 లక్షల జనాభా ఉంటుందని అనుకుంటున్నాను. అక్కడ కేవలం, 9 లక్షల వాటర్ పైప్‌లైన్ కనెక్షన్స్ ఉన్నాయి. అయితే చుట్టుపక్కల ఏరియాలలో పైప్‌లైన్ వేసినప్పుడు కొన్ని కోర్ ఏరియాలలో పైప్‌లైన్స్ లేవు కాబట్టి దీనిని పూర్తి చేసి ప్రభుత్వం అక్కడ వాటర్ పైప్‌లైన్స్ వేస్తే బాగుంటుందని తమరి ద్వారా గౌరవ మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

అదే కాకుండా హైదరాబాద్‌లో దాదాపు 70 శాతం సిమెంట్ పైప్‌లైన్స్ ఉన్నాయి. ఈ పైప్‌లైన్స్ వల్ల లీకేజి ఎక్కువైపోయి కాలుష్యం జరుగుతోంది. వాటర్ బోర్డులో ఎక్కువగా కాలుష్యం గురించి కంప్లేంట్స్ వస్తున్నాయని తమరికి తెలుసు. ఈ పైప్‌లైన్స్ అంతా రీప్లేస్‌మెంట్ చేసి కొత్తగా వచ్చిన డక్టైల్ ఐరన్ పైప్ ఏదైతే ప్రభుత్వం వేస్తుందో, అదే విధంగా పాత పైప్‌లైన్స్ తీసేసి ఆ కొత్త పైప్‌లైన్స్ వేసే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వానికి ఉందా అని అడుగుతున్నాను.

అలాగే హైదరాబాద్ గచ్చిబౌలిలోని మ్యాన్‌హోల్స్‌లో పనిచేస్తూ కొంతమంది లేబరర్స్ అక్కడ చనిపోవడం జరిగింది. అప్పటికప్పుడు గౌరవ మంత్రి గారు ఎవరూ కూడా మ్యాన్‌హోల్స్ లోపలికి పోవడానికి వీల్లేదని చెప్పడం జరిగింది. అలాగే దానికొరకు ఒక న్యూ ఎక్విప్‌మెంట్ తీసుకురాబోతున్నామని అన్నారు. ఆ న్యూ ఎక్విప్‌మెంట్ గురించి ఏమైన ఆలోచన చేశారా? దానిపైన ఎలాంటి చర్య తీసుకున్నారని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ కె. తారక రామారావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ యం.యస్. ప్రభాకర్ రావు రెండు ముఖ్యమైన విషయాలు అడిగారు. ఒకటి – ఈ ప్రాజెక్టు కోసం పెట్టబోతున్న ఖర్చు ఎంతని అడిగారు. మొత్తంగా శివారు మున్సిపాలిటీ ఏదైతే ఉన్నదో వాటన్నింటికి సంబంధించి రూ.1,900 కోట్లతో ఈ ప్రాజెక్టు చేపడుతున్నాం. అందులో రూ.1,700 కోట్లను హడ్కో సంస్థ నుంచి రుణంగా తీసుకోబోతున్నాం. రూ.200 కోట్లు ప్రభుత్వం వైపు నుంచి కంపోనెంట్‌గా, ఈక్విటీగా పెడుతోంది. ఇందాక నేను చెప్పినట్లు ఈ ప్రాజెక్టును 24 మాసాల్లో పూర్తి చేసే ప్రయత్నం చేస్తాం. ఇందులో భాగంగా దాదాపు కొత్తగా 2,700 కిలోమీటర్లవరకు పైప్‌లైన్స్ వేయాల్సి ఉంది. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా చాలా వరకు 2,380 కిలోమీటర్ల వరకు డిఐ పైపులనే వాడబోతున్నాం. ఆపైన ఉన్న మొత్తం కూడా యంయస్ పైపులు వాడబోతున్నాం. అనుకున్న ప్రకారం ఫిబ్రవరి 2018 సంవత్సరం వరకు మనకు అవకాశమున్నప్పటికీ అతి త్వరగా రికార్డు సమయంలో దానిని పూర్తి చేయాలి. రాబోయే వేసవికాలంలోపు పూర్తి చేయాలని ఒక లక్ష్యం పెట్టుకున్నాం. ఆ విధంగా ప్రయత్నం చేస్తున్నామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అలాగే, గౌరవ సభ్యులు హైదరాబాద్ మహా నగరం కోర్ సిటీ గురించి కూడా అడిగారు. ప్రస్తుతానికి కృష్ణా ఫేజ్–1, ఫేజ్–2, ఫేజ్–3, గోదావరి, మంజీరా అన్ని సోర్సెస్ కూడా కలుపుకొని 392 ఎంజిటి వాటర్ సప్లై చేస్తున్నాం. రెండు – హైదరాబాద్ డ్రింకింగ్ వాటర్ సప్లైని మెరుగుపరచడానికి కూడా ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉన్నది. ఇంకొక 460 కిలోమీటర్ల మేర ఇక్కడా కూడా డిస్ట్రిబ్యూషన్ పైప్‌లైన్స్ వేయాల్సి ఉంది. దానికి దాదాపు రూ.500 కోట్లు ఖర్చవుతుందనేది మా అంచనా. మొత్తంగా చూసినట్లయితే ఈరోజు హైదరాబాద్ మహా నగరానికి సంబంధించి మ్యాన్‌హోల్స్, సివరేజ్ విషయంలో వారు అడిగారు. ఆ విషయంలో కూడా ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఉన్నది. ఎందుకంటే హైదరాబాద్‌లో పాత సివరేజ్ వ్యవస్థ ఉంది. ఈ మధ్యకాలంలో చాలా చోట్ల స్పష్టమైన ఆదేశాలిచ్చి, మ్యాన్‌హోల్స్ లేబర్‌ని అందులో దించే విధంగా లేకుండా ఆదేశాలివ్వడం జరిగింది. అక్కడక్కడ ప్రయివేటు కాంట్రాక్టర్లు, కొన్ని కొన్ని సందర్భాలలో తప్పు చేస్తే వారి మీద కూడా కఠినంగా వ్యవహరించడం జరుగుతోంది.

అలాగే గౌరవ సభ్యులు గచ్చిబౌలిలో జరిగిన సంఘటన గురించి ప్రస్తావించారు. ఆ కాంట్రాక్టర్‌ని కూడా బ్లాక్‌లిస్ట్ చేశాం, తిరిగి వారు పనిచేసే విధంగా లేకుండా హెచ్‌ఎండబ్ల్యుఎస్ పరిధిలో అన్ని చర్యలు కూడా తీసుకున్నాం. ఎందుకంటే మ్యాన్‌హోల్ లేబరర్స్ ఈ విధంగా బాధ పడొద్దనే ఉద్దేశ్యంతో ఈ మ్యాన్‌హోల్స్‌లో కొత్త ఎక్విప్‌మెంట్స్ తీసుకు రాబోతున్నాం. దాదాపు 926 కిలోమీటర్లు సివరేజ్ వ్యవస్థను కూడా రూ.1,240 కోట్లతో ఆధునికీకరించాలనుకుంటున్నాం. ఇందులో కోర్ సిటీలు, ఇతర జిల్లాలు కూడా ఉన్నాయి. హైదరాబాద్‌లోని వాటర్ సప్లై సివరేజ్ వ్యవస్థను ఆధునికీకరించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

శ్రీ యం.యస్. ప్రభాకర్ రావు : అధ్యక్షా, ఈ కార్యక్రమాలన్నీ చేస్తామంటున్నారు. చాలా సంతోషం. ఇవన్నీ కూడా చుట్టుపక్కల ఏరియాల క్రింద వచ్చే entry points అధ్యక్షా. ఇవన్నీ డ్యామేజ్ అవుతూ ఉంటే రావడానికి ప్రజలకు ఇబ్బంది ఏర్పడుతుంది. దీనికి రిస్టోర్ చేయడం కోసం బోర్డు తీసుకుంటుందా, జిహెచ్‌ఎంసి పైన భారం పడుతుందా అని ఒకసారి క్లారిఫై చేయాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. తారక రామారావు : అధ్యక్షా, వారు చెప్పే మాట వాస్తవం. ఎందుకంటే హైదరాబాద్ మహా నగరంలో గతంలో జిహెచ్‌ఎంసి వారు రోడ్లు వేస్తుంటే, పక్కనే హెచ్‌ఎండబ్ల్యుఎస్ వారు త్రవ్వుతున్నారు. అందుకే మనం convergence మీటింగ్స్ ప్రతి నెలా పెడుతూ పని చేస్తున్న ఇతర సంస్థల సమన్వయంతో పనిచేసే విధంగా ప్రయత్నం

చేస్తున్నాం. అందులో భాగంగా 2,700 కిలోమీటర్లవరకు ఉన్న శివారు ప్రాంతాల్లో మనం త్రవ్వకాలు జరపాల్సి ఉన్నది. ఎక్కడైతే రోడ్డుని త్రవ్వి మళ్లీ వేయాల్సి ఉన్నదో, ఆ విషయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఏమిటంటే, ఆ రోడ్డు restoration work కు సంబంధించిన టెండర్ కూడా పూర్తయితేనే ప్రభుత్వం త్రవ్వకాలకు అనుమతిస్తుంది. ఆ రోడ్డు restoration కార్యక్రమాన్ని కొన్ని చోట్ల జిహెచ్ఎంసి, కొన్ని చోట్ల హెచ్ఎండబ్ల్యుఎస్ చేస్తుంది. కానీ మెజారిటీ జిహెచ్ఎంసి చేస్తుంది. ఆ విధంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## నకిలీ మిరప విత్తనాల సరఫరా

ప్రశ్న నెం.1678 (105)

శ్రీ బలసాని లక్ష్మీ నారాయణ, ఎం.ఎల్.సి.:– గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) ఖరీఫ్ కాలంలో నకిలీ మిరప విత్తనాల వల్ల నష్టపోయిన రైతుల సంఖ్య ఎంత? ఎన్ని ఎకరాల విస్తీర్ణంలో పంట నష్టం జరిగింది?

(ఆ) నకిలీ విత్త నాల ఉత్పత్తినినివారించడానికి ప్రభుత్వం తీసుకున్న నివారణ చర్యల వివరాలేమిటి?

(ఇ) అట్టి విత్తన కంపెనీలపై తీసుకున్న చర్య ఏమిటి?

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి):– (అ) నకిలీ మిరప విత్తనాల కారణంగా 8171 మంది రైతులు, 11046 ఎకరాలు ప్రభావితమయ్యాయి.

(ఆ) విత్తనాలపై చట్టాలు, అంటే 1996విత్తనాల చట్టం, 1968, విత్తనాల నియమావళి, 1983 విత్తనాల (నియంత్రణ) ఉత్తర్వులు. వీటిని, కేంద్ర ప్రభుత్వం చట్టాలుగా చేసింది.

పై చట్టాలలో పంట వైఫల్యానికి నష్ట పరిహారాన్ని వర్తింపు చేయలేదు. 2007 ఎపి పత్తి విత్తనాల (సరఫరా, పంపిణీ, విక్రయాల క్రమబద్ధీకరణ, విక్రయ ధర నిర్ణయం) చట్టంలో కేవలం పత్తి పంటకు నష్టపరిహారాన్ని ఇవ్వడానికి ఏర్పాటు ఉంది.

పత్తి మినహా పంటలన్నింటి కోసం 2016, తెలంగాణ వ్యవసాయదారుల సమస్యలు పరిష్కార (లోప భూయిష్ట విత్తనాల సరఫరా వల్ల జరిగిన పంట నష్టం కోసం) చట్టం అనే కొత్త చట్టాన్ని చేయడానికి ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతున్నది.

మిరప, ఇతర కూరగాయల పంటలకు వర్తింపు చేసేలా తగు విధంగా నర్సరీల చట్టాన్ని సవరించడానికి ప్రభుత్వం తదుపరి చర్యలను తీసుకుంటున్నది.

11.00 ఉ. శ్రీ బలసాని లక్ష్మీనారాయణః (స్థానికసంస్థలు-ఖమ్మం) అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో సుమారు 568 రిజిస్టర్ చేయబడ్డ విత్తన కంపెనీలు ఉన్నాయి. దీనిలో ఏ కంపెనీ రిజిస్టర్ చేయబడ్డా, ఆ కంపెనీకి తప్పనిసరిగా రీసర్చ్ డెవలప్‌మెంట్ సెంటర్ ఉండవలసిన అవసరం ఉంది. మాకున్న సమాచారం ప్రకారం చాలా కంపెనీలలో ఈ సెంటర్ లేకపోవడం వలన కల్తీ విత్తనాలు మార్కెట్‌లోకి వచ్చే అవకాశం ఉంది. కల్తీ విత్తనాలు ఉపయోగించడం వలన రైతులకు నష్టం వచ్చింది. ఆ కారణంగా అటువంటి కంపెనీల మీద చర్యలు తీసుకున్నారు.

రీసెర్చ్ సెంటర్స్ ఉన్న కంపెనీల వారే విత్తనాలను అమ్ముకునేటువంటి అధికారం ఇవ్వాలి. రీసెర్చ్ సెంటర్స్ లేని కంపెనీలు కల్తీ విత్తనాలు అమ్మడం వలన సుమారు రూ.1.57 కోట్లు నష్టపరిహారంగా ఇవ్వడం జరిగింది. మంత్రిగారు చెప్పినట్లు సుమారు 11 వేల ఎకరాలలో 8,171 మంది రైతులు నష్టపోయారని చెప్పారు. కానీ నష్టపరిహారం పొందిన రైతులు కేవలం 2,550 మంది మాత్రమే. అంటే ఒక రైతుకు రూ. 6,200 లు మాత్రమే మంత్రిగారు నష్టపరిహారం ఇచ్చారన్నారు. కానీ ఒక రైతు ఒక ఎకరం మిర్చిని పండించినట్లైతే ఈ రోజు ఉన్న మార్కెట్ ధర ప్రకారం సగటున 25 క్వింటాళ్లు తీసుకున్నా సుమారు రూ.3.00 లక్షల అమ్మకం జరుగుతుంది. ఖర్చులు రూ. 1.50 లక్షలు పోయినా వారికి ఇంకా రూ.1.50 లక్షల ఆదాయం మిగులుతుంది. రైతులు ఇంత ఆదాయాన్ని కోల్పోతే మనం వారికి చెల్లించినది కేవలం రూ. 6,200లు మాత్రమే.

రైతులు కొనే విత్తనాలు వాస్తవంగా కేజీ రూ.40,000లు ఉంటే దానిని బ్లాక్‌లో రూ.1.50 లక్షలకు కొనడం జరిగింది. ఖమ్మంజిల్లాలోనే సుమారు 20,000 ఎకరాలు నష్టపోయిన రైతులున్నారు.

8,171 మంది రైతులు నష్టపోయారంటే వారు కేవలం 2,550 మందికి మాత్రమే పరిహారం ఇచ్చారు. మరి మిగిలిన రైతుల పరిస్థితి ఏమిటి?

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డిః ఆర్టికల్ 254 ప్రకారం ల్యాండ్ అక్విజిషన్ చేయడం జరిగింది. విత్తన చట్టం తీసుకొచ్చి రికమెండ్ చేసే అవసరం రెండు సభలకు ఉంది. ఇంకా కఠిన చర్యలు తీసుకోవాలి. నష్టపరిహారం ఇవ్వడం ప్రారంభించినందుకు సంతోషం. నకిలీ విత్తనాలను తయారు చేసే కంపెనీల మీద చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డిః అధ్యక్షా, ఈ చట్టం కేంద్ర పరిధిలోకి వస్తుంది. గతంలో 2011లో జీఓఎంఎస్‌నెం.1117 ఇచ్చారు. దాని

ప్రకారం నష్టపరిహారం ఇప్పించే ప్రయత్నం చేసే అధికారం రాష్ట్రానికి లేదని విత్తన ఉత్పత్తిదారులు, విత్తన కంపెనీలు హైకోర్టు నుండి ఒక స్టే తీసుకొచ్చారు. ఈ చట్టం కేంద్ర పరిధిలో ఉంది. కాంగ్రెస్ హయాంలో ఉన్నప్పుడు 2004లో Amendment చేయమని రికమెండు చేశారు. కాని అది ఇప్పటి వరకు పార్లమెంట్‌లో పెండింగ్ ఉంది. ఆ చట్టంలో ఎన్నో లొసుగులు ఉన్నాయి. లక్ష్మీనారాయణగారు రూ.8000 నష్టపోతే రూ.2500 ఇచ్చారని అన్నారు. అసలు నష్టపరిహారం ఇచ్చేది చట్టంలో లేదు. అయినా కూడా మేము నష్టపరిహారం ఇచ్చాము. అదే విధంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పి, వ్యవసాయ అధికారుల మీద మొట్టమొదటి సారిగా పీ.డీ.యాక్ట్ పెట్టడం జరిగింది. వరంగల్ జిల్లాలో 354 మందికి రూ.19,16,600 నష్టపరిహారం ఇప్పించాము. ఒక మిర్చీ విత్తనాల 10 గ్రాముల ప్యాకెట్ రూ.400 చొప్పున కొన్నారు. మేము నష్టపరిహారం ఒక్కొక్క ప్యాకెట్‌కు రూ. 600 నుండి రూ.1000 వరకు ఇప్పించడం జరిగింది. దీనికి సంబంధించి ఒక కొత్త చట్టం తీసుకొచ్చే ప్రయత్నాలు చేస్తున్నాము.

మిస్టర్ ఛైర్మన్: ప్రశ్న నెం.1729 సభ్యుడి కోరికమేరకు వాయిదా వేయడమైనది. ప్రశ్న నెం. 1721 సభ్యులు శ్రీ టి. భానుప్రసాద రావుగారు మొదలగువారు.

## గోదావరి నదిపై వంతెనల నిర్మాణం

ప్రశ్న నెం. 1721 (107)

సర్వశ్రీ టి. భానుప్రసాద రావు, బలసాని లక్ష్మీనారాయణ, పురాణం సతీష్‌కుమార్, ఎం.ఎల్.సి.లు:- గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలో రవాణా సౌకర్యాలను మెరుగుపరచడానికి ప్రాధాన్యతపై గోదావరి నదిపై అనేక వంతెనలను నిర్మించాలని ప్రతిపాదించడమయిందా?

(ఆ) అయితే, గోదావరి నది పై కొనసాగుతున్న, ప్రతిపాదిత వంతెనల వివరాలేమిటి?

(ఇ) ఈ వంతెనల నిమిత్తం ఖర్చు చేస్తున్న మొత్తం ఎంత?

(ఈ) ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నదా?

గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు (శ్రీ తుమ్మల నాగేశ్వరావు) :- (అ) అవునండీ.

(ఆ) గోదావరి నదిపై కొనసాగుతున్న, ప్రతిపాదిత వంతెనల వివరాలను అనుబంధం-ఎ రూపంలో సభా సమక్షంలో ఉంచడమైనది.

(ఇ) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వంతెనల నిర్మాణం కోసం ఖర్చు చేయదలచిన మొత్తం రూ.641. 45 కోట్లు.

(ఈ) జాతీయ రహదారులపై వంతెనలన్నింటినీ, వామపక్ష తీవ్రవాద (ఎల్‌డబ్ల్యుఇ) పథకం క్రింద చేపట్టదలచిన ప్రతిపాదిత పనులకు భారత ప్రభుత్వం నిధులను అందిస్తుంది.

శ్రీ టి. భానుప్రసాదరావు: (స్థానికసంస్థలు-కరీంనగర్) అధ్యక్షా, గోదావరి మీద బ్రిడ్జిల నిర్మాణం జరగడం చాలా సంతోషంగా ఉంది. మనం నిర్మించే బ్రిడ్జిలను తరువాత బ్యారేజీలుగా డిజైన్ చేసే అవకాశం ఉందా? ఆ దిశగా ఆలోచనలు చేస్తున్నారా అని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బలసాని లక్ష్మీనారాయణ: అధ్యక్షా, మణుగూరు, పర్ణశాల మధ్యలో బ్రిడ్జి ప్రతిపాదన ఉంది. దానికి దాదాపు రూ.100 కోట్ల నిధులు విడుదల చేశారు. అది ఏ దశలో ఉంది? ఎప్పటిలోగా పనులను ప్రారంభిస్తారని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పురాణం సతీష్ కుమార్: (స్థానికసంస్థలు-ఆదిలాబాద్) కాళేశ్వరం దగ్గర రూ.150 కోట్లతో ఒక బ్రిడ్జి నిర్మాణం జరుగుతుంది. దాని లొకేషన్ ఎక్కడున్నది మంత్రిగారు తెలియజేయాలి, ఫేజ్ — 2 క్రింద తుపాకుల గూడెం దగ్గర రూ.100 కోట్లతో ఒక బ్రిడ్జి నిర్మాణం జరుగుతుంది. వాటి లొకేషన్‌ను తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు: అధ్యక్షా, దాదాపు రూ.1,562 కోట్లతో 371 వంతెనల నిర్మాణం చేపట్టడం జరుగుతోంది. ముఖ్యంగా గోదావరి మీద బాసర దగ్గర భద్రాచలం, కాళేశ్వరం, తుపాకుల గూడెం. నిర్మాణంలో ఉన్న పంచగుడి, భోర్నపల్లి, పర్ణశాల వద్ద వంతెనలను నిర్మాణం చేయడమే కాకుండా కొన్ని ప్రతిపాదనలు కూడా ఉన్నాయి. అదే విధంగా భానుప్రసాద రావు గారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా సాంకేతికంగా ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ బ్యారేజీ కమ్ బ్రిడ్జెస్‌ల నిర్మాణం చేపట్టమని చెప్పడం జరిగింది. లక్ష్మీనారాయణగారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా పర్ణశాల దగ్గర వంతెన కూడా న్యావిగేషన్‌కు ఉపయోగపడే విధంగా కేబుల్ బ్రిడ్జి నిర్మాణం కోసం గతంలో ఇచ్చిన డిపిఆర్‌ను మార్చడం జరిగింది. కొత్త డిపిఆర్ తయారవుతుంది. త్వరలోనే దీనికి టెండర్లను పిలవడం జరుగుతుంది. సతీష్‌గారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా కౌతాల నుండి కాళేశ్వరం వరకు ఏర్పడే రహదారిలో ఎన్‌డబ్ల్యుఎ కింద తీసుకుందామనుకుంటున్నాము. లొకేషన్స్‌కు సంబంధించిన వివరాలను గౌరవ సభ్యులకు పంపిస్తామని తెలియజేస్తున్నాను.

## URDU TEACHER POSTS IN TWIN CITIES

Q.No.1715 (108)

Sri Syed Altaf Hyder Razvi, MLC, Sri Syed Aminul Hasan Jafri, MLC:- Will the Deputy Chief Minister (Education) be pleased to state:

(a) Whether it is a fact tht a number of posts of Urdu Teachers are vacant since long time in Twin Cities of Hyderabad and Secunderabad;

(b) If so, the number of Urdu Medium Schools, total sanctioned posts of Teachers and Urdu Teachers therein and the present vacancy position; and

(c) The steps taken by the Government to fill up these facancies?

DEPUTY CHIEF MINISTER (EDUCATION) (SRI KADIAM SRIHARI):- (a) Yes, Sir.

(b) Present vacancy position of Urdu Medium schools in Hyderabad District are as below;

| *Type of School* | *No. of Schools* | *Sanctioned Posts* | *Teachers Working* | *Posts vacant* |
|---|---|---|---|---|
| Primary | 244 | 1408 | 1144 | 264 |
| Upper Primary | 4 | 34 | 28 | 6 |
| High Schools | 93 | 1158 | 932 | 226 |
| TOTAL: | 341 | 2600 | 2104 | 496 |

(c) After rationalization of the teachers required, based on the enrollment of the students in these schools for the Academic Year 2016-17, 113 Vidya Volunteers have been engaged. For filling the posts on regular basis, a policy decision is taken to entrust the recruitment to the Telangana State Public Service Commission (T.S.P.S.C.) vide G.O. Ms. No. 19, School Education (General) Department, dt. 18.05.2016.

جناب سید الطاف حیدر رضوی (Janab Syed Altaf Hyder Razvi): صاحب! School Education خاص طور پر اردو میڈیم، یہ ایک ایسا education کا حصہ ہے جہاں پر برسوں سے ناانصافی ہوتی آئی۔ تلنگانہ بننے کے بعد کافی امیدیں وابستہ تھیں کہ اردو میڈیم کے ساتھ، اردو زبان کے ساتھ انصاف کیا جائے گا۔ صاحب! ٹیچرس کے جو تقررات pending ہیں، recruitment کے سلسلہ میں، اس میں ایک component ہوتا ہے reservation کا، اور Urdu knowing reservation، جو امتحانات میں appear ہوتے ہیں، جس کو اردو وغیرہ سے تعلق ہوتا ہے، وہ reservation category میں بہت مشکل ہوتا ہے، candidates نہیں ملتے۔ سابقہ میں بھی practise تھی صاحب کہ posts کو de-reserve کرکے، تین بار اس کو notify کرنے کے بعد جب یہ posts پُر نہیں ہوتے ہیں تو اس کو de-reserve کرکے پہلے appointment کرتے تھے۔ یہ کافی وقت سے practise ہے۔ صاحب، اس میں ہم بار بار کہہ رہے ہیں، کیونکہ Urdu language suffer ہو رہی ہے، اردو میڈیم suffer ہو رہا ہے۔ یہاں پر آپ حیدرآباد میں جو vacancies بتائے ہیں، اس میں table ہے، almost 500 posts are vacant in Hyderabad alone. تو پورے تلنگانہ کے اندر جتنے اسکولس ہیں، جن میں آج ٹیچرس کی سخت ضرورت ہے، میں خود تلنگانہ کے مختلف اضلاع میں پھرتا ہوں، میں نے خود جاکر دیکھا ہے کہ اردو میڈیم اسکولس کا بہت برا حال ہے۔ آج اگر ہم اردو کے لئے کچھ نہیں کریں گے تو پھر تاریخ ہم کو معاف نہیں کرے گی۔ پہلے بھی یہ ہوتا آیا ہے۔ میں آپ کے ذریعہ ڈپٹی سی ایم صاحب سے کہوں گا کہ ان posts کو آپ جلد سے جلد fill کریں۔ Minorities Welfare کی جو Legislative Committee ہے، اس میں بھی ہم نے آپ کے محکمہ کے آفیسرس کے ساتھ اس بارے میں تفصیلی discussion کیا تھا۔ اور ہمارے Legislative Party Leader نے بھی propose کیا تھا کہ آپ Urdu کے لئے separate DSC کریں۔ صاحب! Problem کیا ہو گیا ہے کہ برسہا برس سے اس میں appointments ہوئے ہی نہیں، اور جو DSC میں candidates appear ہوئے، ان کی age بھی bar ہو گئی۔ کس طریقہ سے ہم ان کو accommodate کریں گے، وہ جو امتحان لکھ کر qualify ہو کر انتظار میں بیٹھے ہیں کہ ان کو نوکری آئے گی، ان کو ہم کیسے justify کریں گے، ان کے ساتھ کیسے انصاف کریں گے؟ میں سمجھتا ہوں کہ اردو میڈیم کے ساتھ جتنا جلد سے جلد ہو سکے، ان appointments کے ذریعہ کریں، کیونکہ تعلیم پر بھی بڑا دھکہ لگ رہا ہے، تلنگانہ کے اندر اگر میں صرف حیدرآباد کی بات کروں تو یہاں پر اردو میڈیم کے جو اسکولس ہیں، primary level پر 338 اسکولس ہیں۔ لیکن اگر ہم دیکھتے ہیں، جیسا کہ آپ high schools کی طرف آتے ہیں تو وہاں تک آنے تک آپ کے اردو میڈیم اسکولس صرف 126 ہیں تو آپ 338 سے 126 پر جب آجاتے ہیں تو آپ automatic اتنے بچے جو high schools آتا ہے تو ان کے لئے seats ہی available نہیں ہیں۔ جونیر اسکول میں پڑھنے والے 338 بچے اگر ہائی اسکول تک آئیں تو ان کے لئے opportunity ختم ہو جاتی ہے۔ آج ہم کہتے ہیں کہ dropout rate زیادہ ہے، ہمیں کو ان کو facilities بھی دینا چاہئے۔ ہمیں ان کو opportunity بھی دینا چاہئے کہ وہ

آگے پڑھ سکیں، اور اس کے لئے بے حد ضروری ہے کہ آج ٹیچرس کا appointment فوری طور پر کیا جائے۔ جو بچے امتحانات لکھ کر DSC میں qualify ہو کر بیٹھے ہیں، ان کی میں بار بار کہہ رہا ہوں کہ age گزر رہی ہے۔ وہ بہت پریشان ہیں۔ آپ اس میں جتنی جلدی ہو سکے appointments کیجئے اور اردو اسکولس کے ساتھ یہ جو disparity ہے جونیر اسکول سے ہائی اسکول لیول تک، آپ اگر اس میں کوئی technical courses add کریں گے تو یہ job oriented بھی ہوں گے اور Urdu as a language بھی survive ہو جائے گی اور لوگوں کو روزگار بھی ملے گا۔ میں ان تمام چیزوں کے ساتھ سمجھتا ہوں کہ منسٹر صاحب اس پر تفصیلی جواب دیں گے۔ بہت شکریہ صاحب آپ کا۔

جناب سید امین الحسن جعفری (Janab Syed Aminul Hasan Jafri): اس issue پر ڈپٹی سی ایم صاحب کے ساتھ جب discussion ہوا تھا اور جو دو تین meetings ہوئے تھے تو اس میں ڈپٹی سی ایم صاحب نے یہ assurance دیا تھا کہ SC/ST کے جو بھی reserved posts ہیں، ان کو de-reserve کرنے کے لئے، اور اس کے candidates نہ ہونے کی وجہ سے، اگر de-reserve کرنے میں کچھ legal issues ہیں تو super numerary posts کو create کریں گے، اور ان super numerary posts کو fill کرنے کا آپ کا assurance تھا۔ دوسری چیز یہ ہے کہ 15-20 سال سے DSC کے ذریعہ recruitment ہوتے آیا ہے۔ اب اگر آپ اس کو پبلک سروس کمیشن کے ذریعہ کریں گے تو اس میں تاخیر ہوگی۔ تو اردو ٹیچرس کے posts کے لئے آپ ایک separate DSC اگر لگائیں تو بہتر ہوگا۔ شکریہ۔

جناب محمد علی شبیر (Janab Md.Ali Shabbir): صاحب! یہ Question صرف حیدرآباد کی حد تک تھا کہ تقریباً 500 ٹیچرس کے posts صرف حیدرآباد میں already خالی ہیں۔ اس طریقہ سے سارے تلنگانہ کے اندر کتنے vacancies خالی ہیں؟ اور ایک میر سوال ہے، related question نہیں ہے، مگر میں سمجھتا ہوں کہ منسٹر صاحب اس کا جواب دیں گے۔ کئی سالوں سے جہاں انٹر اور ڈگری کے اندر parents خود دو دو Lecturers کو لگائے یا outsourcing سے لئے، کئی سال ہو گئے۔ تو ان لوگوں کے بارے میں پرسوں ہمارے تنیش ایم ایل سی صاحب نے اس بات کو رکھا کہ نرمل اور عادل آباد میں، بانسواڑہ میں، کاماریڈی میں، ایسی کئی جگہوں پر students اپنے parents سے پیسے collect کر کے ان ٹیچرس کو salary دے کر complete کر رہے ہیں۔ اور کچھ جگہ outsourcing میں لے کر یا contract basis میں لے کر، کافی Lecturers، کئی سال ہو گئے، 12-15 سال ہو گئے۔ میں آپ سے گزارش کر رہا ہوں کہ جب education کو standard بنانے کے لئے حکومت آگے آ رہی ہے تو اردو میڈیم اسکولس میں، کالجس میں، جونیر کالجس میں بھی، وہاں پر جو vacancies ہیں، کئی سال ہو گئے، ان کو یا تو convert کر کے permanent کر دیجئے، اور remaining جو balance ہیں، اس کو اسی سال next academic

శ్రీ కడియం శ్రీహరిః అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా 1561 ఉర్దూ మీడియం పాఠశాలలు ఉన్నాయి. వాటిల్లో దాదాపు 1,38,061 విద్యార్థులు చదువుకుంటున్నారు. ప్రత్యేకంగా ఉర్దూ మీడియం పాఠశాలలకి సంబంధించి 6,848 ఉపాధ్యాయుల ఖాళీలను మంజూరు చేయగా, ప్రస్తుతం 5,181 ఉపాధ్యాయులు పని చేస్తున్నారు. ఇంకా 1,667 ఖాళీలున్నాయి.

**11.20 ఉ.**

అధ్యక్షా, మొత్తం 1667 ఖాళీలు ఉన్నాయి. ఇందులో980 ఖాళీలను విద్యా వాలంటీర్లతో ఈ స్కూల్స్‌ను నడుపుతున్నాము. గౌరవ సభ్యులు శ్రీ రిజ్వీగారు మరియు శ్రీ జాఫ్రీగారు చెప్పిన మాటతో నేను ఏకీభవిస్తున్నాను. ఉర్దూను బోదించడానికి చాలా పాఠశాలల్లో టీచర్లు లేక చాలామంది పిల్లలు ఇబ్బంది పడుతున్నారు. కాకపోతే ఇందులో కొన్ని లీగల్ లిటిగేషన్లు ఉండడం వలన ప్రభుత్వం త్వరగా నిర్ణయం తీసుకోలేకపోతున్నది. గత ప్రభుత్వం 2008లో ఉర్దూ మీడియం పాఠశాలల్లో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వు చేయబడిన పోస్టులను de-reserve చేస్తూ నోటిఫికేషన్ ఇచ్చారు. అయితే అది ట్రిబ్యునల్ మరియు హై కోర్టులలో కొట్టివేయబడింది. ఈ విషయంలో మళ్లీ ఏదైనా చెయ్యాలంటే కొన్ని సమస్యలున్నాయని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు శ్రీ రజ్వీగారు మరియు శ్రీ జాఫ్రీగారు ఒకసూచన చేశారు. తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా రిక్రూట్ చెయ్యాలంటే ఆలస్యం అవుతుంది, కాబట్టి దీనిని సెపరేట్ చేసి, నియామకాలు జరిపితే బాగుంటుందని చెప్పారు. తప్పకుండా ఈ విషయాన్ని పరిశీలించి, త్వరలోనే ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. అవసరమైతే మనందరం కూర్చుని, చర్చించి, మన నిర్ణయాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లి, వారి ఆమోదంతో హైదరాబాద్‌లోనే కాకుండా, తెలంగాణ రాష్ట్రంలో ఉర్దూ మీడియం పాఠశాలల్లో ఏవైతే పోస్టులు ఖాళీగా ఉన్నాయో, వాటిని ఏ రకంగా భర్తీ చేయాలో త్వరలోనే ఒక నిర్ణయం తీసుకుందామని చెప్పి మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

గౌరవ ఎల్ఓపి గారు ఒక ముఖ్యమైన ప్రశ్నను లేవనెత్తారు. రాష్ట్ర వ్యాప్తంగా అనేక జూనియర్ మరియు డిగ్రీ కళాశాలల్లో ఉర్దూ మీడియం సెక్షన్లను నడుపుతున్నారు. Self-finance courses క్రింద అక్కడున్న ముస్లిం మైనారిటీ పిల్లలు కొన్ని డబ్బులు పోగు చేసుకుని, అడిషనల్ సెక్షన్లు రన్ చేస్తున్నారు. దాదాపు పది, పదిహేను సంవత్సరాల నుండి ఈ సెక్షన్లు నడుస్తున్నాయి. ప్రారంభంలో కొంత ఉత్సాహంగా మొదలుపెట్టినప్పటికీ, ఇప్పుడు అవి వారికి కొంత భారంగా తయారైనాయి. కాబట్టి వారికి ఆ బర్డెన్ తగ్గించడానికి ప్రభుత్వమే వాటిని నడపాలనే ప్రతిపాదన కూడా పరిశీలనలో ఉంది. ప్రత్యేకించి ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ వంటి జిల్లాల్లో ఈ సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులు ఎక్కువగా ఉన్నాయి. దీని గురించి మేము నిన్ననే ఒక సమావేశం కూడా పెట్టుకున్నాము. మొత్తం మీద ఎన్ని అడిషనల్ సెక్షన్లు ఉర్దూ మీడియం పాఠశాలల్లో నడుస్తున్నాయో ఆ సమాచారం వారం రోజులలోపల కావాలని అధికారులను ఆదేశించాము. వీలైనంత త్వరగా ఆ సెక్షన్లను ప్రభుత్వం టేకోవర్ చెయ్యాలనే ఆలోచనతో ఉంది. గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా జూనియర్ మరియు డిగ్రీ కళాశాలల్లో ఈ సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను ప్రభుత్వమే నడిపితే బాగుంటుందనే ఆలోచనతో ఉన్నారు కాబట్టి, వచ్చే అకడమిక్ ఇయర్ లోపల ఈ రెండు ఇష్యూస్‌కి పరిష్కారం కనుగొంటామని గౌరవ సభ్యులకు మీ ద్వారా మనవి చేస్తున్నాను.

మిస్టర్ చైర్మన్: ప్రశ్న నెం.1720 గౌరవ సభ్యుడి కోరిక మేరకు వాయిదా వేయడం జరిగింది.

## అటవీ ప్రాంతాలను పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయుట

ప్రశ్న నెం. 1651 (110 )

సర్వశ్రీ శ్రీ కర్నె ప్రభాకర్, ఎం.ఎల్.సి.:- గౌరవనీయులైన అటవీ, పర్యావరణ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలోని అటవీ ప్రాంతాలను పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయాలనే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;

(ఆ) అయితే, ఆ విధంగా ప్రతిపాదించిన ప్రాంతాల వివరాలేమిటి;

(ఇ) రూపొందించిన కార్యాచరణ ప్రణాళిక ఏమిటి?

గౌరవ అటవీ, పర్యావరణ శాఖ మంత్రి (శ్రీ జోగు రామన్న):- (అ) అవునండీ.

(B) (i) మహబూబ్‌నగర్-ఎకో పర్యాటక సర్క్యూట్ (ii) ములుగు - లక్నవరం - మేడారం - తాడ్వాయి - దమర్వాయి - మల్లూరు - బొగత జలపాతాలు (iii) కిన్నెరసాని వన్యప్రాణుల అభయారణ్యం, (iv) మంచిర్యాల జిల్లా, తల్లపేట రేంజిలోని దండెపల్లి మండలం జన్నారం వద్ద ఎకో-పర్యాటక ప్రాజెక్టు - సహజ సిద్ద ప్రాజెక్టు, (v) నల్గొండ జిల్లాలోని నాగార్జున సాగర్ ప్రాంతం.

(ఇ) లేదండీ.

శ్రీ కర్నె ప్రభాకర్: అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన ప్రాంతాలలో స్థలాలను గుర్తించడం జరిగిందా? అలా గుర్తించినట్లయితే అటవీ అభివృద్ధి సంస్థ ద్వారానే వీటిని అభివృద్ధి చేసే అవకాశం ఉన్నదా? లేదా ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ ద్వారా చేస్తారా? ఈ పనులను ఎప్పుడు ప్రారంభించి, ఎప్పటిలోగా పూర్తిచేస్తారు? నిర్దిష్టమైన ప్రణాళిక ప్రభుత్వం వద్ద ఉన్నదా?

శ్రీ పురాణం సతీష్‌కుమార్: అధ్యక్షా, ఆదిలాబాద్ జిల్లా గాంధారివనం ప్రాజెక్టు కొరకు గౌరవ అటవీ శాఖ మంత్రిగారు రూ.3కోట్లను మంజూరు చేసి, టూరిస్టులు వచ్చే విధంగా దానిని అభివృద్ధి చేయడం జరిగింది. అక్కడ ప్రభాకర్‌రావుగారని ఫారెస్టు ఆఫీసర్ ఉన్నారు. మంచి కమిట్‌మెంటున్న వ్యక్తి. మరొక మూడు కోట్ల రూపాయలను కూడా మంజూరు చేసినట్లయితే మరికొన్ని పెండింగ్ పనులున్నాయి. వాటిని పూర్తి చేయడానికి అవకాశముంటుంది. అదే మంచిర్యాల దగ్గర భీమారం దగ్గర జోడువాగులు అనే మంచి స్పాట్ ఉంది. అక్కడ మంత్రిగారు ఈ మధ్యనే బ్రేక్‌ఫాస్టు కూడా చేయడం జరిగింది. దాన్ని కూడా పర్యాటక కేంద్రంగా చేస్తే, ఆ ప్రాంతం కూడా అభివృద్ధి చెందుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ సబావత్ రాములు నాయక్ : అధ్యక్షా, మంత్రిగారు కొన్ని ప్రాంతాల గురించి చెప్పడం జరిగింది. ఆదిలాబాద్ జిల్లా మొత్తం ట్రైబల్ ఏరియా. మంత్రిగారి నియోజకవర్గానికి దగ్గరగా ఉంటుంది బోత్ నియోజకవర్గం. అక్కడ కుంతాల జలపాతం, కొచ్చెరవాటర్‌ఫాల్ ఉన్నాయి. మొత్తం 8, 10 జలపాతాలు ఆ జిల్లాలో ఉన్నాయి. అక్కడ నడవడానికి సరైన రోడ్లు లేవు. కాబట్టి అక్కడ రోడ్లు వేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా అని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ జోగు రామన్న : అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ కర్నె ప్రభాకర్‌గారు, శ్రీ సతీష్‌కుమార్ గారు మరియు శ్రీ రాములు నాయక్‌గారు అటవీ ప్రాంతాలను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడం గురించి అడిగినారు. గుర్తించబడిన స్థలాల అభివృద్ధిని అటవీ శాఖ ద్వారా చేస్తారా, లేక ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్‌తో చేస్తారా, ఎప్పటిలోగా ఈ కార్యక్రమం పూర్తవుతుందని అడిగారు. వీటి అభివృద్ధి మొత్తం అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ ద్వారానే చేయడం జరుగుతుంది. కొన్ని ప్రాంతాలను టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సమన్వయంతో చేయడం జరుగుతుంది. ఎకో టూరిజం కొరకు సమగ్రంగా ప్రణాళికలు రూపొందించడం జరిగింది. అటవీ సర్క్యూట్ ప్రాంతాలను కూడా అభివృద్ధి చేయడం జరుగుతుంది. మహబూబ్‌నగర్, ములుగు, లక్నవరం, మేడారం, తాడ్వాయి, కిన్నెరసాని వంటి ప్రాంతాలను అభివృద్ధి చేయడం జరుగుతుంది. Intergrated development of Eco-Tourism కొరకు రూ.9162 కోట్లను మంజూరు చేయడంతో పాటు, ప్రాజెక్టు వ్యయంలో 20 శాతం, అనగా 1832 కోట్లను విడుదల చేయడం జరిగింది. అలాగే స్వదేశ్ దర్శన్ పథకం క్రింద కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో మహబూబ్ నగర్ సర్క్యూట్‌లోని ఆరు ప్రాంతాలను ఎకో టూరిజం క్రింద అభివృద్ధి చేయుట కొరకు ప్రతిపాదించిన ప్రాంతాలు ఏమిటంటే సోమశిల రిజర్వాయర్, అక్కమ్మదేవి గుహలు, కదలీ వనం, శ్రీశైలం, ఫర్హాబాద్, మల్లెల తీర్థం వంటి ప్రాంతాలను చేపట్టడం జరిగింది. ఈ ప్రతిపాదనలు ఇంకా ఖరారు చేయవలసి ఉందని మనవి చేస్తున్నాను.

స్వదేశీ దర్శన్ పథకం క్రింద కేంద్ర పర్యాటక శాఖ రూ.8449 లక్షలు మంజూరు చేయడంతో పాటు, వరంగల్ జిల్లా ఎకో టూరిజం కొరకు రూ. 92 కోట్ల వ్యయంతో ములుగులోని ఘట్టమ్మాలయం, లక్నవరం, మేడారం, తాడ్వాయి వంటి ప్రాంతాలను అభివృద్ధి

చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ఖమ్మం జిల్లాలోని కిన్నెరసాని అభయారణ్యంలో ఎకో టూరిజం అభివృద్ధి కొరకు రూ.10.77 కోట్లు మంజూరు చేయడం జరిగింది. 2014-15లో రూ.3.20 కోట్లు, 2015-16లో రూ.7.57 కోట్లు నీతి అయోగ్ పథకం క్రింద కేంద్ర వాటా కూడా విడుదల చేయడం జరిగింది.

అందులో భాగంగానే కిన్నెరసాని అభయారణ్యంలో కొన్ని అభివృద్ధి పనులు ప్రతిపాదించడం జరిగింది. అవి 1) ఇంటర్‌ప్రిటేషన్ సెంటర్, 2) Eco-friendly cottages, 3) రెస్టారెంట్లు, కెఫెటేరియాలు, 4) వాచ్‌టవర్లు. వీటి అన్నింటికీ ప్రణాళికలు తయారుచేసుకున్నాము. నిధులు విడుదల కాగానే ఈ పనులన్నీ మొదలుపెట్టడం జరుగుతుంది.

ఏది ఏమైనా అటవీ శాఖ మరియు టూరిజం శాఖలు సమన్వయంతో ఈ పనులన్నీ పూర్తిచేసుకుంటాయని తెలియజేస్తూ, శ్రీ రాములునాయక్‌గారు అడిగినట్లు ఆదిలాబాద్ జిల్లాలో ఉన్న అన్ని జలపాతాలను అభివృద్ధి చేయడానికి సర్వే చేయడం జరిగింది. ఆ ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయనే విషయం గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. శ్రీ సతీష్‌కుమార్‌గారు అడిగినట్లు మంచిర్యాల అటవీ ప్రాంతాన్ని మూడున్నర కోట్ల రూపాయలతో డెవలప్ చేశాము. మరికొన్ని అభివృద్ధి పనులు కూడా ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ చైర్మన్: Now Zero hour. స్పెషల్ మెన్షన్లకు సంబంధించిన అంశాలను మంత్రిగారు నోట్ చేసుకుని, సంబంధిత మంత్రులకు తెలియజేయాలని తెలియజేస్తున్నాను. శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డిగారు ప్రత్యేక అంశాన్ని ప్రస్తావించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

## II. సభా కార్యక్రమం

### 1. ప్రత్యేక ప్రస్తావనలు

A. శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, మన రాష్ట్రంలో మోడల్ స్కూల్స్ చాలా ఆదర్శవంతంగా నిర్వహించబడుతున్నాయి. ఆ పాఠశాలల్లో రెగ్యులర్ ప్రాతిపదికమీద ఉపాధ్యాయుల నియామకం చేసి, ఆ విధంగా నియమించబడిన ఉపాధ్యాయుల యొక్క జీతభత్యాల నుండి 10 శాతం C.P.S. క్రింద 10% బేసిక్ పే, మరియు 10% డి.ఎ. మినహాయించబడుతున్నది. ఆ విధంగా మినహాయించబడిన మొత్తాన్ని ఒక సంవత్సరం పాటు డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ యొక్క బ్యాంకు ఖాతాలో జమచేశారు. కాని గత రెండు సంవత్సరాల నుండి ఆ పద్ధతికి స్వస్తి చెప్పి, స్థానిక ప్రిన్సిపాల్ యొక్క బ్యాంకు ఖాతాలో ఆ మొత్తాన్ని డిపాజిట్ చేయడం జరుగుతున్నది. ఇంతవరకు ఆ ఉపాధ్యాయుల పేరు మీద PRAWN NUMBER ఏర్పాటు చేయలేదు. అసలు ప్రాన్ నెంబర్ లేకుండా సిపిఎస్ డిడక్షన్ అమలులోకి వస్తుందా, రాదా? వారికి ప్రాన్ నెంబర్ అలాట్ అవుతుందా, లేదా? ప్రిన్సిపాల్స్ ఖాతాలో జమచేయబడుతున్న CPS డబ్బు చాలా ఎక్కువ మొత్తం అయిపోయింది. ఒకవేళ ఆ డబ్బు దుర్వినియోగం జరిగే ప్రమాదం లేకపోలేదు.

కాబట్టి నేను ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరేది ఏమిటంటే ఉపాధ్యాయుల పేరు మీద PRAWN NUMBER అలాట్ అయి, వారి జీతాలనుండి మినహాయించబడిన CPS డబ్బును ట్రెజరీ అకౌంట్‌లో జమచేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సమస్యను పరిశీలించి, చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

B. శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, ఉస్మానియా యూనివర్శిటీ హాస్టల్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, అక్కడ ఉన్న ఏజెన్సీ తాలుకు కాంట్రాక్టును రద్దుచేయడం గురించిన అంశం. మీ ద్వారా గౌరవ ప్రభుత్వానికి నేను మనవి చేసేది ఏమిటంటే ఉస్మానియా యూనివర్శిటీలో సుమారు 20 హాస్టల్స్‌లో కాంట్రాక్టు ప్రాతిపదికమీద దాదాపు 330 మంది ఉద్యోగులు తమ విధులను నిర్వర్తిస్తున్నారు. కుక్స్‌గా, కేర్‌టేకర్స్‌గా, వార్డెన్సుగా, బాయ్స్, వెయిటర్స్, అసిస్టెంట్ కుక్స్, మెయిడ్స్, తదితరులు పనిచేస్తున్నారు. వారంతా 5 నుండి 20 సంవత్సరాల సర్వీసు కలిగి ఉన్నారు. చీఫ్ వార్డెన్ ఆఫీస్ కేంద్రంగా వారు పనిచేస్తున్నప్పటికీ, వారికి కనీస వేతనం అమలు కావడం లేదని వారు రిప్రజంట్ చేశారు. రాజ్యాంగబద్ధమైన సమానపనికి సమాన వేతనం అక్కడ అమలు కావడం లేదు. ముఖ్యంగా పర్మనెంట్ ఉద్యోగులకు రూ.40,000, వీళ్లకు మాత్రం రూ.9,000 చెల్లిస్తున్నారు. చాలా తీవ్రమైన అసమానతకు గురవుతున్నారు. ముఖ్యంగా యూనివర్శిటీలో 2,500 మంది కాంట్రాక్టు ప్రాతిపదికమీద పనిచేస్తుండగా, కేవలం చీఫ్ వార్డెన్ ఆఫీసు పరిధిలో ఉన్న ఉద్యోగస్తులను ఔట్ సోర్స్ ప్రాతిపదికగా పరిగణనలోకి తీసుకుని ఈ రకంగా వారికి అన్యాయం జరుగుతున్నది. కాబట్టి ఆ కాంట్రాక్టుని తక్షణమే రద్దుచేయవలసిందని ఆ ఉద్యోగులంతా కోరుతున్నారు. అక్కడ రోజూ ఆందోళనలు కూడా జరుగుతున్నాయి. చీఫ్ వార్డెన్ ఆధ్వర్యంలో చెక్కులు, లేదా బ్యాంకు ఖాతాలద్వారా తమకు జీతాలు చెల్లించాలని వారు కోరుతున్నారు. అదే విధంగా వారికి

గుర్తింపు కార్డు, వైద్య సౌకర్యము, 12 రోజుల క్యాజువల్ లీవులు అమలు చేయాలని మీ ద్వారా వారి న్యాయబద్ధమైన కోరికను తక్షణమే పరిష్కరిస్తారని ఆశిస్తూ ఈ స్పెషల్ మెన్షన్ ద్వారా ఈ విషయాన్ని నేను ప్రస్తావిస్తున్నాను. గౌరవ ప్రభుత్వం ఈ విషయంలో సముచితమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

11.40 ఉ. C. శ్రీ కర్నె ప్రభాకర్ : (నామినేటెడ్) మొన్నటి వరకు ఇన్‌పుట్ సబ్సిడీ వచ్చేది, ఇప్పుడు ఇన్‌పుట్ సబ్సిడీ వర్తించదు, మేము పైకి ప్రతిపాదనలు పంపమని ఇప్పటి వరకు ప్రతిపాదనలు పంపడం లేదు. 2014-15, 2015-16 సంవత్సరాలలో రెండు విడతల రుణ మాఫీ జరిగింది. కానీ వీళ్లకి రుణ మాఫీ వర్తింపజేయమని, బ్యాంకుల్లో లోన్లు ఇవ్వమని అంటున్నారు. కానీ అక్కడి రైతులు బోర్లు వేసుకున్నారు, కరెంటు తెచ్చుకున్నారు. ఆ రైతులు సాగు చేసుకుంటున్న భూములకు సంబంధించి ఆనాటి ప్రభుత్వం ఇచ్చిన ఒర్జినల్ పట్టా పాసుపుస్తకాలు ఇవి(తన చేతిలో ఉన్న రైతు పట్టా పాసుపుస్తకాలను చూపిస్తూ). ఇది చాలా తీవ్రమైన సమస్య. పార్టీలు, ప్రభుత్వాలు ఏవైనా సరే, పదవిలో/ ప్రభుత్వంలో ఉన్న పెద్దలు పరిష్కరించవలసిన సమస్య కాబట్టి మీద్వారా దానికి సంబంధించిన ప్రతులను మంత్రిగారికి పంపిస్తున్నాను. ఇది సంస్థాన్ నారాయణ్‌పూర్‌లో ఉన్నటువంటి గిరిజనులు, బోయలు, బంట్లు ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్య కాబట్టి సభలో ఈ అంశాన్ని ప్రత్యేక ప్రస్తావన క్రింద తీసుకొస్తున్నాను. ఈ సమస్యని త్వరగా పరిష్కరించి వారికి న్యాయం చేయాలి. ఈ అంశం కొంతమంది రాజకీయ నాయకులకు కల్పతరువుగా మారింది. మధ్య దళారీలు ఏర్పడి ఒక్కొక్క రైతు నుంచి రూ.200లు, రూ.300లు వసూలు చేస్తూ గత 15, 20 సంవత్సరాల నుంచి పట్టి పీడిస్తున్నారు. ఏ నాయకుడైనా సహాయం చేస్తాడేమోనని ఆశిస్తూ రైతులు డబ్బులు పోగొట్టుకుంటున్నారు. ఈ రైతాంగానికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. వాళ్లు కరెంటు బిల్లులు కట్టుకున్న పుస్తకాలు కూడా తీసుకొచ్చాను. దయచేసి ఈ సమస్యని నోట్ చేసుకొని పరిష్కరించాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ జోగు రామన్న: అధ్యక్షా, గౌరవ సభ్యులు లేవనెత్తిన అంశాన్ని నోట్ చేసుకున్నాం. దాన్ని పరిశీలించిన తర్వాత పరిష్కరిస్తాం.

## 2. ANNOUNCEMENT

MR. CHAIRMAN: I am to announce to the House that I have received the following message from the Speaker of Telangana Legislative Assembly:

In accordance with Rule 123 of Rules of Procedure and Conduct of Business in the Legislative Assembly, I have transmitted a copy of the Right to fair Compensation and Transparency in Land Acquisition, Re-settlement (Telangana Amendment) Bill, 2016 (LA Bill No. 26 of 2016) as passed by the Legislative Assembly.

The above Bill will be taken up by the Council today.

## 3. వాయిదా ప్రతిపాదన:

శ్రీ మహ్మద్ అలీ షబ్బీర్ మరియు ఇతరులు ... రాష్ట్రంలోను మరియు జిహెచ్‌యంసి పరిధిలో ప్రభుత్వ ఆస్తులు, నాలాలు, చెరువులు, గుడి స్థలాలు, వక్ఫ్ స్థలాలు మరియు ఇతర స్థలాలు కబ్జాకి గురవుతున్న విషయం .. అంతేగాక జిహెచ్‌యంసి అధికారులు అక్రమ నిర్మాణాలను కూల్చే కార్యక్రమం చేపట్టడం జరిగింది. అనేక మంది అమాయక ప్రజలు బాధపడుతున్నందు వల్ల ఈరోజే ఈ అంశాన్ని చర్చించాలని ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమైంది.

టీ విరామం కొరకు సభను పదిహేను నిముషాలు వాయిదా వేయడమైంది.

(The House, then adjourned at 11.44 a.m. for tea break for 15 minutes)

12.00 మ. (తేనీటి విరామానంతరం సభ తిరిగి 12.08గం. లకు సమావేశమయింది)

( గౌరవ ఛైర్మన్ అధ్యక్షస్థానంలో ఉన్నారు )

మిస్టర్ ఛైర్మన్ : "రాష్ట్రంలోని జాతీయ రహదారులు" చర్చకు సంబంధించి ముఖ్య ఉద్దేశాలను వివరించాల్సిందిగా రోడ్లు, భవనాలు మరియు మహిళా, శిశు అభివృద్ధి శాఖ మంత్రి గారిని కోరుతున్నాను.

## III. లఘు చర్చ

### "రాష్ట్రంలోని జాతీయ రహదారులు" పై స్వల్ప వ్యవధి చర్చ సందర్భంగా గౌరవ రహదారులు మరియు భవనముల మరియు మహిళా, శిశు అభివృద్ధి శాఖ మంత్రి గారి వివరణను సభా సమక్షంలో ఉంచడమైనది.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు: అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో నూతన జాతీయ రహదారుల నిర్మాణానికి కేంద్రాన్ని అంగీకరింపచేయడంలో, అవసరమైన నిధులను పెద్ద మొత్తంలో మంజూరు చేయించుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం గణనీయమైన విజయం సాధించిందని సంతోషంగా ప్రకటిస్తున్నాను. ఈ విజయం బంగారు తెలంగాణ సాధనలో ఒక మేలి మలుపు. ఏడు దశాబ్దాల చరిత్రలో గత ప్రభుత్వాలు సాధించుకోలేకపోయిన అద్భుతమైన ఫలితాన్ని కేవలం రెండున్నరేళ్ల కాలంలో అకుంఠిత దీక్షతో, నిరంతర కృషితో తెలంగాణ ప్రభుత్వం సాధించగలిగింది.

సమైక్య రాష్ట్రంలో తెలంగాణకు అన్ని రంగాల్లో తీవ్రమైన వివక్ష అమలయినట్లుగానే జాతీయ రహదారుల గుర్తింపు విషయంలోనూ అమలయింది. కాలానుగుణంగా, పెరిగిన అవసరాలకు తగినట్లుగా కొత్త జాతీయ రహదారులు ఏర్పడ లేదు. ఇది తెలంగాణ అభివృద్ధికి గొడ్డలి పెట్టుగా మారింది. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ పరిస్థితిని మార్చేందుకు ముమ్మర ప్రయత్నాలు మొదలుపెట్టింది. జాతీయ రహదారుల నిర్మాణంలో రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని కేంద్ర ప్రభుత్వం ముందుంచింది. నూతన జాతీయ రహదారుల నిర్మాణం అవసరాన్ని కేంద్రం ముందు బలంగా ప్రతిపాదించింది.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి మనకున్న జాతీయ రహదారి కేవలం 2,527 కిలోమీటర్లు. ఆనాడు దేశంలో జాతీయ రహదారుల సగటు 2.80 కిలోమీటర్లు. ఆంధ్ర సగటు 3.15 కిలోమీటర్లు అయితే, తెలంగాణ సగటు 2.20 కిలోమీటర్లు మాత్రమే. రాష్ట్రం ఏర్పడే నాటికి జాతీయ రహదారుల సగటులో దక్షిణ భారతదేశంలో తెలంగాణ అట్టడుగున ఉన్నది. ఈ పరిస్థితిని మార్చి తీరాలని ప్రయత్నాలు ప్రారంభించాం. కేంద్ర రవాణా, రహదారుల శాఖ మంత్రి శ్రీ నితీష్ గడ్కరీ గారిని అనేక పర్యాయాలు కలిసి జాతీయ రహదారులను విస్తరించాల్సిందిగా విన్నవించాం. నేను స్వయంగా పూనుకొని పలుమార్లు ఢిల్లీకి వెళ్లి ప్రధాన మంత్రి గారిని, కేంద్రమంత్రి గారిని కలిసి సమగ్ర నివేదికలను, ప్రతిపాదనలను అందించాను.

రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభ్యర్థనలోని సహేతుకతను కేంద్రం గుర్తించింది. తెలంగాణలో జాతీయ రహదారుల అభివృద్ధికి ముందుకొచ్చింది. 2,872 కిలోమీటర్ల కొత్త జాతీయ రహదారులను రాష్ట్రానికి మంజూరు చేయించుకోవడంలో ప్రభుత్వం సఫలమయింది. ఇక్కడొక ప్రత్యేకమైన విషయాన్ని పేర్కొనాలి. గత ఏడు దశాబ్దాలలో తెలంగాణలో నిర్మించిన జాతీయ రహదారి కేవలం 2,527 కిలోమీటర్లు. ఇప్పుడు ఈ రెండున్నరేళ్లలో తెలంగాణ ప్రభుత్వం సాధించిగలిగింది 2,872 కిలోమీటర్లు.

గత ప్రభుత్వాలు 70 సంవత్సరాల్లో సాధించిన హైవేలకన్నా ఈ రెండున్నరేళ్లలో మా ప్రభుత్వం ఎక్కువ హైవేలను సాధించింది.

**కొత్తగా మంజూరైన 20 జాతీయ రహదారులు**

| క్ర.సం. | రహదారి పేరు | కి.మీ |
|---|---|---|
| 1. | హైదరాబాద్ – మెదక్ – రుద్రూరు – బోధన్ – బాసర – భైంసా | 248 |
| 2. | నిజాంపేట్ – నారాయణ ఖేడ్ – బీదర్ | 60 |
| 3. | మద్దనూర్ – బోధన్ – నిజామాబాద్ | 76 |
| 4. | హైదరాబాద్ – మొయినాబాద్ – చేవెళ్ల – మన్నెగూడ – కొడంగల్ – కర్ణాటక సరిహద్దు వరకు | 135 |
| 5. | కోదాడ – మిర్యాలగూడ – దేవరకొండ – కల్వకుర్తి – జడ్చర్ల | 211 |
| 6. | కరీంనగర్ – సిరిసిల్ల – కామారెడ్డి – ఎల్లారెడ్డి – పిట్లం | 165 |
| 7. | సిరిసిల్ల – సిద్దిపేట – జనగామ – అర్వపల్లి – సూర్యాపేట | 184 |
| 8. | మంచిర్యాల – చంద్రాపూర్ (మహారాష్ట్ర) – వయా ఆసిఫాబాద్ – రెబ్బన | 90 |
| 9. | నిర్మల్ – మామడ – ఖానాపూర్ – మల్లాపురం – రాయికల్ | 90 |
| 10. | సూర్యాపేట – ఖమ్మం – అశ్వరావుపేట – రాజమండ్రి | 177 |
| 11. | సారపాక – ఏటూరునాగారం – కాళేశ్వరం – చెన్నూరు – కౌటల – సిర్పూర్ | 396 |
| 12. | మిర్యాలగూడ – పిడుగురాళ్ల – నర్సరావు పేట (ఆంధ్రప్రదేశ్) | 26 |
| 13. | భద్రాచలం – జీలుగుమిల్లి – జంగారెడ్డి గూడెం – దేవరపల్లి | 68 |
| 14. | జహీరాబాద్ – బీదర్ – డెగ్లూర్ | 25 |
| 15. | సంగారెడ్డి – నర్సాపూర్ – తూప్రాన్ – గజ్వేల్ – జగదేవ్ పూర్ – భువనగిరి – చౌటుప్పల్ | 152 |

| | | |
|---|---|---|
| 16. | చౌటుప్పల్ – ఇబ్రహీంపట్నం – ఆమనగల్ – షాద్ నగర్ – చేవెళ్ల – శంకర్‌పల్లి – కంది | 186 |
| 17. | మెదక్ – సిద్దిపేట – ఎల్కతుర్తి | 133 |
| 18. | హైదరాబాద్ ఓఆర్ఆర్ – ఘట్‌కేసర్ – ఎదులాబాద్ – వలిగొండ – తొర్రూరు – నెల్లికుదురు – మహబూబాబాద్ – ఇల్లందు – కొత్తగూడెం | 234 |
| 19. | వరంగల్ – ఖమ్మం | 120 |
| 20. | తాండూర్ – కోడంగల్ – మహబూబ్ నగర్ | 96 |
| | మొత్తం | 2,872 |

మన రాష్ట్రంలో జాతీయ రహదారుల పొడవు 5,399 కిలోమీటర్లకు పెరిగిందని సభకు సగర్వంగా తెలియచేస్తున్నాను. ఈ రోజు దేశంలో జాతీయ రహదారుల సగటు 3.81 కిలోమీటర్లు. తెలంగాణ రాష్ట్రంలో అది 4.70 కిలో మీటర్లు. అంటే ప్రభుత్వ కృషి వల్ల తెలంగాణలో జాతీయ రహదారుల సగటు జాతీయ సగటును మించిపోయింది. దక్షిణ భారతదేశంలో నిన్నటి దాకా అట్టడుగున ఉన్న మన రాష్ట్రం, నేడు అగ్రభాగాన నిలిచిందని ఎంతో ఆత్మవిశ్వాసంతో ప్రకటిస్తున్నాను.

జాతీయ రహదారుల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం 2,690 కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులను మన రాష్ట్రానికి మంజూరు చేసింది. మరోవైపు రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధికి సెంట్రల్ రోడ్ ఫండ్ నుంచి 1,020 కోట్ల రూపాయలు మంజూరయ్యాయి. ఎన్.హెచ్.ఎ.ఐ. పరిధిలో చేపట్టే మరో ఐదు హైవేలను ఫోర్‌లేన్లతో నిర్మించడానికి 8 వేల కోట్ల రూపాయలను ఇస్తున్నామని కేంద్ర మంత్రి శ్రీ నితిష్ గడ్కరీ ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ఇండియన్ రోడ్ కాంగ్రెస్ లో ప్రకటించారు. ఇది రాష్ట్ర ప్రజలకు గొప్ప శుభవార్త. ఆ రహదారుల వివరాలు ఇలా ఉన్నాయి.

1. సంగారెడ్డి - నాందేడ్ రోడ్‌కు 2,500 కోట్లు
2. సూర్యాపేట - ఖమ్మం రోడ్‌కు 1000 కోట్లు
3. జగిత్యాల - కరీంనగర్ - వరంగల్ రోడ్‌కు 2,300 కోట్లు
4. మంచిర్యాల - చంద్రాపూర్ రోడ్‌కు 1500 కోట్లు
5. కోదాడ - ఖమ్మం రోడ్‌కు 700 కోట్లు

ఇవే కాకుండా మారుమూల అటవీ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధి కోసం 1590 కోట్ల రూపాయల ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వానికి పంపాము. గోదావరి నదీ తీరం వెంబడి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని సారపాక నుంచి కాళేశ్వరం దాకా, ప్రాణహిత నది తీరం వెంట కాళేశ్వరం నుంచి కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కౌతాల వరకు అటవీ ప్రాంతాల రోడ్ల అభివృద్ధికి ప్రతిపాదనలు పంపాము. వీటి మంజూరుకు కూడా కేంద్రం అంగీకరించిందని సభకు తెలియచేస్తున్నాను.

మన రాష్ట్ర రాజధాని హైదరాబాద్ అతివేగంగా విస్తరిస్తున్నది. ఈ నగరం చుట్టూ ఇప్పుడున్న ఔటర్ రింగు రోడ్డు పెరుగుతున్న అవసరాల రీత్యా ఎంతమాత్రం సరిపోదు. మరింత విశాలమైన పరిధిలో మరో రింగు రోడ్డు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది. దానికి సానుకూలంగా స్పందించిన కేంద్రం నగరం చుట్టూ 388 కిలోమీటర్ల అతి పొడవైన రీజనల్ రింగు రోడ్డును జాతీయ రహదారుల ప్రమాణాలతో నిర్మించడానికి అంగీకరించింది. ఈ రోడ్డు వివరాలు ముందుగా పేర్కొన్న 20 రోడ్లలో ఇంతకుముందే ప్రస్తావించాను.

రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థనను మన్నించి, విశాల దృక్పథంతో స్పందించి రాష్ట్రంలో నూతన జాతీయ రహదారుల నిర్మాణానికి పూనుకున్నందుకు కేంద్ర ప్రభుత్వానికి సభాముఖంగా, సవినయంగా కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. ఈ జాతీయ రహదారుల సాధన అంశంలో ముఖ్యమంత్రి గారు ఇచ్చిన ప్రోత్సాహం, ప్రోద్బలం మరచిపోలేనివి. ఇందుకోసం కృషి చేసిన తెలంగాణ ఎం.పి.లకు, అధికారులందరికీ హృదయపూర్వకంగా అభినందనలు తెలుపుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : రాష్ట్రంలోని జాతీయ రహదారులపై స్వల్ప వ్యవధి చర్చలో సభ్యులందరూ కూడా వారి, వారి పార్టీల నుండి ఒక్కొక్క సభ్యుడు పది నిమిషాల సమయం తీసుకొని మాట్లాడాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. పార్టీకి ఒకరి చొప్పునే మాట్లాడాల్సిందిగా ముందుగానే తెలియజేస్తున్నాను. వారి, వారి పార్టీల నుండి ఎవరు మాట్లాడాలనేది వారే నిర్ణయించుకొని మాట్లాడాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, మా పార్టీ తరపున సభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గారు మాట్లాడుతారు.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి : (స్థానికసంస్థలు–నల్గొండ) అధ్యక్షా, నిజంగా చెప్పాలంటే, ఎల్‌ఓపి గారు ఇంతకు ముందే చెప్పినట్లుగా ఈరోజు జాతీయ రహదారులపై చర్చ ఉన్నట్లుగా నాకు రాత్రి తొమ్మిది గంటలకు సమాచారం అందింది. ఇప్పుడు మాట్లాడాలంటే కొంత నోట్స్ ప్రిపేర్ చేసుకొని రావాలి. మామూలుగా మాట్లాడడం వేరు, కొంత నోట్స్ ప్రిపేర్ చేసుకొని మాట్లాడడం వేరు. రేపు సభలో ఏ అంశంపై చర్చిస్తున్నామనేది కనీసం ఒకరోజు ముందైనా

తెలిస్తే కొంత ప్రిపరేషన్‌కి అవకాశం ఉంటుంది. కానీ రాబోయే రోజుల్లోనైనా ఏదైనా లఘు చర్చ ఉన్నప్పుడు కనీసం 24గంటల ముందు దానిగురించి సమాచారం ఇవ్వాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, తమరికి ఇంతకుముందు కూడా తెలియజేయడం జరిగింది. ఎందుకంటే, ప్రతిపక్ష పార్టీగా constructive suggestions ఇవ్వాలంటే మాకు కూడా కొంత సమయం అవసరం పడుతుంది. మా సభ్యులు రాజగోపాల్ రెడ్డి గారు చెప్పినట్లు నాకు రాత్రి తొమ్మిది గంటలకు చీఫ్ విప్ వద్ద నుండి సమాచారం రాగానే మా సభ్యులకి తెలియజేయడం జరిగింది. అయిపోయిందేదో అయిపోయింది. ఇప్పటినుండైనా దయచేసి 24గంటలు ముందుగా సమాచారం అందించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : సంబంధిత మంత్రి గారితో మాట్లాడి ఇకముందు సమాచారాన్ని ముందే పంపించే ఏర్పాట్లు చేద్దాం. ఇప్పుడు మాత్రం చర్చ కొనసాగించండి.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి : గౌరవ మంత్రివర్యులు ఇచ్చిన నోట్‌లో గతంలో ఉన్న జాతీయ రహదారులే కాకుండా ఇంకా అదనంగా జాతీయ రహదారులు సాధించేందుకు మన రాష్ట్రానికి సంబంధించిన ఎంపిలు కష్టపడ్డారని తెలియజేశారు. అందుకు కాంగ్రెస్ పార్టీ తరుపున నేను కూడా వారిని అభినందిస్తున్నాను. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ తరువాత అతి పెద్ద నగరం వరంగల్. హైదరాబాద్ నుండి వరంగల్‌కి వెళ్లే జాతీయ రహదారి దాదాపు రాయగిరి వరకు కాంగ్రెస్ హయాంలోనే పూర్తి చేయడం జరిగింది. మిగతా పోర్షన్ గురించి కూడా కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడే టెండర్లు పిలవడం జరిగింది. అది ఇప్పటికే 2016వరకు గానీ లేదా 2017లోనైనా పూర్తి చేయాలి. కేవలం భూమిని సకాలంలో సేకరించకపోవడం వల్లనే ఆ ప్రాజెక్టు ఆలస్యం అయింది. ఆ పనిని పెద్ద కంపెనీ అయినా ఎల్ అండ్ టి సంస్థకి ఇచ్చారు. కాబట్టి ఇప్పటికైనా ఆ టైమ్ లాస్‌ని కవర్ అయ్యే విధంగా ఫోర్‌లేన్ పనులు సాధ్యమైనంత త్వరగా వరంగల్ నగరానికి కనెక్ట్ చేస్తారని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**12.20 ని.** అలాగే గతంలో హైదరాబాద్ – విజయవాడ, హైదరాబాద్ – బెంగళూరు, హైదరాబాద్ – పూణె హైవే రోడ్లను ఫోర్ లేన్లతో నిర్మాణం చేసుకున్నాం. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో హైదరాబాద్ – విజయవాడ హైవే రోడ్డులో విపరీతంగా ప్రమాదాలు జరుగుతూ ఉండేవి. అప్పుడు జైపాల్ రెడ్డిగారు కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు వారి వెంటపడి ఫోర్ లేన్లతో రోడ్లను నిర్మించడం జరిగింది. కాబట్టి హైదరాబాద్ – విజయవాడ వెళ్లే రోడ్డును వీలైనంత త్వరగా సిక్స్ లేన్లతో నిర్మాణం చేయాలని మీ ద్వారా మంత్రిగారిని, ఈ ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాను.

ఈ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత తెలంగాణ రాష్ట్రం నుండి ఆంధ్రప్రదేశ్‌కు అమరావతి మీదుగా సీమాంధ్ర నాయకులు ప్రతిరోజు వచ్చిపోయే రోడ్డు, ఎంతమేరకో తెలియదు కానీ హైదరాబాద్ – విజయవాడ హైవే మీదుగా పోయే రోడ్డు ఎక్కువ మన తెలంగాణ రాష్ట్రంలో ఉన్నది. ఆ రోడ్డును సిక్స్ లేన్లతో నిర్మాణం చేసినట్లయితే ఇప్పుడున్నటువంటి ట్రాఫిక్‌ను చాలా వరకు అదుపు చేయవచ్చు.

అదేవిధంగా బెంగళూరులో ఐ.టి పరిశ్రమ ఎంత అభివృద్ధి చెందిందో తమరికి తెలుసు. హైదరాబాద్‌లో ఉన్న వారు ఇక్కడ నుండి బెంగళూరుకు ప్రతి రోజు అప్ అండ్ డౌన్ చేస్తున్నారు. అందువల్ల చాలా ట్రాఫిక్ ఏర్పడుతుంది. హైదరాబాద్ నుండి పూణె మీదుగా వెళ్లే రహదారి కూడా బాగా ట్రాఫిక్ ఉంటుంది. కాబట్టి సంగారెడ్డి వరకు సిక్స్ లేన్లతో నిర్మాణం చేయాల్సిన అవసరముంది.

హైదరాబాద్ నుండి విజయవాడ మీదుగా వెళ్లే రహదారిని పూర్తిగా సిక్స్ లేన్లతో నిర్మాణం చేయాలి. హైదరాబాద్ – బెంగళూరు రోడ్డుకి సంబంధించి జడ్చర్ల వరకు, హైదరాబాద్ – పూణె రోడ్డుకు సంబంధించి సంగారెడ్డి వరకు ఎంత త్వరగా సిక్స్ లేన్లతో నిర్మాణం చేసుకుంటే అంత త్వరగా ట్రాఫిక్‌ని అదుపు చేయవచ్చు. అదేవిధంగా ఔటర్ రింగ్‌రోడ్డులో భాగంగా అంతకుముందు సంగారెడ్డి నుండి వయా గజ్వేల్, భువనగిరి, నల్గొండ జిల్లాలోని చిట్యాల వరకు రోడ్డు ప్రపోజల్ ఉండేది. ఈ మధ్యకాలంలో రీజనల్ రింగ్‌రోడ్డులో భాగంగా దానిని కలిపేశారు. నేషనల్ హైవే అథారిటీ నుండి శాంక్షన్ మనకు వచ్చింది. తమ ద్వారా గౌరవ మంత్రిగారికి నేను చెప్పేదేమంటే, నాగారం (వలిగొండ) నుండి చిట్యాల వరకు మిగిలిపోయిన విజయవాడ హైవే మీదుగా వెళ్లే రహదారిని ఫోర్ లేన్లతో నిర్మాణం చేసి కనెక్ట్ చేస్తే బాగుంటుంది. అలా చేయడం వల్ల చిట్యాల నుండి భువనగిరి మీదుగా సంగారెడ్డి వరకు ఆ రోడ్డులో షార్ట్‌కట్‌లో వెళ్లి పోవచ్చు. ఈ మధ్యనే వారు ప్లాన్ మార్చి చౌటుప్పల్ మీదుగా ఔటర్ రింగ్‌రోడ్డు, రీజనల్ రింగ్‌రోడ్డును వేయడం జరిగింది. అలాగే అన్నింటికంటే ముఖ్యంగా ఈరోజు రహదారులను ఎన్నికిలోమీటర్ల వరకు నిర్మించుకుంటున్నాం, ఎంత ట్రాఫిక్‌ను అదుపు చేస్తున్నాం, ఎంత తొందరగా పోతున్నామనేది చాలా అవసరం.

ఉదాహరణకు, హైదరాబాద్ నుండి విజయవాడ వెళ్లే దారిలో స్పీడుగా వాహనాలు వెళుతుంటాయి. చిట్యాల, చౌటుప్పల్ దగ్గర కుడివైపు వెళితే నారాయణపూర్ మండలం, ఎడమవైపు వెళితే

వలిగొండ రోడ్డు వస్తుంది. అంతకుముందు అగ్రిమెంటులో ఫ్లైఓవర్ నిర్మించాలని ఉంది. సూర్యాపేట నుండి ఉన్న అన్ని ప్రాంతాలలో ఫ్లైఓవర్‌లు కట్టారు. చౌటుప్పల్, చిట్యాల దగ్గర మాత్రం ఫ్లైఓవర్‌ను తొలగించారు. వందశాతం వరకు అవసరమున్న రెండు ఫ్లైఓవర్‌ను ఏ విధంగా తొలగించారు? నకిరేకల్, నార్కెట్‌పల్లి రోడ్డులో ఫ్లైఓవర్లు కట్టారు. ఇక్కడ బైపాస్ చేయలేదు, ఫ్లైఓవర్ కట్టలేదు.

అదేవిధంగా ఫ్లైఓవర్ కట్టవలసిన చోట్ల బైపాస్ చేయలేదు. కాబట్టి చౌటుప్పల్, చిట్యాల దగ్గర ఫ్లైఓవర్‌ను నిర్మాణం చేయండి. లేదంటే ఆ రెండింటికి బైపాస్ అయినా కన్‌స్ట్రక్షన్ చేయండని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. గతంలో హైదరాబాద్ నుండి విజయవాడ మీదుగా వెళ్లే రహదారిలో GMR వారు కన్‌స్ట్రక్షన్ చేసిన నిర్మాణంలో ఒకటి, రెండు కాదు అధ్యక్షా, ఒక వంద తప్పులు హైవే డిజైన్‌లో చేశారు. అలాగే ఇటు పక్క పొలాలు అటుపక్క గ్రామాలు, అటుపక్క పట్టణాలు, ఇటు పక్క గ్రామాలు ఉన్నాయి. ఇప్పుడు VUP (Vehicle Under Pass) పెడితే బస్సులు, లారీలు, ట్రాక్టర్లు పోతాయి. మనుష్యులు ఇటుపక్క, అటుపక్క నడువవచ్చు. ఎక్కడైతే VUP ఉండాల్సిన స్థలంలో PUP పెట్టారు. అంటే కేవలం ఎడ్లబండి, మనుష్యులు నడిచే విధంగా పెట్టారు. BOT పద్ధతిలో టోల్‌కి టెండర్ పిలిచాం. వీలైనంతవరకు embankment height తక్కువ చేయాలి. ఎందుకంటే PUP కడితే హైట్‌లో embankment చేసి బ్రిడ్జి కూడా కన్‌స్ట్రక్షన్ చేయాల్సి వస్తుంది. PUP కడితే VUP లాగా సింపుల్‌గా పంపించవచ్చని.

కనీసం హైదరాబాద్ నుండి విజయవాడ వెళ్లే రహదారి పూర్తయ్యే వరకు చాలా చోట్ల VUP ప్రమాణాలు తీసుకొని కట్టలేదు. దానివల్ల ఆ ప్రాంత ప్రజలు అటుపక్కకు పోవాలంటే దాదాపు ఐదు, పది కిలోమీటర్ల వరకు వెళ్లి ఎక్కడ టర్న్ ఉంటుందో అక్కడ మళ్లీ పోవాల్సి వస్తోంది. తమరి ద్వారా మంత్రిగారిని రిక్వెస్ట్ చేసేదేమంటే, గతంలో రోడ్ల కన్‌స్ట్రక్షన్ జరిగిపోయింది. అది ఒకరోజు, రెండు రోజులు ఉండేది కాదు. కొన్ని సంవత్సరాల వరకు ఉండేవిధంగా చేసినట్లయితే కొన్ని లక్షల కోట్ల మంది ప్రయాణించడానికి సౌకర్యంగా ఉంటుంది.

గతంలో ఆర్అండ్‌బిలో ఇఎన్‌సిగా ఉన్న రవీందర్‌రావు గారు ఆ హైవే ఇన్‌చార్జ్‌గా ఉన్నారు. ఆ సమయంలో నేను ఎంపిగా ఉన్నప్పుడు రెగ్యులర్‌గా పిలిచి దాని పర్యవేక్షణ గురించి మాట్లాడేవాడిని.

(అంతరాయం)

నేను ఎన్‌డిఏ, టిఆర్‌యస్ ప్రభుత్వాలు చేశాయని అనడం లేదు. ఆ పీరియడ్‌లో హైవే రోడ్ల నిర్మాణంలో వంద శాతం తప్పులున్నాయి. కాబట్టి రాబోయే రోజులలో ప్రమాదాలను నివారించడం, ప్రాణాలను కాపాడడం, ప్రజలకు సౌకర్యార్థంగా ఉండేటట్లు చేస్తే బాగుంటుంది. గతంలో ఎవరు తప్పులు చేసినా, ఇప్పుడున్నటువంటి ప్రభుత్వం సైంటిఫిక్ మెథడ్‌లో సర్వే చేయించి ఎక్కడెక్కడా correction చేయాలో అక్కడ చేస్తే బాగుంటుందని తమరి ద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను. నేను వ్యక్తిగతంగా ఏ పార్టీనో, ప్రభుత్వాన్నో విమర్శించడం లేదు. హైవే కన్‌స్ట్రక్షన్ అనేది ఎంత ముఖ్యమైనదో భద్రతా అనేది కూడా అంతే ముఖ్యమైనది........

(అంతరాయం)

ప్రజలకు ప్రమాదాలు జరుగకుండా రోడ్ల భద్రత గురించి ఐదు నిమిషాలు మాట్లాడితే వారికి వినే ఓపిక లేకపోతే ఎలా? వారు గంటసేపు మాట్లాడినా వింటున్నాం. ప్రభుత్వానికి చెప్పకపోతే ఎవరికి చెప్పాలి అధ్యక్షా?

మిస్టర్ ఛైర్మన్ : వారు మాట్లాడుతూనే ఉంటారు. మీరు మాట్లాడండి.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి : అధ్యక్షా, మేము ప్రయాణించేటప్పుడు రోడ్ల పరిస్థితి ఎలా ఉందనేది చూసే ఈ సభలో మాట్లాడుతున్నాం. కాబట్టి అన్ని రోడ్లను కన్‌స్ట్రక్షన్ చేయవలసిన అవసరముంది. ఉదాహరణకు నేను కొన్ని సంఘటనలు చూశాను కాబట్టి సభ దృష్టికి తీసుకువచ్చాను. వేరే ఉద్దేశంతో విమర్శించడం లేదు.

అదేవిధంగా ఇంకో ముఖ్యమైన విషయం ఏమిటంటే, భువనగిరి హైవే రహదారిని ఫోర్ లేన్లతో నిర్మించడం జరిగింది. కరీంనగర్, హైదరాబాద్ రోడ్డు ఫోర్ లేన్లతో చేసినవి ఎన్ని వంకర టింకర్లు ఉన్నాయి? ఎన్ని blind turnings ఉన్నాయనేది ముఖ్యమంత్రిగారికి తెలుసు. రాష్ట్రపతి రాగానే ముఖ్యమంత్రిగారు straight చేయాలని, ఆ కన్‌స్ట్రక్షన్స్‌లో చాలా తప్పులు ఉన్నాయని అంతదూరం నేను పోవడం లేదు. ఎక్కడెక్కడ డేంజరస్ జోన్స్ ఉన్నాయో, గతంలో ఉన్నటువంటి కన్‌స్ట్రక్షన్స్ చేసిన రోడ్లను మాడిఫై చేసి కొత్తగా కట్టాలని గౌరవ ముఖ్యమంత్రిగారు ఇంతకుముందే చెప్పారు. నేను ఎక్కడెక్కడ రోడ్ల ప్రమాదాలు జరుగుతున్నాయో, వాటి జాగ్రత్తల గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను.

అలాగే హైదరాబాద్ నుండి యాదగిరిగుట్టకు భువనగిరి మీదుగా వెళ్లే బైపాస్ రోడ్డులో రోజురోజుకు ట్రాఫిక్ పెరిగిపోతుంది. భువనగిరి పట్టణం నుంచి చుట్టుప్రక్కల ఉన్న ప్రాంతాల వారు బైపాస్ ద్వారా పైకి ఎక్కుతున్నారు. భువనగిరి పట్టణం క్రిందికి ఉన్న రహదారి

గుండా వెళ్లేందుకు PUP గాని, VUP గాని పెట్టలేదు. ఆ ప్రాంతంలో రెండు,మూడు సంవత్సరాలలో పది, పదిహేను ప్రమాదాలు జరిగాయి. వేలకోట్ల రూపాయలు ఖర్చుపెట్టి మనం హైవే కన్‌స్ట్రక్షన్స్‌లో చిన్న చిన్న తప్పులు చేయడం వల్ల ఎంతోమంది చనిపోయారు. వారి కుటుంబాలు ఈరోజు రోడ్డున పడ్డాయి. కాబట్టి సేఫ్టీగా రోడ్ల కన్‌స్ట్రక్షన్ చేయడం చాలా అవసరం.

అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం రోడ్డుమీద స్పీడ్‌గా వెళ్లే వారి మీద తగిన చర్యలు తీసుకున్నది. కానీ కఠినమైన చట్టాలు తీసుకొచ్చినట్లయితే బాగుంటుంది. ఒకప్పుడు రోడ్లు మనకు మంచిగా ఉండేవి కావు. ఈరోజు ప్రపంచంలో ఉన్న అన్ని రకాల వాహనాలు మన హైదరాబాద్‌లో ఉన్నాయి. హైస్పీడ్ బస్సులు, హైస్పీడ్ కార్లు, హైస్పీడ్ ట్రక్కులు ఇవన్నీ అందుబాటులో ఉన్నాయి. వాటి స్పీడ్‌ను కంట్రోల్ చేయకపోవడం వల్ల ఔటర్ రింగ్ రోడ్డు మాత్రమే కాదు జాతీయ రహదారిలో కూడా చాలామంది అదుపు తప్పి ప్రమాదాలకు గురవుతున్నారు. దీనిమీద అవసరమైతే చట్టాన్ని మార్చి, ప్రతి 50 కిలోమీటర్లకు ఒక పోలీస్ ఎస్కార్ట్‌ను ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ఎక్కడైనా ప్రమాదం జరిగితే గోల్డెన్ అవర్‌లోనే ఆసుపత్రికి చేర్చినట్లయితే వారి ప్రాణాలు కాపాడగలిగిన వారమవుతాం. కాబట్టి అలాంటి ఆలోచన చేయాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బలసాని లక్ష్మీ నారాయణ : అధ్యక్షా, ఈరోజు జాతీయ రహదారి మీద మాట్లాడే అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రాజకీయాలకు అతీతంగా, రాష్ట్రంలో ఉన్నటువంటి రోడ్లను గత పాలకులు పరిపాలించినప్పుడు ఏ విధంగా నిర్లక్ష్యం చేశారనేది ముఖ్యమంత్రి గారు గుర్తించడం జరిగింది. పంచాయితీరాజ్‌లో గాని, ఆర్అండ్‌బిలో గాని ఉన్నటువంటి అన్ని రోడ్లను రెన్యువల్ చేసిన ఘనత తెలంగాణ రాష్ట్రానికి దక్కిందని మీ ద్వారా వారికి తెలియజేస్తున్నాను. ఇది ఎప్పుడూ, ఎక్కడా చరిత్రలో జరగలేదు. వారి రోడ్డు వారు వేసుకోవచ్చు, ముఖ్యమంత్రిగారి రోడ్డు ముఖ్యమంత్రి గారు వేసుకోవచ్చు......

(అంతరాయం)

పంచాయితీరాజ్‌లో గాని, ఆర్అండ్‌బిలో గాని10,000 కిలోమీటర్ల వరకు ఉన్న ప్రతి రోడ్డును రెన్యువల్ చేసిన ప్రభుత్వం ఇది.

(అంతరాయం)

వారు చెబుతుంటే మేము విన్నాము? మేము చెబుతుంటే వారు వినరా అధ్యక్షా?

మిస్టర్ ఛైర్మన్ : ఎల్ఓపిగారు మాట్లాడాలని అనుకున్నప్పుడు రాజగోపాల్‌రెడ్డి గారు, మీరు కూర్చోవాలి. ఎల్ఓపి గారిని గౌరవించరు, సభను గౌరవించరు ఏంటిది?

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, హైవే గురించి, ఫోర్ లేన్ల నిర్మాణం గురించి, సిక్స్ లేన్ల నిర్మాణం గురించి మా సభ్యుడు సూచనలు ఇచ్చారు. బలసాని లక్ష్మీ నారాయణ గారు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో లేరు. టిడిపిలో ఉన్నారు. టిడిపి నుండి మొన్న మొన్ననే పార్టీలో నుంచి జంప్ చేసి టిఆర్ఎస్ ప్రభుత్వంలోకి వచ్చారు. అలాంటి పార్టీలు మార్చేవారు మాకు సలహాలు ఇస్తే ఎలా అధ్యక్షా? నేను చెప్పేది ఏమిటంటే, వారిని సబ్జెక్టు గురించి చెప్పమనండి. కేంద్రప్రభుత్వం ఇంత పెద్దఎత్తున నిధులు మంజూరు చేసింది. అందుకు మేము అభినందిస్తున్నాం. కాదని అనలేదు. 2,800 కిలోమీటర్ల వరకు కొత్తగా రోడ్లను ఏర్పాటు చేశామని చెప్పారు. దాంట్లో మా పాత్ర కూడా ఉంది.

మిస్టర్ ఛైర్మన్ : ఒక్క నిమిషం ఎల్ఓపి గారు. నేను చెప్పేది ఏమిటంటే, అవతలి సభ్యులకు పది నిమిషాల ఇచ్చినప్పుడు ఏది మాట్లాడిన కూడా ఆన్ రికార్డు అవుతుంది. వారు ఏమైనా మాట్లాడుకోని. మీరు వినండి.

శ్రీ బలసాని లక్ష్మీ నారాయణ : అధ్యక్షా, ఎల్ఓపి గారు చెప్పినట్లు, గతంలో నేను టిడిపి నుండి టిఆర్ఎస్ ప్రభుత్వంలోకి వచ్చిన మాట వాస్తవం. మళ్లీ టిఆర్ఎస్‌లోకి వచ్చిన తరువాత శాసనమండలిలో ప్రజల ద్వారా ఎన్నికై వచ్చాను. వారు శ్రీమతి సోనియాగాంధీగారి గురించి, శ్రీ రాజీవ్‌గాంధీ గారి గురించి ప్రతిసారి మీటింగ్‌లో మాట్లాడవచ్చు. ఈ ప్రభుత్వం 10,000 కిలోమీటర్ల వరకు ఉన్న ప్రతి రోడ్డును రెన్యువల్ చేశామని మాత్రమే చెప్పాను అధ్యక్షా.

హైదరాబాద్ నుండి విజయవాడ పోయే రోడ్డు ఫోర్ లేన్లు, సిక్స్ లేన్లతో నిర్మాణం జరిగినప్పుడు ఆయన పార్లమెంటు సభ్యుడిగా ఉన్నారు. వాళ్ల ప్రభుత్వం అధికారంలో ఉంది. ఆరోజు నేను దీని గురించి మాట్లాడలేదు. అప్పుడు ఫుట్‌పాత్‌ల గురించి ఎందుకు మాట్లాడలేదు? రోడ్ల సమస్య గురించి ఎందుకు మాట్లాడలేదు? ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారని ఆరోజు ఆయనకు తెలియ లేదా అధ్యక్షా? మేము అధికారంలో ఉన్నప్పుడు ఒక తీరుగా మాట్లాడుతున్నారు. వారు అధికారంలో ఉన్నప్పుడు ఈ రోడ్ల సమస్య గురించి ఎందుకు పట్టించుకోలేదని మీ ద్వారా వారిని అడుగుతున్నాను.

అధ్యక్షా, భారతదేశంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి మనకున్న జాతీయ రహదారి సగటున 2.20 కిలోమీటర్లు మాత్రమే. ఇవ్వాళ రెండున్నర సంవత్సరాల పరిపాలనలో మన ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా ఆ శాఖకు అనుభవమున్న మంత్రి గారి సహకారంతో కేంద్రప్రభుత్వంలో ఉన్నటువంటి ప్రధానమంత్రి గారిని, కేంద్ర రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ గారిని, హోం మినిస్టర్ గారిని కలిసి ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి పరిస్థితిని వివరించి సుమారు 2,872 కిలోమీటర్ల కొత్త జాతీయ రహదారులను నిర్మించడం జరిగింది.

గత ఏడు దశాబ్దాల చరిత్రలో తెలంగాణలో నిర్మించిన జాతీయ రహదారి కేవలం 2,527 కిలోమీటర్లు ఉండేది. మన రాష్ట్రంలో జాతీయ రహదారుల పొడవు 5,399 కిలోమీటర్లకు పెరిగిందని సభకు సగర్వంగా తెలియజేస్తున్నాను. ఈరోజు జాతీయ రహదారుల సగటు 3.81 కిలోమీటర్లు. తెలంగాణ రాష్ట్రంలో అది 4.70 కిలోమీటర్లు. అంటే ప్రభుత్వ కృషివల్ల తెలంగాణలో జాతీయ రహదారుల సగటు జాతీయ సగటును మించిపోయింది.

ఈరోజు రాష్ట్రంలో ఉన్న అతి ప్రధానమైన 20 రోడ్లను తీసుకొని ఇంతకుముందు నేను చెప్పినట్లు 2,872 కిలోమీటర్ల రహదారులను జాతీయ రహదారులుగా చేయడం జరిగింది. ఎన్‌హెచ్ఏఐ పరిధిలో చేపట్టే మరో ఐదు హైవేలను ఫోర్ లేన్లతో నిర్మించడానికి 8వేల కోట్ల రూపాయలను ఇస్తున్నామని కేంద్రమంత్రి శ్రీ నితిన్ గడ్కరీ ఇటీవల హైదరాబాద్‌కు వచ్చినప్పుడు ఒక మీటింగ్‌లో ప్రకటించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో తీసుకున్న 20 రోడ్లు పూర్తయితే గ్రామాలకు వెళ్లే లింకు రోడ్లు తప్ప నూటికి నూరు శాతం జాతీయ రహదారులుగా మారే పరిస్థితి ఉంటుంది. ఇటువంటి మంచి కార్యక్రమాన్ని తీసుకున్న ముఖ్యమంత్రిగారికి ముఖ్యంగా మంత్రిగారికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నాను.

**12.40 ము.** ఆనాడు కాంగ్రెస్ కాలంలో రాజీవ్ రహదారిని నిర్మించారు దానికి 90 వంకరలు ఉన్నాయి. అనేక సందర్భాలలో మేము డిమాండ్ చేసి హౌజ్ కమిటీ వేయించాము. మన తెలంగాణ ముఖ్యమంత్రిగారు ముందుగా జాతీయ రహదారుల మీద శ్రద్ధ పెట్టి మంచి రహదారులు ఉండాలన్నారు. ఇల్లు చూసి ఇల్లాలిని చూడాలని పెద్దలన్నారు. అదే విధంగా మా రహదారులు చూసిన తరువాత మా రాష్ట్రాన్ని చూడాలని ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు.

కర్ణాటక నుండి తెలంగాణకు, ఆంధ్ర నుండి తెలంగాణకు, మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ నుండి తెలంగాణకు రావడానికి ఉన్న రహదారులను చూస్తే తెలంగాణ ప్రభుత్వ కృషి కనపడుతుంది. అదే విధంగా దూరదృష్టితో ముఖ్యమంత్రిగారు భద్రాచలం, సారపాక, ఏటూరి నాగారం, కాళేశ్వరం, కౌతాలా, సిరిపూర్ 390 కిలోమీటర్ల రహదారిని గోదావరి నది వెంబడి అభివృద్ధి చేయడానికి ప్రభుత్వాన్ని ఒప్పించిన మంత్రిగారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

ఆనాడు వాజ్‌పేయ్‌గారి ప్రభుత్వంలోనే ఈ రాష్ట్రాలలో 4 లైన్ల జాతీయ రహదారులు వచ్చాయి. మరలా ఈనాడు మోదీ ప్రభుత్వంలోనే అభివృద్ధి జరుగుతుందని తెలియజేస్తున్నాను. గత ప్రభుత్వాల పరిపాలనలో ఎన్ని జాతీయ రహదారులు వచ్చాయి? చెప్పడానికి ఒకటి కూడా లేదు. వెంకటాపురం, వాజేడు నుండి ఉన్నటువంటి 24 కిలోమీటర్ల నిర్మాణానికి రోడ్లు మరియు భవనాల శాఖకి ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. పంచాయితీ రాజ్ నుండి ఉన్న రోడ్డు ముఖ్యమైన రోడ్డు కాబట్టి దానిని తీసుకోవాలని కోరుతున్నాను. తల్లాడ నుండి కొత్తగూడెం వరకు గల రోడ్డును డబుల్ రోడ్డుగా చేయాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి: పదే పదే గతంలో ఉన్నప్పుడు ఏంచేసావు అని అడుగుతున్నారు. కానీ నేను ఎం.పీగా ఉన్నప్పుడు హైవే డెవలప్‌మెంట్‌తోపాటు, తెలంగాణ ఎం.పీగా తెలంగాణ రాష్ట్రం కోసం ఏం చేసానో తెలంగాణ ప్రజలందరికీ తెలుసు. నేను ప్రత్యేకంగా చెప్పుకోవలసిన అవసరం లేదు.

శ్రీ ఎన్. రామచంద్రరావు: అధ్యక్షా, ఈ లఘు చర్చలో పాల్గొనడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణం ఏదైతే జరుగుతోందో అది భారతదేశ ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుందని అందరూ భావిస్తున్నారు. ప్రెసిడెంట్ నిక్సన్ అమెరికా రోడ్లను గురించి మాట్లాడుతూ American Roads are good not because America is Rich, America is Rich because American Roads are good అన్నారు. ఈ రోజు అదే మాటను కేంద్ర మంత్రిగారు నితిన్ గడ్కరీ యొక్క కార్యాలయంలోకి వెళ్లినప్పుడు మనకు ఆ కొటేషన్ రాసి ఉంటుంది. అది వాస్తవం కూడా. అటల్ బిహారి వాజ్‌పేయ్‌గారు ప్రధాని అయిన తరువాత దాదాపు రూ.60,000 కోట్లను గ్రామీణ సడక్ యోజన నేషనల్ హైవేస్‌కు కేటాయించడం జరిగింది.

వాజ్‌పేయిగారి కాలంలో రోడ్ల నిర్మాణం కావడం, ఆ రోడ్ల ద్వారా భారతదేశంలో ఉన్నటువంటి ట్రాన్స్‌పోర్టు సిస్టం, రవాణాలో వేగం పెరిగి అనేకమైన ఆర్థిక లాభాలను చవిచూడడం జరిగింది. అంతేకాకుండా వారు కారులో వేగంగా వెళుతూ టీ తాగినా మీద పడకుండా ఉండేట్లు

జాతీయ రహదారులు ఉండాలని గతంలో అన్నారు. ఈ దేశంలో ఇటువంటి జాతీయ రహదారుల నిర్మాణం కావటం అనేది మౌలిక సదుపాయాల అభివృద్ధితో మన తెలంగాణ రాష్ట్రం కూడా అదే రీతిలో అభివృద్ధి చెందాలన్నది ప్రధానాంశం.

రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం దగ్గరకి వెళ్లి పదే పదే కోరినందుకు, కేంద్ర ప్రభుత్వం స్పందించి ఏవిధంగా కావాలంటే ఆవిధంగా జాతీయ రహదారుల నిర్మాణాన్ని సహకరిస్తున్నందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. నితిన్ గడ్కరీ యొక్క విభాగం కాబట్టి ఒక విషయం చెప్పవలసి ఉంది. వారు మహారాష్ట్రలో రాష్ట్రరోడ్లు భవనాల శాఖా మంత్రిగా పనిచేస్తున్నప్పుడు, పుణే, ముంబై హైవే ఎక్స్‌ప్రెస్ నిర్మాణాన్ని వారు రికార్డ్ పీరియడ్‌లో చేసి ప్రజలకు అందజేయడం జరిగింది. అటువంటి ఘనత కలిగిన వారు నితిన్ గడ్కరీ గారు. గతంలో తెలంగాణ పార్టీ నాయకులు కిషన్ రెడ్డిగారు, లక్ష్మణ్‌గారు, దత్తాత్రేయగారు, మేమందరం కలిసినప్పుడు తెలంగాణ గురించి వారితో మాట్లాడినప్పుడు, వారు మ్యాప్ తీసుకొని వచ్చి నేషనల్ హైవేస్‌ని తప్పకుండా పెంచి, అనేకమైనటువంటి నగరాలకు కలుపుతామన్నారు. మొదట శాంక్షన్ చేసినటువంటి జడ్చర్ల, మరికల్ రోడ్లు ప్రారంభించడానికి మంత్రిగారు వచ్చారు.

అదేవిధంగా శ్రీశైలం రహదారిని నాలుగు లైన్లు చేయాలని స్థానికంగా డిమాండ్ జరుగుతూ ఉంది. ఆ రహదారి వాస్తవానికి చాలా రద్దీగా ఉంటుంది. ఆ విషయంలో రాష్ట్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో ఆలోచించి హైదరాబాదు నుండి శ్రీశైలం వెళ్లే రహదారిని మూడు లైన్లుగా ఉన్న రహదారిని డివైడర్‌తో కలిపి నాలుగు లైన్లు చేస్తే బాగుంటుంది. ఈ విషయాన్ని గురించి కూడా రాష్ట్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో చర్చిస్తే బాగుంటుందని నేను మనవిచేస్తున్నాను. ఈ రోడ్ల నిర్మాణంతో పాటు జాతీయ రహదారుల ప్రక్కన ఉండే అనేక ప్రాంతాలు ఇండస్ట్రీస్, హోటళ్ల నిర్మాణాలు జరిగి ఉపాధి అవకాశాలు కలుగుతాయి. ఎన్ని కిలోమీటర్ల దూరం రోడ్డు వేస్తామో, అన్ని కిలోమీటర్లు ఆర్థికంగా అభివృద్ధి చెందే అవకాశాలు ఉంటాయి. అక్కడ ఉండే స్థానిక యువకులకు ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

డ్రైపోర్ట్స్‌ని జాతీయ రహదారులతో కనెక్ట్ చేస్తే డ్రైపోర్ట్స్ నిర్మాణం జరుగుతుందని మున్సిపల్ మంత్రి కెటీఆర్ గారు చెప్పటం జరిగింది. డ్రైపోర్ట్స్ కనెక్టివిటీ జాతీయ రహదారులను ఖచ్చితంగా ఎకనామిక్ యాక్టివిటీగా మారుతుంది. హైవేస్‌కి సంబంధించిన గోదావరి నావిగేషన్ కూడా సర్ఫేస్ ట్రాన్స్‌పోర్ట్‌తో పాటు వాటర్ ట్రాన్స్‌పోర్ట్ కూడా అందులో భాగం కాబట్టి దానిని కూడా అభివృద్ధి చేస్తే బాగుంటుంది. నావిగేషన్ తెలంగాణ రాష్ట్రంలో చాలా అద్భుతమైనటువంటి అనుభూతి ప్రజలకు ఉంది. నావిగేషన్ ద్వారా హైవేస్‌కి లింక్ చేయడానికి ప్రయత్నిస్తే బాగుంటుంది.

నితిన్ గడ్కరీ గారితో మాట్లాడితే తెలంగాణకు రూ. 43,000 కోట్ల ప్రాజెక్టులు ఇస్తామని చెప్పటం జరిగింది. యాక్సిడెంట్‌లు కూడా చాలా జరుగుతున్నాయి. ఏలాగైతే హైవే పోలీస్ ఉందో, హైవే అంబులెన్స్ స్టాండ్‌బైలో పెట్టి, జాతీయ రహదారులు ప్రక్కన కొన్ని ఆసుపత్రుల నిర్మాణం రాష్ట్ర ప్రభుత్వం చేపడితే బాగుంటుంది. చాలామంది అమాయకులు యాక్సిడెంట్ ద్వారా చనిపోతున్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆర్డర్ ఏదైతే ఉందో, హైవేస్ ప్రక్కన లిక్కర్ షాపులను తీసివేయాలని, దీనిపైన రాష్ట్రప్రభుత్వం తప్పనిసరిగా యాక్ట్ చేయవలసి ఉన్నది. తద్వారా యాక్సిడెంట్‌లు తగ్గే అవకాశాలు ఉంటాయి.

గతంలో అనేక సార్లు రాష్ట్రమంత్రి గాని, తెలంగాణ పార్టీ నాయకులు కాని కేంద్రం మాకు ఏం ఇచ్చిందని అనేవారు. కేంద్రప్రభుత్వం ఇచ్చిన నిధులతో రహదారులు పెరుగుతూ ఉన్నాయి. రాష్ట్ర ప్రగతికి తెలంగాణ మిత్రుడు సుధాకర్ రెడ్డి గారు కూడా తెలంగాణ సోనియ గాంధీ ఇచ్చిందని, సుష్మ స్వరాజ్‌గారి పాత్ర, కేసీఆర్ గారి పాత్ర ఉండడం వల్ల తెలంగాణ వచ్చింది. కాబట్టి తెలంగాణను ముందుకు తీసుకోపోవాలి. మన గ్రోత్‌ని కూడా అభివృద్ధి చేయవలసినటువంటి అవసరం ఉందని తెలియజేస్తు నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

جناب سید امین الحسن جعفری (Janab Syed Aminul Hasan Jafri): صاحب! R&B Minister صاحب جو detailed statement دے ہیں، National Highways کے نئے پراجیکٹس جو آئے ہیں، یہ تلنگانہ بننے کے بعد، اس کو ہم welcome کرتے ہیں، اور سی ایم صاحب اور ریاستی حکومت کی جانب سے جو کوشش کی گئی ہے، ہم اس کو بھی welcome کرتے ہیں۔ جہاں تک existing National Highways کا سوال ہے، ان کا maintenance ٹھیک سے ہو رہا ہے، لیکن اور بھی ٹھیک سے maintenance کرنے کی ضرورت ہے۔ اور جیسا کہ دوسرے ممبروں نے بتایا ہے، roads safety کا مسئلہ National Highways پر بہت زیادہ crucial ہے، اور پہلے جب united Andhra Pradesh تھا، اس وقت ایک Road Safety Authority رہتی تھی، اور وہ اتھارٹی Additional DGP کے تحت function کرتی تھی، اور وہ جو suggest measures کرتے تھے کہ کس طریقہ سے National Highways, State Highways and other roads, اس کے اوپر road safety کیا ensure کریں اور road safety works جب بھی national highways کا maintenance ہوتا ہے، یا construction ہوتا

ہے، تو اس کے لئے کیا road safety measures لینا ہے، وہ suggest کرتے تھے۔ تو میں یہ سمجھتا ہوں کہ تلنگانہ بننے کے بعد وہ State Road Safety Authority کو constitute نہیں کیا گیا ہے، تو اس کو constitute کرنے کی ضرورت ہے۔ اور یہاں پر ابھی منسٹر صاحب نے بتایا ہے کہ Outer Ring Road کو بھی 20 national highways کے تحت شامل کیا گیا ہے۔ تو outer ring road بہت زیادہ accident prone ہوتی جارہی ہے اور اس کی وجہ یہ ہے کہ اس میں speed control کچھ نہیں ہو رہا ہے۔ Speed control نہ رہنے سے، اور وہاں پر racing کے لئے جو لوگ گاڑیاں لاتے ہیں، تو outer ring road پر جو racing کرتے ہیں، اس کو روکنا چاہئے۔ منسٹر صاحب regional ring road کی بھی بات کئے ہیں۔ تو وہ کتنے کلومیٹرس کی بنائیں گے؟ اور کون کون سی جگہیں اس میں cover ہوں گی؟ اور اس کا cost کیا رہے گا؟ اور اس کا time schedule کیا رہے گا اس کو مکمل کرنے کے لئے؟ اس کے ساتھ ساتھ یہ بھی ہے کہ حیدرآباد اور GHMC علاقوں سے National Highways گزرتے ہیں، اور اس میں یہ ہوتا تھا کہ National Highways کا maintenance آر اینڈ بی ڈپارٹمنٹ کے ذریعہ ہوتا تھا۔ تو حال ہی میں ایک فیصلہ لیا گیا کہ National Highways کے جو stretches جی ایچ ایم سی علاقوں سے گزرتے ہیں، ان کو GHMC کو دے دیا جائے گا۔ تو اس میں یہ ہے کہ آج GHMC کو جو دیتے ہیں تو اس کے جو بھی فنڈس maintenance کے لئے رہتے، وہ بھی آپ کو GHMC کو transfer کرنا چاہئے۔ شکریہ۔

శ్రీ పూల రవీందర్: అధ్యక్షా, గతంలో తెలంగాణ, జాతీయ రహదారుల విషయంలో చాలా అన్యాయానికి గురి కాబడ్డది. 7 శతాబ్దాల కాలంలో దాదాపు 2527 కిలోమీటర్ల రహదారులు మాత్రమే తెలంగాణాలో ఉన్నాయి. అప్పుడు జాతీయ సగటు 2.80 కిలో మీటర్లు ఉంటే, తెలంగాణలో సగటు 2.20 కిలో మీటర్లు. ఆంధ్రప్రాంతంలో సగటు 3.15 కిలో మీటర్లు. తెలంగాణ రాష్ట్రం జాతీయ రహదారుల విషయంలో చాలా వెనుకబడి ఉందని పలుమార్లు ముఖ్యమంత్రిగారు ప్రధానమంత్రిగారిని, జాతీయ రహదారుల మంత్రిగారు అయినటువంటి నితిన్ గడ్కరీగారిని కలిసి నివేదికలను సమర్పించారు. తరువాత తెలంగాణ రాష్ట్రం వచ్చిన రెండున్నర సంవత్సరాలలో 2872 కిలోమీటర్ల రహదారుల నిర్మాణం జరిగింది. ఈ నిర్మాణం జరిగిన తరువాత జాతీయ సగటు చూస్తే 3.81 కిలో మీటర్లు. తెలంగాణ సగటు 4.70 కిలో మీటర్లు.

మేము జిల్లాలలో పర్యటిస్తుంటే అన్ని చోట్ల రోడ్ల వెడల్పు నిర్మాణం జరుగుతుంటే ప్రజలు అంతా ఆశ్చర్యపడుతున్నారు. సంగారెడ్డి, నాందేడ్ రూ.2500 కోట్లు కేటాయిస్తే, సూర్యాపేట, ఖమ్మంకు రూ.1000 కోట్లు, వరంగల్, కరీంనగర్ రూ.2,300 కోట్లు, మంచిర్యాల చంద్రాపూర్ రోడ్డుకు రూ.1,500 కోట్లు , కోదాడ, ఖమ్మం రూ.700 కోట్లను కేటాయించారు. మొత్తం దాదాపు రూ.8000 కోట్లను కేంద్రప్రభుత్వం నుండి నిధులు తీసుకురావడానికి ముఖ్యమంత్రిగారు ఎంతో పట్టుదలతో వీటిని తీసుకురావడం జరిగింది.

1.00 మ.

మనసుంటే మార్గం ఉంటుందనడానికి చెప్పడానికి ఇది నిదర్శనం. ఈ అభివృద్ధి అంతా ముఖ్యమంత్రిగారి పట్టుదల వల్లనే సాధ్యమయింది. ఆనాడు తెలంగాణలో రోడ్లు వద్దు, చదువులు వద్దు, నిధులు వద్దు, నీళ్లు వద్దు మరియు కరెంటు వద్దు అంటూ అనేక రకాలుగా అన్యాయానికి గురిచేశారు. ఈ రోజు ముఖ్యమంత్రిగారు ఎంతో పట్టుదలతో పనిచేస్తున్నారనడానికి ఇదే నిదర్శనం. రూ.2690 కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులను కేంద్ర ప్రభుత్వం నుండి సాధించి తీసుకువచ్చారు. రోడ్ల విషయానికి వస్తే మేము జిల్లాలకు వెళ్లినప్పుడు అక్కడ జరుగుతున్న రోడ్ల అభివృద్ధి పనులను చూసి ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఆనందపడుతున్నారు. ఎక్కడికి వెళ్లినా రోడ్లను వెడల్పు చేసే పనులు వేగంగా జరుగుతున్నాయి. ఆ విధంగా నేషనల్ హైవేలను పెంచుకోవడంలో కూడా మన ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని చెప్పడానికి నిదర్శనం సంగారెడ్డి-నాందేడ్ రహదారి కొరకు రూ.2500 కోట్లు మంజూరైనాయి. సూర్యాపేట- ఖమ్మం రోడ్డు కొరకు రూ.1,000 కోట్లు, జగిత్యాల- వరంగల్ రోడ్డుకు రూ.2,300 కోట్లు, మంచిర్యాల- చంద్రాపూర్ రోడ్డుకి రూ.1,500 కోట్లు, కోదాడ-ఖమ్మం రూ.700 కోట్లు, ఈ విధంగా సుమారు ఒక రూ.8,000 కోట్లను కేంద్ర ప్రభుత్వం నుండి తీసుకురావడానికి గౌరవ మంత్రిగారు మరియు గౌరవ ముఖ్యమంత్రిగారు ఎంత పట్టుదలతో కృషి చేస్తే ఇది సాధ్యమవుతుంది.

దీనితోపాటు గతంలో అటవీ ప్రాంతంలో రోడ్ల నిర్మాణం గురించి ఏ నాడూ పట్టించుకున్న దాఖలాలు లేవు. మరి ఈ రోజు దాదాపు రూ.1590 కోట్ల విలువైన జాతీయ రహదారులను మెరుగు పరచుకోవడం కొరకు ప్రతిపాదనలు పంపడం జరిగింది. అలాగే గోదావరి నదిపై సారపాక నుండి కొత్తగూడెం నుండి కాళేశ్వరం వరకు ఉన్న అటవీ ప్రాంతం మీదుగా రోడ్ల మరమ్మత్తు కొరకు నిధులు కేటాయించారు. అలాగే ఆసిఫాబాద్ జిల్లాలో కౌతాల వరకు రోడ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగింది. మన ప్రభుత్వం పట్టుదలతో ఉండడం వలన రెండు సంవత్సరాల కాలంలోనే ఇన్ని రోడ్లను మనం సాధించుకోగలిగాము. అదే విధంగా రాష్ట్ర రహదారుల కొరకు రూ.1,090 కోట్లను Central Road Fund నుండి మనం శాంక్షన్ చేయించుకోవడం జరిగింది. తెలంగాణను అభివృద్ధి చేసుకోవాలనే ఆలోచనతో ఇది జరుగుతున్నది.

అలాగే విజయవాడ నేషనల్ హైవే మీద చిట్యాల–చౌటుప్పల్ ప్రాంతంలో ఫ్లై ఓవర్స్‌ను ఖచ్చితంగా ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. అలాగే మేడ్చల్‌కు వెళ్లే దారిలో కొంపల్లి–సుచిత్ర ప్రాంతంలో ఫ్లై ఓవర్‌ను ఏర్పాటు చేయవలసి ఉంది. ఆ విధంగా చేసినట్లయితే రోడ్డు ప్రమాదాలను చాలావరకు నివారించవచ్చు. అలాగే ఎల్.బి. నగర్ దగ్గర కూడా ఒక ఫ్లై ఓవర్ అవసరముంది. నాకు ఇంత మంచి అవకాశం కల్పించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కొంపల్లి యాదవరెడ్డి: (శాసనసభ నియోజకవర్గం) అధ్యక్షా, మన ప్రభుత్వం చేపట్టిన ఈ రహదారుల చర్చ గురించి వారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. కంది నుంచి షాద్‌నగర్ వరకు రహదారి పనులు దాదాపు 65 శాతం వరకు పూర్తయినాయి. కాని చేవెళ్ల అనేది చాలా ముఖ్యమైన ప్రాంతం. అక్కడ బైపాస్ లేకుండా ప్రతిపాదించారు. అక్కడ ఉన్నదే అరవై ఫీట్ల రహదారి. జాతీయ రహదారికి కనీసం ముప్పై మీటర్లయినా ఉండాలి. బీజాపూర్ హైవేలో చేవెళ్ల– మొయినాబాద్– మన్నెగుడా మార్గంలో కూడా బైపాస్ లేకుండా ప్రతిపాదన చేశారు. చేవెళ్ల రహదారిలో రెండు జంక్షన్లు కలుస్తాయి కాబట్టి ఒక మల్టీలెవెల్ ఫ్లై ఓవర్ ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ఖర్చు దీనికంటే తక్కువవుతుంది కాబట్టి, మంత్రిగారు దీనిపట్ల శ్రద్ధ చూపుతారని ఆశిస్తున్నాను.

## CLARIFICATION BY THE HON'BLE MINISTER FOR ROADS & BUILDINGS

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు: అధ్యక్షా చర్చలో పాల్గొన్నటువంటి గౌరవ సభ్యులు అందరూ కూడా రాష్ట్రాన్ని, కేంద్రాన్ని అభినందించారు. ఎందుకంటే గత అరవై, డెబ్బై సంవత్సరాలుగా జరిగినటువంటి అన్యాయాన్ని రెండున్నర సంవత్సరాల కాలంలో ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో కూడా అదే విధమైన సంకల్పంతో ఉన్నారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. అందుకు ధన్యవాదాలు.

రాజగోపాల్‌రెడ్డిగారు చిట్యాల దగ్గర ఫ్లై ఓవర్ గురించి అడగారు. అక్కడ పనులు జరుగుతున్నప్పుడే ఫ్లై ఓవర్ నిర్మాణానికి శాంక్షన్ కూడా లభించింది. అనేక రాజకీయ కారణాలు కావచ్చు, ప్రజాప్రతినిధుల ఒత్తిడి కావచ్చు, వారు చేసిన విజ్ఞప్తి మేరకే దానిని తీసివేశాము. DPRలో ఉన్నదానినే తీసివేయడం జరిగింది. జరుగుతున్నటువంటి రోడ్డు ప్రమాదాలను దృష్టిలో పెట్టుకుని మేము ప్రపోజ్ చేసాము. తప్పకుండా ఆ కార్యక్రమాన్ని ఈ ప్రభుత్వం తీసుకుంటుందని తెలియజేస్తున్నాను.

అదేవిధంగా భువనగిరి–చౌటుప్పల్–నాగారం గురించి కూడా వారు చెప్పారు. దానికి కూడా డిపిఆర్ తయారవుతున్నది. ముఖ్యమంత్రిగారు రేపటి హైదరాబాద్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని, జరుగుతున్న అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని 390 కి.మీ. రీజినల్ రింగ్ రోడ్డు కావాలని స్వయంగా కేంద్ర రహదారుల మంత్రిగారికి దాని అవసరాన్ని చెప్పి, శాంక్షన్ తీసుకురావడం జరిగింది. పట్టణానికి 50 కి.మీ. దూరంలో ఉండే విధంగా నిర్మాణం చెయ్యాలని అనుకున్నాము. 20 కి.మీ. దూరంలో ఔటర్ రింగ్ రోడ్డు ఉంది కాబట్టి, దాని తరువాత ఒక ముప్పై కిలోమీటర్ల దూరంలో వస్తే, రేపు భవిష్యత్తు అవసరాలకు బాగుంటుందని చెప్పి, దాన్ని ప్రపోజ్ చేశాము.

అదే విధంగా హైదరాబాద్ నుండి బెంగుళూరు వెళ్లే రోడ్డుగాని, వరంగల్ రోడ్డుగాని, విజయవాడ మరియు బాంబే రోడ్లకు మేము సిక్స్‌లేన్ రోడ్లు అడిగాము. మల్టీ ఫ్లై ఓవర్స్ అడిగాము. అవి కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. వాటిని మంజూరు చేయించుకోవడానికి ముఖ్యమంత్రిగారు ఇప్పటికే రెండు,మూడుసార్లు కేంద్ర మంత్రిగారితో మాట్లాడారు.

అదే విధంగా గౌరవ సభ్యులు శ్రీ రామచంద్రరావుగారు శ్రీశైలం రోడ్డు గురించి చెప్పారు. మేము నాలుగు లైన్ల రోడ్డు కొరకు అడిగాము. ప్రస్తుతం డబుల్‌లేన్ పనులు జరుగుతున్నందున, అది పూర్తయిన తరువాత పరిశీలిస్తామని చెప్పారు. శ్రీ శైలానికి కూడా నాలుగులైన్ల రోడ్డును మంజూరు చేయడానికి కేంద్రం సిద్ధంగా ఉందని తెలియజేస్తున్నాను. అదే విధంగా రోడ్ సేఫ్టీ గురించి సభ్యులందరికీ ఆవేదన ఉంది. రోజూ జరుగుతున్న ప్రమాదాల్లో విలువైన ప్రాణాలు పోవడాన్ని నివారించడానికి Road Safety Authorityని స్థాపించుకోవడం జరిగింది. ఇందులో పోలీస్, ఆర్ అండ్ బి, హెల్త్, ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ల నుంచి అధికారులు సభ్యులు ఉన్నారు. ఇప్పటికే రెండు సమావేశాలు జరిగాయి. శాశ్వత పరిష్కారం కొరకు కేంద్రం ప్రతిపాదనలు కోరింది. ఎక్కడైతే Black spots ఉన్నాయో, Accident prone Areas ఉన్నాయో వాటిని గుర్తించి, ఒక డిపిఆర్ తయారుచేయమని ముఖ్యమంత్రిగారు ఆదేశించారు. కేంద్రం నుండి నిధులు తీసుకువచ్చి, ఆ black spots అన్నిటినీ రెక్టిఫై చేస్తామని విజ్ఞప్తి చేస్తున్నాను.

అలాగే శ్రీ యాదవరెడ్డిగారు చేవెళ్ల రహదారి గురించి అడిగారు. ఈ పనులను మనం రాష్ట్ర ప్రభుత్వ నిధులతో చేస్తున్నాము. వారు అడిగిన ఫ్లై ఓవర్స్‌గాని, బైపాస్‌లు గాని రీజినల్ రింగ్ రోడ్‌లో కవర్ చేస్తామని వారికి మనవి చేస్తున్నాను.

శ్రీ బలసాని లక్ష్మీనారాయణగారు వాజేడుకి సంబంధించిన రహదారి గురించి అడగారు. దాన్ని కూడా ఆర్ అండ్ బి డిపార్టుమెంట్ ద్వారా అభివృద్ధి చేస్తామని మనవి చేస్తున్నాను. జాతీయ రహదారుల సాధనలో గౌరవ ముఖ్యమంత్రిగారు తీసుకున్నటువంటి ప్రత్యేక శ్రద్ధకి ఈ సభ తరఫున, నా తరఫున వ్యక్తిగతంగా ధన్యవాదాలు తెలుపుకుంటూ, నా హయాంలో ఇన్ని వేల కిలోమీటర్లు తీసుకువచ్చి, తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే అవకాశం కల్పించిన మీ అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ, ఈ కార్యక్రమం అమలులో ముఖ్యంగా భూ సేకరణ ప్రధాన సమస్యగా మారింది. మొన్న కేంద్ర మంత్రి శ్రీ గడ్కరీగారు మీరు భూ సేకరణ నెలలోపు పూర్తిచేస్తే, రెండవ నెలలోనే టెండర్లు పిలుస్తామని హామీ ఇచ్చారు కాబట్టి దయచేసి ప్రజాప్రతినిధులందరూ భూసేకరణ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించవలసిందిగా కోరుతున్నాను. భూ సేకరణ సమస్య వల్లనే కేంద్ర మంత్రి శంకుస్థాపన చేసిన తరువాత కూడా రెండు సంవత్సరాల ఆలస్యం జరిగింది. అందుకనే Land Acquisition 99% పూర్తయితేనే కేంద్రం టెండర్లు పిలిచే అవకాశం ఉంది. భూసేకరణ పూర్తయితేనే కేంద్రం పనులు మొదలుపెడుతుంది కాబట్టి, సభ్యులంతా Land Acquisition Billను సమర్థించమని విజ్ఞప్తి చేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, మనకు ఇన్ని వేల కోట్ల రూపాయల ఫండ్ వచ్చిన నేపథ్యంలో మీ ద్వారా నేను కోరుకునేది క్వాలిటీ కంట్రోల్‌కి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి? సెంట్రల్ టీమ్ పెనుబల్లికి వచ్చినప్పుడు ఆ రికార్డులన్నీ తీసుకుని, పరిశీలించారు. కాబట్టి క్వాలిటీ కంట్రోల్‌తో పాటు, మిషన్ భగీరథ కొరకు పెద్దపెద్ద పైపులు రోడ్డు మీద పెట్టారు. మూడవది బాగా పెరిగిన పెద్దపెద్ద చెట్లను కూడా కొట్టి వేస్తున్నారు. ఏదన్నా లేటెస్ట్ టెక్నాలజీ ఉంటే ఆ చెట్లను రక్షించే విధానం గురించి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. అభివృద్ధి, రోడ్లు రెండూ ముఖ్యమైనవే. కాంట్రాక్టర్లు అవినీతికి పాల్పడే అవకాశం కూడా ఉంది. సెంట్రల్ విజిలెన్సుకి పని పెట్టకుండా, మీరు చేసే పని మీరు సక్రమంగా చెయ్యండి.

శ్రీ టి. భానుప్రసాద రావు: అధ్యక్షా, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. మీ ద్వారా గౌరవ మంత్రిగారిని అభినందిస్తూ, వారిని కోరేది ఏమిటంటే ఈ రాష్ట్రంలో ఎంతో ముఖ్యమైన రోడ్లను PPP విధానంలో ప్రైవేటు వ్యక్తులకు కాంట్రాక్టు ఇవ్వడం జరిగింది. దాని వలన ఈ రోజు ఆ రోడ్లు నేషనల్ హైవే స్టేటస్‌ను పొందలేకపోయాయి. హైదరాబాద్-రామగుండం రోడ్డు ఏదైతే ఉందో అది most eligible road for recognizing as National highway. కాని ఆ రోజు అధికారంలో ఉన్న ప్రభుత్వాలు చేసిన కార్యక్రమాల వల్ల ఈ రోజు ఆ అవకాశం లేకుండా పోయింది. కాబట్టి ఇప్పుడైనా ఆ రహదారిని నేషనల్ హైవేగా మార్చే ప్రయత్నం చేయవలసిందిగా కోరుతున్నాను. మీరు చేయగలుగుతారు, చేస్తారనే విశ్వాసం మాకు ఉంది.

రెండవ అంశం PUP, CUP and VUP. అంటే People under Pass, Cattle under Pass, Vehicles under Pass. అక్కడ కేవలం ఏదో పెట్టుకుంటూ పోదాము అనే ఆలోచనతో పెడుతున్నారు తప్ప, ఎటువంటి సాంకేతికత లేదు. కాబట్టి రాబోయే హైవేల మీదనైనా గ్రౌండ్ రియాల్టీని దృష్టిలో పెట్టుకుని ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు: (శాసనసభ నియోజకవర్గం) ధన్యవాదాలు అధ్యక్షా. ప్రధానంగా వరంగల్ ఎన్.హెచ్.163. మేము ఇక్కడ నుండి ఉప్పల్ చేరడానికి ఎంత సమయం పడుతుందో, అక్కడ నుంచి వరంగల్‌కు అదే సమయంలో చేరుకుంటాము. ట్రాఫిక్ సమస్య చాలా తీవ్రంగా ఉంది. దయచేసి ఈ సమస్యను పరిష్కరించవలసిందిగా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. అదే విధంగా రోడ్లను వెడల్పుచేసే సమయంలో పెద్దపెద్ద చెట్లను కొట్టివేస్తున్నారు. ఆ వృక్షాలను తగువిధంగా ఆలోచన చేసి, వాటిని రక్షించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు: అధ్యక్ష, శ్రీ భానుప్రసాదరావుగారి అధ్యక్షతన రాజీవ్ రహదారికి సంబంధించి ఒక హౌస్ కమిటీని వేసాము. అందులో ఒక అర్థపై లోటుపాట్లను ఎత్తిచూపడం జరిగింది. అధికారులు అంతా సక్రమంగా ఉంది, అంతా బాగుందని, హౌస్ కమిటీ ఎలాంటి లోపాలను ఎత్తిచూపలేదని చెప్పారు. మీరు ఒకసారి ఆ రిపోర్టుని తెప్పించుకుని చూడండి. దాదాపు 60 defects. ఈ హౌస్‌కే తప్పుడు సమాచారం ఇస్తే ఎలా అధ్యక్షా?

మిస్టర్ చైర్మన్: ఈ విషయం గురించి నేను మంత్రిగారితో మాట్లాడతాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. నేను మీ ద్వారా మంత్రిగారిని అడిగేది ఏమిటంటే నగరంలో ట్రాఫిక్ సమస్య చాలా ఎక్కువగా ఉంది. ఇక్కడ నుండి సిద్దిపేటకుగాని, వరంగల్‌కు గాని లేదా కామారెడ్డికి గాని వెళ్లాలంటే చాలా సమయం సిటీలోనే ట్రాఫిక్ జాంలో ఇరుక్కుపోతున్నాము. ఆ మధ్య వార్తాపత్రికల్లో చూసాము ఈ సమస్యను నివారించడానికి ఫ్లై ఓవర్లను ఎక్కువ సంఖ్యలో ఏర్పాటుచేయబోతున్నట్లు.

1.20 ఆ ప్రపోజల్ ఇంకా ఉన్నదా లేదా? అది కేంద్ర ప్రభుత్వానికి
ము. సంబంధం లేదు. అది రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించింది. రాష్ట్ర ప్రభుత్వమే ఆ ఫ్లైఓవర్స్‌ని కడుతుందని అన్నారు. మధ్యలో కంటోన్మెంటు ఏరియా వస్తోంది, దానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వంతో చర్చలు ఎంత వరకు వచ్చాయి, అది కూడా ప్రజలకు చెప్పాలి.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు సుధాకర్‌రెడ్డి గారు మాట్లాడుతూ విజయవాడ వయా భద్రాచలం రహదారికి సంబంధించి అడిగారు. విజిలెన్స్ రిపోర్టు వచ్చింది, అది కూడా కేంద్ర ప్రభుత్వం ద్వారా ఇపిసిలో జరిగే కార్యక్రమం. మేము కూడా కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాం. క్వాలిటీ, కన్సల్టెన్సీ, నిర్మాణ సంస్థలు .. అన్నీ కూడా కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో జరుగుతాయి కాబట్టి మన రాష్ట్ర పరిధి ఎంత వరకుందో అంత వరకు క్వాలిటీ కంట్రోల్ పరిశీలన జరుగుతుంది. భానుప్రసాదరావు గారు రాజీవ్ రహదారి గురించి అడిగారు. ఆనాడు కూడా మేము దీని విషయంలో అపోజ్ చేశాం, దీన్ని పిపిపి క్రింద ఇవ్వవద్దని చెప్పాం, శాసనసభలో గొడవ చేశాం. రోశయ్యగారు క్యాన్సిల్ చేస్తామన్నారు. అద్దంకి-నార్కెట్‌పల్లి రోడ్డు , హైదరాబాదు-రామగుండం రోడ్డు విషయంలో కావాలని చేసిన పొరపాటు అది. దాన్ని రెక్టిఫై చేయాలంటే concessionaire 25ఏళ్ల కాంట్రాక్టులో ఉంది కాబట్టి మళ్లీ కేంద్ర ప్రభుత్వానికి మేము రాశాం, దీన్ని కూడా జాతీయ రహదారి క్రింద తీసుకోమన్నాం. Concessionaire తో మాట్లాడి చేయమని అడిగాము.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: మంత్రిగారు రోశయ్యగారి పేరు తీసుకున్నారు. కావాలని పొరపాటు చేశారని అంటున్నారు. ఆయన గవర్నర్‌గా పని చేశారు, గతంలో ఆయనకి ఈ హౌస్‌లో ఎంత గౌరవం ఉండేదో మనందరికీ తెలుసు.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు: ఆనాటి రికార్డులు తెప్పించుకొని చూడండి. నేను శాసనసభలో మాట్లాడడం జరిగింది. రోశయ్యగారు సమాధానం ఇవ్వడం జరిగింది. నేను అదే ఉటంకించాను తప్ప ఆయనను ఏమీ తప్పుపట్టలేదు. ఆరోజు శాసనసభలో జరిగిన సంఘటన చెబుతున్నాను. క్యాన్సిల్ చేస్తామని చెప్పారు, కానీ తర్వాత అగ్రిమెంటు అయిందని చెప్పాను. అది వాస్తవమా కాదా పరిశీలన చేసుకోండి. దాని వల్ల కలుగుతున్న కష్టాలు ఇవి.

నేను మంత్రి అయిన తెల్లారే ముఖ్యమంత్రిగారు నన్ను పిలిచి ఆ రోడ్డు రెక్టిఫికేషన్ గురించి అడిగారు. దాన్ని ఎస్టిమేషన్ వేశాం, ఎస్టిమేషన్ రూ.700కోట్లకు వచ్చింది. దాన్ని మళ్లీ అదే కాంట్రాక్టర్‌కి ఇవ్వవలసి వస్తోంది. కాబట్టి కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి దాన్ని కూడా జాతీయ రహదారిగా ప్రకటించి దానికి కావలసిన బైపాసులు, ఫ్లైఓవర్లు నిర్మాణం చేయాలన్నదే ఈ ప్రభుత్వం ప్రయత్నం.

వెంకటేశ్వర్లు గారు వరంగల్ రోడ్డు గురించి అడిగారు. చెట్లను ఎంతవరకైతే రీప్లాంట్ చేయగలమో అంతవరకు చేస్తాం. దానికి అవసరమైన మిషన్లను తెప్పించి చేస్తాం. జాతీయ రహదార్ల వ్యవస్థ గానీ, మేము ఆర్ అండ్ బి తరఫున చర్యలు తీసుకుంటాం. అయితే అంత పెద్ద చెట్లు రీప్లాంట్ చేయడానికి అవకాశం లేదు. ఎంత వరకు వీలైతే అంత వరకు రీప్లాంట్ చేయమని అడుగుతాం. నాలుగు లేన్లు, ఆరు లేన్ల రోడ్లు కావాలంటే డబుల్ లేన్‌లో ఉన్న చెట్లను తప్పించడం తప్పదు. ఇటీవల ముఖ్యమంత్రిగారు పూనుకొని 180 కిలోమీటర్లు అటు విజయవాడ రోడ్డు గానీ, బెంగుళూరు రోడ్డు గానీ దగ్గరుండి మొక్కలు పెట్టించారు. ఈరోజు బ్రహ్మాండంగా మూడు, నాలుగు లేన్ల మొక్కలు వస్తున్నాయి. ప్రజాప్రతినిధులు, శాసనసభ్యులు గా మీ మీ నియోజకవర్గాలలో బాధ్యత తీసుకోండి. రోడ్లు వేయాలి, చెట్లు తీయకూడదంటే సాధ్యం కాదు. చెట్లు మధ్యలో పెట్టి రోడ్లు వేయడం సాధ్యం కాదు. ప్రజలు, సభ్యుల మనోభావాలను దృష్టిలో పెట్టుకొని ఈ రహదారుల అభివృద్ధి జరుగుతుందని తెలియజేస్తున్నాను. ఉప్పల్ గానీ, శంషాబాద్ విషయం గురించి డిఫెన్స్ మినిస్టర్‌తో మాట్లాడాము. మంత్రి కెటిఆర్ గారు కూడా వచ్చారు, ముఖ్యమంత్రిగారు కూడా మాట్లాడారు. Alternative land 100 acres అడిగారు. ఇస్తామని రాష్ట్రప్రభుత్వం తరఫున చెప్పాం. కంటోన్మెంటు ఏరియాలో ల్యాండు ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వంతో డిస్కషన్స్ అవుతున్నాయి, త్వరలోనే అది సఫలీకృతం అవుతుందని తెలియజేస్తున్నాను.

## IV. ప్రభుత్వ బిల్లు

### L.A. BILL NO. 26 OF 2016

SRI T. HARISH RAO, MINISTER FOR IRRIGATION & LEGISLATIVE AFFAIRS (DEPUTIZING THE HON'BLE DEPUTY CHIEF MINISTER): Chairman Sir, I beg to move that:

"That the Right to Fair Compensation and Transparency in Land Acquisition, Rehabilitation and Resettlement Act (Telangana Amendment) Bill, 2016 (L.A. Bill No.26 of 2016) (as passed by the Telangana Legislative Assembly)" be considered.

MR. CHAIRMAN: Motion moved. The Hon'ble Minister may explain the salient features of the Bill.

(Then the Bill was mooted for discussions.)

శ్రీ టి. హరీష్‌రావు: అధ్యక్షా, భారత రాజ్యాంగం ఆర్టికల్ 298 ప్రకారంగా రాష్ట్రాలకు భూసేకరణ చేసుకోవడానికి అధికారం ఉంది, ఆ అధికారం మనం కలిగి ఉన్నాం. దానికి అనుగుణంగా ఈరోజు మన రాష్ట్రంలో జీ.ఓ. నెం.123, జీ.ఓ.నెం.190, జీ.ఓ. నెం.191 లను తీసుకొచ్చి, వివిధ ప్రాజెక్టుల కోసం అవసరమైన భూమిని ఇవ్వడానికి ఎవరైతే స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారో వారి నుంచి మన ప్రభుత్వం భూసేకరణ చేయడం జరుగుతూ వచ్చింది. ఈ క్రమంలో ఈ రాష్ట్రంలో ప్రాజెక్టులు పూర్తి కాకుండా, రైతాంగానికి సాగునీరు రావడానికి ఇష్టం లేని కొన్ని రాజకీయ పార్టీలు ప్రజల్లో లేనిపోని అపోహలు, అనుమానాలు కలిగించి, కోర్టులకెళ్లి చట్టపరమైన చిక్కులు క్రియేట్‌చేసి, ప్రాజెక్టులను ఆలస్యం చేసే విధంగా, ప్రాజెక్టుల పురోగతి జరగకుండా ఉండే విధంగా కొంత మంది ప్రయత్నం చేస్తూ రావడం జరిగింది. ఈ క్రమంలో 2013 చట్టం వచ్చిన తర్వాత జాతీయ స్థాయిలో వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ప్రభుత్వాలు, కేంద్రంలో కొత్తగా వచ్చిన నరేంద్రమోది ప్రభుత్వం కూడా ... ఇది అభివృద్ధికి ఆటంకంగా ఉంది, రాష్ట్రంలో డిఫెన్స్ పనులు, నేషనల్ హైవేస్ కానీ, ఇరిగేషన్ ప్రాజెక్టులు కానీ, ప్రభుత్వపరంగా జరగవలసిన రైల్వే పనులు, ఇలాంటి అనేక ముఖ్యమైన కార్యక్రమాలలో అభివృద్ధి కుంటుపడే పరిస్థితి ఉంది, దీంట్లో కొన్ని మార్పులు, చేర్పులు రావాలని అన్నారు. ఇదేదో ప్రైవేటు ఇండస్ట్రీస్‌కి, యస్ఇజడ్ లకు గాకుండా, ప్రభుత్వపరంగా కొన్ని మార్పులు తేవాలని కేంద్ర ప్రభుత్వం భావించింది. దీంట్లో భాగంగా నీతి అయోగ్ సమావేశంలో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఉన్నపుడు ప్రధానమంత్రి వారితో చర్చించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం దానికి కన్విన్స్ అయి, మూడుసార్లు దానికి ఆర్డినెన్స్ తీసుకరావడం జరిగింది. ఆవిధంగా తెచ్చిన తర్వాత అక్కడ ఉండే రాజకీయ సమీకరణాల దృష్ట్యా, రాజ్యసభలో బిల్లు పాస్ కాకపోవడంతో ఆర్డినెన్స్ ల్యాప్స్ అయిపోయింది. నీతి అయోగ్ సమావేశంలో ప్రధానమంత్రి, కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ గారు చాలా స్పష్టంగా ఏమి చెప్పారంటే – ఇది concurrent subject, భూమికి సంబంధించి రాష్ట్రాలకు అధికారం ఉంది, మీరు చట్టం తీసుకొచ్చినట్లయితే రాష్ట్రపతితో అసెంట్ తీసుకొస్తాం, మీరు వేగవంతమైన అభివృద్ధిని సాధించుకోమని చెప్పారు. అదే క్రమంలో Sri Arun Jaitley, the Hon'ble Finance Minister while speaking on Land Acquisition, Rehabilitation and Resettlement Act categorically stated that acquisition of property is in the concurrent list. The Provisions of Article 254 (2) clearly provides that the State Governments can bring in Legislation on concurrent list, subject to the conflicts with the Central Legislation provided the President's accent is given to such Legislation. The States are fully empowered to amend the Land Acquisition, Rehabilitation and Resettlement Act, 2013 and seek President's accent before the amendment is brought. This has been precisely agreed in the meeting convened by NITI Aayog. కేంద్ర ప్రభుత్వం చేసిన చట్టాలకు మీరు అమెండుమెంట్స్ తీసుకురావచ్చనే విషయాన్ని కేంద్ర ఆర్థికశాఖామంత్రి అరుణ్‌జైట్లీగారు నీతి అయోగ్ సమావేశంలో వెల్లడించారు. ఆ క్రమంలో మనం ఈరోజు ఈసవరణలను తెచ్చుకుంటున్నాం. దీని మీద కొంత మంది లేనిపోని అనుమానాలు సృష్టిస్తున్నారు. మనమేదో 2013–భూసేకరణ చట్టాన్ని రద్దు చేస్తున్నామని, భూనిర్వాసితులకు మనం తక్కువ డబ్బు ఇస్తున్నామని, భూ నిర్వాసితులకు ఏదో అన్యాయం జరుగుతోందనే అపోహలు, అనుమానాలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. భూసేకరణలో ఎవరైతే లబ్దిదారులు స్వచ్ఛందంగా ముందుకు వస్తారో ఆ భూమిని తీసుకునే ప్రక్రియను వేగవంతం చేయడానికి తీసుకొచ్చిన చట్టం తప్ప ఇంకొకటి కాదు. ఎవరైనా మేము భూమి ఇవ్వమని నిరాకరించినప్పుడు యథాతథంగా 2013–చట్టం ప్రకారం భూసేకరణ చేసే అవకాశం ఉంది. ఇందులో ఏమీ మార్పులేదు. స్వచ్ఛందంగా భూమి ఇస్తామని ముందుకు వచ్చిన వారి గురించి ప్రతిపక్షాలు ఎందుకు రాద్ధాంతం చేస్తున్నాయో నాకు అర్థం కావడం లేదు. Where is the issue? తన భూమి ప్రభుత్వానికి ఇవ్వడానికి లబ్ధిదారుడు సిద్ధపడ్డాడు. ప్రభుత్వం సిద్ధంగా ఉంది, then where is the issue? మీరెందుకు దాన్ని అపోజ్ చేస్తున్నారు? అంటే మీ ఉద్దేశం చాలా స్పష్టంగా కనబడుతోంది. ఈ రాష్ట్రంలో అభివృద్ధి జరగకూడదు,

ఈ రాష్ట్రంలో ప్రాజెక్టులు పూర్తి కాకూడదు., ఈ రాష్ట్రంలో రైతులకు సాగునీరు రావడం ఇష్టం లేని వాళ్లు మాత్రమే దీన్ని వ్యతిరేకిస్తున్నారని రైతాంగం భావిస్తున్న పరిస్థితి ఉంది.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ ఎం. రంగారెడ్డి నుంచి అంతరాయం)

గుమ్మడికాయల దొంగ ఎవరంటే మీరెందుకు భుజాలు తడుముకుంటున్నారు రంగన్నా?

మిస్టర్ ఛైర్మన్: రంగన్నా, మంత్రిగారు మాట్లాడిన తర్వాత మీ వంతు వచ్చినపుడు మాట్లాడండి.

శ్రీ టి. హరీష్‌రావు: మీ పార్టీ పేరు తీసుకోలేదు, మీ పేరూ తీసుకోలేదు. I have not taken your name nor your party name. ఏ రాజకీయ పార్టీ పేరూ తీసుకోలేదు. రంగారెడ్డిగారి పేరు అంతకుంటె తీసుకోలేదు. కొన్ని రాజకీయ పార్టీలు, కొంత మంది వ్యక్తులని అన్నాను. ఆ వ్యక్తులెవరో వాళ్లకే తగులుతుంది, దాన్ని మీరెందుకు తీసుకుంటున్నారు?

I will read out the statement of objects and reasons which says –

The Right to Fair Compensation and Transparency in Land Acquisition, Rehabilitation and Resettlement Act, 2013 (Central Act No.30 of 2013) was enacted with an object of providing fair compensation to the owners of the land and certain benefits to the affected families. Pursuant to Andhra Pradesh Reorganization Act, 2014 (Act 6 of 2014) the State of Telangana was formed. The newly formed State has to execute several irrigation, infrastructure and drinking water projects,, which are inevitable for the development of the State. In order to achieve the said purpose, the State has to acquire land for the purpose of construction of projects.

However, the State of Telangana has faced difficulties in acquiring land under Act No. 30 of 2013. In order to facilitate land acquisition for various developmental projects in the State of Telangana, it is necessary to make certain benefits to the owners of the land and the affected families. Accordingly, to achieve the said purpose the need to amend Act 30 of 2013 for the State of Telangana has become necessary.

The right to Fair Compensation and Transparency in Land Acquisition, Rehabilitation and Resettlement (Telangana Amendment) Bill, 2016 *inter alia* seeks to;

(a) Exempt certain projects vital to national security, defence, irrigation and other projects from the requirement of Chapter-II and Chapter-III of Act 30 of 2013;

(b) Enable the Collector to pass an award for acquiring the land after taking consent of the interested person without making an enquiry;

(c) Clarify that proviso to Section 24 (2) should be read only with the enacting clause in section 24 (2);

(d) Exclude the period during which land acquisition proceedings were held up on account of any proceedings of the Court from computing the period specified in Section 24 (2);

(e) Enable the State Government to acquire the land for any public purpose by entering not an agreement;

(f) Enable the State Government to acquire the land specified for projects by paying lump sum amount in lieu of rehabilitation and resettlement.

మిస్టర్ ఛైర్మన్: ఈ బిల్లుపై మాట్లాడాలనుకునే వాళ్లు పార్టీకి ఒకరు చొప్పున మాట్లాడవలసిందిగా రిక్వెస్టు చేస్తున్నాను.

శ్రీ యం. రంగారెడ్డి (శాసనసభ నియోజకవర్గం) అధ్యక్షా, ఇంత క్రిటికల్ బిల్లు మీద ఒక్కరే మాట్లాడాలి, సగమే మాట్లాడాలంటే ఎలా? అసలు మాట్లాడవద్దంటే ఇక్కడి నుంచి వెళ్లిపోతాం.

మిస్టర్ ఛైర్మన్: వెళ్లిపోదలుచుకుంటే అభ్యంతరం లేదు రంగన్నా! ఈ ఛైర్‌కి అధికారం ఉంది, నేను ఇష్టమున్న వారికి ఇస్తాను, పార్టీకి ఒక్కరికే అవకాశం ఇస్తాను, మీరు ఎక్కువ మాట్లాడవద్దు. దయచేసి ఛైర్‌ను ప్రభావితం చేయడానికి ప్రయత్నం చేయొద్దు. యల్‌ఓపి గారూ, మీ సభ్యులకు దయచేసి చెప్పండి. ఈవిధంగా సభలో మాట్లాడడం కుదరదు.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: ఇది ముఖ్యమైన బిల్లు, మాట్లాడడానికి ఎక్కువ మందికి అవకాశం ఇవ్వమని రిక్వెస్ట్ చేస్తున్నాం సార్. దాన్ని మీ జడ్జిమెంటుకే వదిలేస్తున్నాం.

మిస్టర్ ఛైర్మన్: ఛైర్‌ని వేలెత్తి చూపిస్తూ మాట్లాడడం మర్యాదకరంగా ఉండదు. అది పద్ధతి కాదు. ఏదైనా ఉంటే యల్‌ఓపి

గారు చెబుతారు, పరిశీలిస్తాం. ఒకరికే అని చెప్పి ముగ్గురికి మాట్లాడడానికి అవకాశం ఇవ్వలేదా గతంలో? పరిస్థితిని బట్టి అవకాశం కల్పిస్తారు.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ః అధ్యక్షా, మీ పర్మిషన్‌తో మాట్లాడుతున్నాను. ఇంతకు ముందే లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిస్టర్ గారు Right to fair compensation and transparency in land acquisition, rehabilitation and resettlement Act, 2013ను అమెండ్ చేయడానికని చెబుతూ .. Bill No.26 ను ప్రవేశపెట్టారు. 2013 సెంట్రల్ యాక్టుకి మేము అమెండ్‌మెంటు తీసుకొస్తున్నాం, ఈవిధంగా అమెండ్‌మెంటు తీసుకొచ్చే అవకాశం మాకు చట్టం కల్పించింది, మేము కేవలం అమెండ్‌మెంటు మాత్రమే తీసుకొస్తున్నామంటున్నారు. కానీ నిన్న అక్కడ అసెంబ్లీలో ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ – ఇది అమెండ్‌మెంటు కాదు, ఇది తెలంగాణ కొత్త బిల్లు అని చెప్పారు. దీన్ని మేము టివి లలో, పేపర్లలో చూశాం. అసలు ఇది బిల్లా? లేక అమెండుమెంటా? సవరణనా లేక కొత్త బిల్లా?

جناب ٹی ہریش راؤ (Janab T.Harish Rao): بل میں خود لکھا ہوا ہے amendment، آپ پڑھو ذرا۔ ابھی کیا بولا میں؟ کل بھی amendment ہی بولے، آج بھی amendment ہی بولے۔ آپ کو confuse ہونے کی ضرورت نہیں ہے۔ یہ amendment ہے۔ اس بل کا heading خود amendment ہے۔ چیرمین صاحب بولے تو میں objects and reasons میں میں خود بتایا کہ یہ amendment ہے۔ یہ President amendment کے assent ہونے کے بعد ایکٹ ہو جائے گا اس ریاست کے لئے۔

جناب محمد علی شبیر (Janab Md.Ali Shabbir): سی ایم صاحب اسمبلی میں بولے on record ہے کہ یہ amendment bill نہیں ہوتا، بلکہ یہ تلنگانہ کا نیا بل ہے۔ آپ کو کاغذات نہیں ملے ہوں گے، کاغذات ٹیبل پر ہیں۔ ذرا دیکھ لو۔ یہ تلنگانہ کا بل ہے، یہ عالی جناب وزیر اعلیٰ Chief Minister of Telangana بولے۔ ٹھیک ہے، آپ بول رہے ہیں ہاؤز میں کہ یہ amendment ہے، ٹھیک ہے۔

جناب ٹی ہریش راؤ (Janab T.Harish Rao): Amendment in the form of new bill Sir. یہ amendment ہے، President کا assent ہونے کے بعد یہ ایکٹ ہو جاتا۔ آپ سمجھنے میں تھوڑا پریشان ہو رہے ہیں لیکن اس میں کچھ پریشانی نہیں ہے۔

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ః సెంట్రల్ యాక్ట్, 2013కి అమెండ్‌మెంట్స్ చేయాలని తెలంగాణాలో ఏ ప్రజలు, ఏ రైతులు మిమ్మల్ని అడిగారు? రెండు – మల్లన్నసాగర్, పాలమూరు ఎత్తిపోతల పథకంలో ముంపు గ్రామాలకు సంబంధించి మీరు జీ.ఓ.123 తీసుకొచ్చారు. ఆ జీ.ఓ.ని కోర్టు స్ట్రైక్ చేసింది. తర్వాత జీ.ఓ.214ని తీసుకొచ్చారు.

جناب ٹی ہریش راؤ (Janab T.Harish Rao): میں بار بار disturb نہیں کر رہا ہوں۔ نہیں صاحب، ہاؤز کو غلط مت بولو۔ G.O.No.123 was not struck down by the Court. ایسا ہے تو بتاؤ۔

జీ.ఓ.నెం. 123ని ఏ కోర్టు కూడా కొట్టేయలేదు. కోర్టు కొట్టేసిందనే పాసింగ్ రిమార్కు చేయకండి. G.O. No. 123 was not struck down by any court.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ః జీ.ఓ.190 తీసుకొచ్చారు, ఆ తర్వాత జీ.ఓ.191 జారీ చేశారు. మిలటరీకి, ఎమర్జన్సీలో అవసరమైనప్పుడు తీసుకోవడానికి సెక్షన్–40 అని పెట్టారు, తర్వాత కోర్టుకెళ్లడం జరిగింది. కొన్ని రాజకీయ పార్టీల వాళ్లు కోర్టులకు పోతున్నారని మీరంటున్నారు. న్యాయం జరగనప్పుడు రాజకీయ పార్టీలు గానీ, రైతులు గానీ కోర్టుకెళ్లే హక్కుంది. రాజ్యాంగంలో కోర్టులు ఒక వ్యవస్థ. అసెంబ్లీలో, పార్లమెంటులో చట్టాలు చేసిన తర్వాత, ఆ చట్టాల ద్వారా న్యాయం జరగకపోతే, అమలు కాకపోతే కోర్టులకు పోతారు. కోర్టుకు పోవడం కొత్త కాదు, కోర్టులకు పోవడం నేరం కాదు, అన్యాయం జరిగితే అందరూ పోతారు, ఆ హక్కుంది. ఆ హక్కును మనం తీసేస్తామంటే డెమోక్రసీని కిల్ చేసిన వాళ్లం అవుతాం. మీరే చెప్పారు, 2013 సెంట్రల్ యాక్టుకి అమెండ్‌మెంటు తీసుకురావడానికి ప్రధానమంత్రి శ్రీనరేంద్ర మోదీ గారు మూడు సార్లు ఆర్డినెన్స్ తీసుకొచ్చి బిల్లు పాసు చేయడానికి పార్లమెంటులో ప్రయత్నం చేశారు, కానీ రాజ్యసభలో మెజారిటీ లేదనో, ఏ కారణాల వల్లో ఆ బిల్లు పాసు కాలేదని అన్నారు. 2013 చట్టం ఏమిటంటే – లోక్‌సభ, రాజ్య సభ రెండూ కలిసి చేసిన చట్టమది. దానికి మనం ఇప్పుడు అమెండుమెంటు చేయాలని ప్రయత్నిస్తున్నాం. ఒకవైపు మీరే అంటున్నారు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మూడుసార్లు ఆర్డినెన్స్ తీసుకొచ్చిన తర్వాత కూడా అది నిలబడలేదు, ఆయన విత్‌డ్రా చేసుకున్నారని మీరే చెబుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ఆవిధంగా విఫలమైన తర్వాత మనం ఇక్కడ చట్టానికి సవరణ చేసి అక్కడికి పంపిస్తే అది నిలబడుతుందా, నిలబడదా? నీతి అయోగ్ సమావేశంలో ప్రధానమంత్రి, ఫైనాన్స్ మినిస్టర్ ఏమన్నారో గానీ చట్టం

మాత్రం ఇలా ఉంది. 2013 చట్టం చేసినపుడు ఇప్పుడు ముఖ్యమంత్రిగారైన కెసిఆర్‌గారు లోక్‌సభలో సభ్యునిగా ఉన్నారు.

1.40 ని. ఆయన కూడా లోక్‌సభలో objection చేయకుంటే అది ఆటోమెటిక్‌గా సపోర్టు క్రిందికే వస్తుంది. కానీ, నిన్న గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ,

ٹھیک ہے، اس کو rectify کر لو۔ ہمیں کوئی اعتراض نہیں ہے۔ ہمارے respected Chief Minister ہیں۔ اگر وہ بول رہے ہیں تو ان ہی کی بات کو continue کرتے ہیں تو انہوں نے کہا۔۔۔ مگر ایک پارلیمنٹ کو اس طریقے سے بولنا جبکہ ہمیں آج دوپہر میں پہلے ہی ایم صاحب وہاں سے، ہم یہاں سے demonetization کے اندر جب ہم بات کرنا چاہ رہے تھے، ہم نے کہا کہ یہ فیصلہ پی ایم صاحب کا۔۔۔ ارے صاحب یہ سب نہیں بولیں گے تو کیا ہوگا؟

جناب ٹی ہریش راو (Janab T.Harish Rao): ریکارڈ میں غلط نہیں جاتا۔

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, నిన్న గౌరవ ముఖ్యమంత్రి గారు శాసనసభలో మాట్లాడుతూ, తాడూ బొంగురం లేని వారు ఈ చట్టం చేశారు. ఈ చట్టం అభివృద్ధికి అడ్డంకిగా ఉన్నది అని ఒక మాట మాట్లాడారు. ఇప్పుడు ఎల్‌ఓపి గారు మాట్లాడుతూ, పార్లమెంట్‌ని ఉద్దేశించి ముఖ్యమంత్రి గారు అన్నట్లుగా వారు వక్రీకరించడం సరైనది కాదు. ఎవరైతే బిల్లును తీసుకువచ్చారో వాళ్ల గురించి అన్నారే తప్ప, పార్లమెంట్ గురించి మాట్లాడలేదు. పార్లమెంట్ పైన మాకు అత్యంత గౌరవం ఉన్నది. మేము పార్లమెంట్‌ని, డెమోక్రసీని నమ్ముకొని ఉండే వారిమి తప్ప, నియంతృత్వంతో ఉండేవారిమి కాదు.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, ఉప ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, పార్లమెంట్ మీద మాకు అత్యంత గౌరవం ఉందని అన్నారు. పార్లమెంట్‌లో బిల్లు ఎట్లా పాస్ అవుతుంది? ఎంపీలు ఓటు వేస్తేనే కదా బిల్లు పాస్ అయ్యేది. Non Member of Parliament వచ్చి అందులో ఉంటారా? వేరే వారు వెళ్లి ఉండవచ్చా? ఈ సభలో కేవలం ఎమ్మెల్సీలు, మంత్రులే ఉండవచ్చు. మంత్రులు, ఎమ్మెల్సీలు కాకుండా వేరే బయటి వారు వచ్చి బిల్లు ఎట్లా పాస్ చేస్తారు? బిల్ పాస్ అయినప్పుడు ఓటు అయితే లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలే వేశారు. నిన్న తెలంగాణ బిల్ పాస్ అయిందంటే కూడా అదే ఎంపీలు కదా సార్ ఓటు వేసింది. నూతన రాష్ట్రం ఏర్పడిందంటే అదే ఎంపీలు ఓట్లు వేస్తే వచ్చింది కదా.

గౌరవ ముఖ్యమంత్రి గారు ఏమన్నారంటే, Prime Minister, Cabinet తీసుకున్న నిర్ణయాలని ఇక్కడ ప్రస్తావన తీసుకురాకూడదు డీమానిటైజేషన్ మీద మాట్లాడేందుకు శాసనసభకు, శాసనపరిషత్తుకు హక్కు లేదని చెప్పడం జరిగింది. నేను అనేదేమంటే, మేము మాట్లాడితే హక్కు లేదని అంటున్నారు. అదేమో కేవలం క్యాబినెట్ మరియు ప్రధానమంత్రి గారు తీసుకున్న నిర్ణయం, ఇదేమో పార్లమెంట్. పార్లమెంట్ కంటే క్యాబినెట్ ఏమైనా సూపరా? చట్టాలన్ని పాస్ అయ్యేది పార్లమెంట్‌లో. లోక్‌సభ మరియు రాజ్యసభ తీసుకున్న నిర్ణయం ఏమంటే, 2013-Act. ఆ యాక్ట్‌కి వ్యతిరేకంగా మనం అమెండ్‌మెంట్‌కి కోరుతుండడం ఇది సమంజసమా? అని మీద్వారా కోరుతున్నాను. 2013 యాక్ట్‌లో ఏముందంటే......

صرف زمین خریدنے اور بیچنے والوں کے بارے میں نہیں ہے۔ حکومت خرید لی۔ انہوں نے بیچ دیا۔ اس کے اختیارات ختم نہیں ہو گئے بلکہ بیچنے والے کے ساتھ ساتھ زمین پر جینے والے لوگ، اس میں کولی ہے، مزدور ہے، اس میں لوہار ہے، حجام ہے، اس کے اندر سنار ہے۔ جو لوگ اس زمین کے ساتھ جڑے ہوئے ہیں، زراعت سے جڑے ہوئے لوگ ہیں، ان کا بھی اس میں حق ہے۔ ان کو بھی اس زمین کے اندر اس گاؤں کے اندر جوڑا گیا ہے۔ ان کو جینے کے لئے بھی 2013 کے ایکٹ میں یہ provision دیا گیا ہے کہ ان کا بھی تحفظ کرو۔ ان کو نوکری دو، بیس سال تک ان کو pension دو۔ کافی چیزیں اس میں رکھی ہوئی ہیں۔ اس میں غریب کو protection ہے۔ دلت کو، ٹی کو، چھوٹے سے چھوٹے کسان کو، یہ تمام provisions اس میں ہیں۔ جو 2013 کا ایکٹ ہے، اس میں یہ بھی provision ہے کہ اس کو update کرتے جاؤ۔ یعنی جو اس کا registration value ہے، اس کا market value ہے، ہر دو سال میں ایک بار extension کرنا۔ ابھی 13-15 سال ہو گئے۔ ملا ساگر میں ہو یا میدک ضلع میں ہو یا تلنگانہ میں ہو، وہ ایک ہی مل ہے۔ 13 سال سے کوئی rate نہیں بڑھائے۔ Urban میں بڑھے لیکن rural areas میں جہاں کسان کی زمین ہے وہاں نہیں بڑھائے۔ تو ہمارا کہنا یہ تھا کہ آپ 2013 ایکٹ میں اس کو increase کیجئے۔ نئے market value کو لاگو کیجئے۔ اس کو 4% سے دیجئے۔ آپ کو ان تمام جھگڑوں میں جانے کی ضرورت نہیں ہے۔ کوئی کورٹ نہیں جائے گا۔ آپ کو پوری مدد ملے گی۔ آپ بڑی آسانی کے ساتھ پروجیکٹس بنا سکیں گے۔ یہ پہلی چیز ہے۔ دوسری چیز یہ ہے کہ آپ کو اگر مل رہا ہے، اگر 2013 سے اچھا آپ بنا سکتے ہیں تو آپ کو سپریم کورٹ، President، Parliament کے پاس جانے کی ضرورت ہی نہیں ہے۔ 2013 ایکٹ میں four times دے رہے ہیں، آپ six times دو۔ ہمارے کسان بھی ہمارے تلنگانہ کے بچے ہیں۔ ہمارے تلنگانہ کا مزدور ہے۔ اس کو آگے بڑھانے، اس کو آپ compensation زیادہ دیجئے۔ حکومت کیسے بھی irrigation میں کروڑوں روپئے خرچ کر رہی ہے۔ ملنے دو ہمارے تلنگانہ کے بچوں کو۔

కాబట్టి నేను అనేదేమంటే, జీ.ఓ.నెం.123, జీ.ఓ.నెం.214, జీ.ఓ.నెం.190, జీ.ఓ.నెం.191 ఇన్ని జీ.ఓ.లు తీసుకువచ్చే బదులు నేరుగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి 2013 యాక్ట్‌కి నాలుగు శాతం అప్‌గ్రేడ్ చేసి అమలు చేస్తే ప్రభుత్వానికి ఇబ్బంది ఏమి ఉండదు. రైతులు హాయిగా, సంతోషంగా ప్రభుత్వానికి భూమి ఇస్తారు. లేదంటారా మీరు own legislation తీసుకురండి.

آپ اپنا تلنگانہ کا own legislation لائیے۔ اس کے اندر 2013 کو بھی اور اس کو بھی، دونوں کو رکھ دیں گے۔ بھائی 2013، 2013 والے میں سے لے کر ہم land کو upgrade کرتے ہیں۔ یا پھر یہ تلنگانہ کا نیا legislation ہے، آپ اس سے لینا چاہیں کسان بھائی، اس میں لیجئے۔ کیونکہ کسان جب تک خوش نہیں رہے گا، ریاست خوش نہیں رہ سکتی، کیونکہ ہماری ریاست کوئی industrial State نہیں ہے۔ ہماری ریاست زراعت پر منحصر ہے۔ ہماری ریاست میں 65% لوگ کھیتی باڑی پر جیتے ہیں۔ تو ہم چاہتے ہیں کہ کھیتی باڑی کرنے والے ہمارے بھائیوں کو صحیح معاوضہ ملے۔ ابھی آپ نے عدالت کے بارے میں کہا۔ یہ کتنا پور، ملا ساگر، آپ کے نزدیک کے گاؤں ہیں، ہمارے تو تھوڑا دور ہیں۔ تین تین فصل کے تالاب ہیں، دو فصل کے تالاب ہیں۔ آج کسان وہاں پر خوش ہے۔ ان کی زمین چھین کر ان کو نوٹس دے رہے ہیں کہ چلے جاؤ۔ اس کو گھر کون دے گا؟ اس کو جگہ کون دے گا؟ کیا ہم جو قیمت دے رہے ہیں اس قیمت میں کیا اس کو زمین ملے گی؟ دوسرے گاؤں جانے پر اس کو کیا ملے گا؟ کیونکہ وہ ہمارے تلنگانہ کا بچہ ہے، تو اس کو ہم بچانے کے لئے۔۔۔

Prime Minister Ordinance తీసుకువచ్చినా ఆగలేనప్పుడు............

جناب ٹی ہریش راؤ(Janab T.Harish Rao): شبیر بھائی! آپ ملنا ساگر کے بارے میں بولتے بولتے نوٹس دے، چلے جاؤ بول کر بولے بول رہے ہیں۔ میں آپ سے کہنا چاہتا ہوں کہ میں آپ کے سوال کے لئے تیار ہوں۔ کہیں پر حکومت کی طرف سے کیا کسی ایک آدمی کو بھی ہم نے نوٹس دی ہے اور چلے جانے کے لئے کہا؟ کیا آپ نوٹس دکھا سکتے ہیں؟ کہیں پر ایک single notice حکومت کی طرف سے ملنا ساگر میں، کسی گاؤں میں، نوٹس دے کر تمہارے کو چلے جاؤ بول کر ایک نوٹس کیا آپ دکھا سکتے؟ اگر نہیں دکھا سکتے تو آپ اپنے الفاظ واپس لو۔

جناب محمد علی شبیر(Janab Md.Ali Shabbir): میں آپ سے ملنا ساگر کے بارے میں، کشٹاپور گاؤں کے لوگوں کے بارے میں آپ کو یہی بتا رہا ہوں کہ MROs and Tahsildars جا کر اور Irrigation والوں نے جا کر کہا کہ آپ کو compensation مل گیا، گاؤں خالی کرو۔ لیکن وہاں کے کسانوں نے کہا کہ ہمارے Irrigation Minister ہریش راؤ جی نے ہمیں کہا کہ جب تک تمہارے لئے نئے گھر نہیں بنیں گے منسٹر صاحب ہم کو assurance دے، ہم خالی نہیں کریں گے۔ میں یہ بات بھی بول رہا ہوں، یہ نہیں بول رہا ہوں کہ وہ لوگ آپ کے خلاف گئے۔ لیکن انہوں نے کہا کہ نہیں نہیں، ہم کو ہریش راؤ صاحب نے assurance دیا کہ گھر بنیں گے تب ہی تم گاؤں خالی کرو۔ تحصیلدار جا کر گاؤں میں بول رہا ہے کہ خالی کرو، تو کیا یہ نوٹس نہیں ہے؟ کسان بول رہے ہیں کہ ہم خالی نہیں کرتے، ہم کو ہمارے منسٹر نے assurance دیا۔

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి ః (పట్టభద్రుల నియోజకవర్గం–వరంగల్, ఖమ్మం మరియు నల్గొండ) అధ్యక్షా, 2013 భూసేకరణ చట్టానికి సవరణలు చేస్తూ ప్రవేశపెట్టిన ఈ బిల్లుకి మద్దతుగా టిఆర్ఎస్ పార్టీ తరఫున మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

2014లో తెలంగాణ ప్రభుత్వం రాగానే ఆరు దశాబ్దాలుగా నష్టపోయిన నీళ్లకోసం గానీ, ప్రజలకు కావాల్సిన ప్రాజెక్టులను కట్టడం కోసమని చెప్పి, 2013 చట్టాన్ని మాత్రమే ఫాలో కావాలనే ఉద్దేశంతో మొదలుపెట్టినప్పటికీ, 2013 చట్టంలో Environment impact assessment గానీ, Social impact assessment లాంటి కొన్ని ఇబ్బందులు ఉండడం వల్ల వాటన్నింటినీ మార్చడానికి ఆస్కారం లేకుండా ఉండడం వల్ల 2013 చట్టంలో చెప్పిన వాటికంటే ఎక్కువగా ముఖ్యంగా మూడు, నాలుగు విషయాలు ఈ బిల్లులో చెప్పబడినవి.

నష్ట పరిహారం విషయంలో 2013 చట్టంలో ఇప్పుడున్న మార్కెట్ వాల్యూకి మూడు రెట్లు మాత్రమే ఇవ్వాలని చెప్పబడింది. కానీ, దానిని మారుస్తూ ఒక జీ.ఓ. తీసుకురావాలనే ఉద్దేశ్యంతో జి.ఓ.ఎం.ఎస్.నెం.123ని తీసుకురావడం జరిగింది. అందులో వీటన్నింటిని కూడా వేగవంతం చేయడానికి ఉదాహరణగా మల్లన్నసాగర్ తీసుకున్నట్లయితే అందులో మార్కెట్ వాల్యూ రూ.65వేలు ఉన్నట్లయితే 2013 చట్టం ప్రకారం కేవలం లక్షా ఎనభై ఐదువేలు గానీ, రెండు లక్షల వరకు వస్తుంది. కానీ, ఆ మార్పుల్ని జీ.ఓ.ఎం.ఎస్.నెం.123లో తీసుకువస్తూ నష్టపరిహారాన్ని పదిరేట్లకు పెంచుతూ దాదాపు ఆరు లక్షలు వచ్చేవిధంగా 123 జీ.ఓ.లో పొందుపరచడం జరిగింది.

అదేవిధంగా 2013లో ఇల్లు కూడా మెన్షన్ చేస్తున్నప్పుడు ఇందిరమ్మ ఇల్లు గానీ, లక్షా ఇరవై వేలు ఇవ్వాలని మెన్షన్ చేయడం జరిగింది. ఈరోజు మనం ఏదైతే డబుల్ బెడ్‌రూంకి రూ.5.04లక్షలు ఇస్తున్నామో అదే అమౌంట్ వారు ఇల్లు నిర్మించుకోడానికి ఇవ్వాలని గౌరవ ముఖ్యమంత్రి గారు క్లియర్‌గా చెప్పారు. అంతే కాకుండా ఎవరైనా ఉద్యోగం కావాలన్నా, చేపల పెంపకంలో హక్కు కావాలన్నా, ఇంకా అనేక విషయాలు అందులో జోడించి జీ.ఓ.ఎం.ఎస్.నెం.123 తీసుకురావడం జరిగింది. దానిని కూడా ప్రతిపక్షాలు గానీ, వ్యక్తులు గానీ, సంస్థలు గానీ వ్యతిరేకించడం జరిగింది. పోరాటం చేస్తూ కోర్టులకి కూడా వెళ్లడం జరిగింది.

కోర్టుల్లో రిప్రజెంట్ చేస్తూనే, అక్కడ ఎవరైతే భూమిని ఇవ్వడానికి ముందుకు వస్తారో వారితో మాత్రమే కలెక్టర్లు అగ్రిమెంట్ చేసుకొని భూమిని సేకరించడం జరిగింది. దాదాపు గత సంవత్సరంన్నర కాలంలో చూసినట్లయితే ఈ రాష్ట్రంలో ఏ సమస్య లేనట్లు ఒక మల్లన్నసాగర్ ప్రాజెక్టు మీద గానీ, పాలమూరు ప్రాజెక్టు మీద గానీ కోర్టులకు వెళ్లడం, ధర్నాలు గానీ చేయడం జరిగింది. ఒకవేళ 2013 చట్టం కంటే భిన్నంగా లేదా బాగా ఉన్నట్లయితే మీరు చెప్పండనీ కూడా అనేకసార్లు గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పారు.

భూమి మీద ఆధారపడి భూమి కోల్పోయిన కూలీలు గానీ, వృత్తి కారులు గానీ ఏదైనా కావాలనుకుంటే చెప్పాలని దానిని కూడా అడ్రస్ చేస్తూ జీ.ఓ.నెం.190, జీ.ఓ.నెం.191 తీసుకురావడం జరిగింది. ఈ 123 గానీ, 190, 191జీ.ఓ.లు వచ్చిన తరువాత నీటిమీద మళ్లీ, మళ్లీ చనిపోయిన వారితో, బ్రతికున్న వారితో, భారతదేశంలో లేని వారితో కోర్టుల్లో విపరీతమైన కేసులు వేస్తున్న సందర్భంగా ప్రాజెక్టులు తొందరగా పూర్తి చేసుకోవాలంటే 2013 చట్టాన్ని సవరించుకోవాల్సిన అవసరం, బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉన్నది.

మనకు ఇంతకుముందు బహుళార్థసాధక ప్రాజెక్టులు ఏమున్నాయని చూస్తే, ఒకటి నాగార్జున సాగర్ ప్రాజెక్టు మరోటి శ్రీశైలం ప్రాజెక్టు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రింద కుడి, ఎడమ కాలువలు ఎలా నిర్మించారో అందరికీ తెలిసిన విషయమే. ఎడమ కాలువలో సంవత్సరమంతా నీళ్లు రావు. వచ్చినా ఒక్క పంటకు మాత్రమే

వస్తాయి. కానీ, కుడి కాలువ ద్వారా ప్రతిసారీ రెండు పంటలు వస్తాయి. అదేవిధంగా శ్రీశైలం ప్రాజెక్టు. అన్ని చట్టాలను తుంగలో తొక్కి పోతిరెడ్డి పాడు నిర్మించుకుంటే ఎవరూ కూడా అభ్యంతరం చెప్పలేదు. నిన్న గాక మొన్న ఈయొక్క రీఆర్గనైజేషన్ అయిన తరువాత కూడా పక్క రాష్ట్రంలో పట్టిసీమ ప్రాజెక్టును నిర్మించుకున్నా కూడా ఇక్కడున్న ప్రతిపక్షాలు గానీ అక్కడున్న ప్రతిపక్షాలు గానీ ఎవరూ మాట్లాడలేదు.

ఖచ్చితంగా ఈ రాష్ట్ర అవసరాలను తొందరగా తీర్చాలంటే 2013 చట్టంలో మెన్షన్ చేసిన ఏవైతే ఇబ్బందులున్నాయో, ముఖ్యంగా ఒకటే ఇబ్బంది. సమయం ఎక్కువ కావాల్సి వస్తుంది కాబట్టి, ఆ సమయాన్ని తొందరగా కుదించడం కోసమని social impact factor ఏదైతే ఉన్నదో అది చేయకుండా ఉండడానికి అని చెప్పి కూడా కొన్ని exemptions ఇచ్చాయి. అదేమంటే, ఇంతకంటే బెటర్‌గా ఏమైనా రాష్ట్రాలు నష్టపరిహారం ఇవ్వదలచుకుంటే ఖచ్చితంగా చేసుకోవచ్చని 2013 చట్టంలోనే 107 సెక్షన్‌లో క్లియర్‌గా మెన్షన్ చేయడం జరిగింది. ఇందులోనే social impact study గానీ, లేదంటే environment impact study గానీ అవసరం లేదనుకున్నప్పుడు ఎమర్జెన్సీ, అర్జెన్సీ ఉన్నట్లయితే వాటిని కూడా స్కిప్ చేయవచ్చని చెప్పింది. దానిని కూడా మెన్షన్ చేస్తూ ప్రతిపక్షాలు మాట్లాడుతూ ఎమర్జెన్సీ, అర్జెన్సీ ఏముందని అంటున్నారు.

ఆరు దశాబ్దాలుగా మనం కోల్పోయిన, మనకు రావాల్సిన కృష్ణా, గోదావరి నీటిని తీసుకోవాలంటే, ఆత్మహత్యల్ని ఆపాలంటే, ఇక్కడున్న కోటి ఎకరాలకు నీరు కావాలంటే ఖచ్చితంగా ఆ అర్జెన్సీ ఉంది. అతి తొందరలో మనం ప్రాజెక్టులు నిర్మించుకోవాలంటే మనం ఈయొక్క 2013కి అదనంగా అమెండ్‌మెంట్ తీసుకురావాల్సిందే. కాబట్టి చట్టప్రకారమే ఈ 2013 చట్టంలోని సెక్షన్ 107లో చెప్పిన విధంగా, అదేవిధంగా 254అధికరణం ప్రకారం గౌరవ మంత్రి గారు ఏదైతే చెప్పారో దాని ప్రకారంగా కూడా మనం కట్టుకోవచ్చు కాబట్టి ఈయొక్క చట్టం చేయాల్సిన అవసరం ఉంది.

ప్రధానమంత్రి గారు గానీ, మిగతా మంత్రులు గానీ లోపలా గానీ బయటా గానీ చెప్పిన సందర్భాలున్నాయి. కాబట్టి, మా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కావాల్సింది తొందరగా ప్రాజెక్టులు కట్టాలి. కృష్ణా, గోదావరి నీళ్లు మా పొలాలల్లో పారాలి. ఆ నీళ్లు రావడానికి కావాల్సిన చట్టానికి మీరు అమెండ్‌మెంట్ చేస్తరా? జీ.ఓ. తెస్తరా, కొత్త బిల్లు తెస్తరా అనేది ప్రజలు చూడడం లేదు. 2013యొక్క స్ఫూర్తిని తీసుకొని ఆ స్పిరిట్‌లో కావాల్సిన అమెండ్‌మెంట్ చేసుకొని, అది ఎప్పటినుండి అవసరముంటే అప్పటినుండి చేసుకొని ఈ ప్రాజెక్టులు కట్టుకోవాలి అనుకుంటున్నారు.

తెలంగాణ రాష్ట్రం తెచ్చుకుందే మన ప్రాజెక్టులు త్వరితగతిన కట్టుకోవడం కోసం. కాబట్టి ఇవన్నీ కూడా చట్టబద్ధంగానే ఉన్నాయి. ఈవిధంగా ప్రభుత్వం రైతుల కొరకు అనేక ప్రాజెక్టులు కట్టడానికి సమయాన్ని వేగవంతం చేయడానికి తీసుకువస్తున్న ఈ బిల్లు ప్రజలందరికీ ఉపయోగపడుతుందని తెలంగాణ రాష్ట్రసమితి పార్టీ భావిస్తూ, దీనిని ప్రజలందరూ కూడా ఒప్పుకుంటున్నారు కాబట్టి, ప్రజల యొక్క ప్రతినిధులుగా మేమందరం ఇక్కడ ఉన్నాం కాబట్టి ఈ బిల్లుని సత్వరంగా తీసుకువచ్చినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తూ ఈ బిల్లుని పూర్తిగా సమర్థిస్తూ మద్దతిస్తున్నాము.

**2.00**
**మ.**

Chairman Sir, thank you :(Janab Syed Altaf Hyder Razvi)جناب سید الطاف حیدر رضوی: for giving me the opportunity to speak on the Amendment Bill where the Telangana Government has come up with this bill to amend the Right to Fair Compensation and Transparency in the Land Acquisition, Rehabilitation and Resettlement Act, 2013. Sir, before going to that, میں آپ سے کہنا چاہوں گا کہ ابھی short discussion میں ہماری طرف سے جعفری صاحب نے حصہ لیا صاحب پاشا کے اندر short discussion ہوا questions کے form میں کوئی بات چیت ضروری ہو اور آپ نے ہم کو clarification کا بھی موقع نہیں دیا بات کرنے کا بھی تو نہیں دیا تو this I think was a little unfair on our Party, for which I would like to register my protest before going on to the Bill. From our Party's side, we extend our Party's support to this Bill to amend the Right to Fair Compensation and Transparency in Land Acquisition, Rehabilitation and Resettlement Act, 2013. Sir, as per this Central Act, the State Governments are allowed to amend the Central Act in accordance with Section 107 and 108 if they offer better compensation and better rehabilitation, resettlement, and then what is provided under the First, Second and Third Schedule of the Central Act. So, this is very clear Sir. This amendment can be done, and the bill also provides for the lumpsum amount by the State Governments towards rehabilitation and resettlement whenever land is acquired for any projects. Sir, we would like the Hon'ble Minister for Irrigation when he answers, we would like to have clarifications on certain aspects of this Bill. So, the term Rehabilitation, Resettlement implies measures for rehabilitation, resettlement of land owners who are displaced due to acquisition of their lands for the projects. Sir, my question then is, what will be the state of Government's responsibility after payment of lumpsum amount? Do the displaced land owners have to make their own arrangements for their rehabilitation and resettlement with that

lumpsum amount paid or the Government will come to their rescue for their rehabilitation? Also Sir, when the Hon'ble Minister replies,I would like the details of the requirement of land acquisition for different projects viz. Defence Sector Projects, Infrastructure including Irrigation and Power Projects, affordable housing, Two Bedroom housing, Industrial corridors, Railways, Roads, State and National Highways etc. The total amount of land which is required to be acquired. Sir, we would also like to know the extent of land acquired in the past two and a half years for various Irrigation and Power projects, industrial ventures and other public purposes. So, if all these queries are answered by the Hon'ble Minister so that we know what exactly is the situation as far as the land acquisition goes. With this Sir, from my Party's side, I support the Bill and I thank you for this opportunity extended to me. Thank you Sir.

శ్రీ యన్. రామచంద్రరావు : అధ్యక్షా, ఈ భూసేకరణకు సంబంధించిన అంశంలో వాస్తవానికి ప్రగతిలో అవసరమైనటువంటి ఒక బాధాకరమైన అంశమే. భూమి పోతుంటే కూడా చాలా బాధగా ఉంటుంది. మాకు కూడా పులిచింతల ప్రాజెక్టులో చాలా ఎకరాల భూమి పోయింది. అయితే, after a very long time పార్లమెంటులో 2013 సంవత్సరంలో చట్టాన్ని తీసుకురావడం జరిగింది. అందులో కొన్ని మార్పులతో ఎన్‌డిఏ ప్రభుత్వం 2014లో దానిని మరల తీసుకురావడం జరిగితే, దానికి కొన్ని కారణాల వలన రాజ్యసభలో పాస్‌కాక it was kept pending అని మనం అనుకోవచ్చు. ఏదేమైనప్పటికీ కూడా రాష్ట్రప్రభుత్వానికి అమెండ్ చేసేటటువంటి అధికారం ఉంటుంది కానీ లేదని కాదు. ఆ అమెండ్ చేసే అధికారం చట్టంలో ఉన్నప్పటికీ కూడా వాళ్ళకి బెటర్ కాంపన్‌సేషన్ ఇచ్చే అవకాశం ఉన్నప్పుడు better another Act also can be brought forward అనేది నా సజెషన్.

ఈరోజు అనేకమైన అంశాలపైన మేము కూడా మాట్లాడాము. మల్లన్నసాగర్ విషయంలో నేను కూడా ఆ గ్రామానికి వెళ్ళడం జరిగింది. అక్కడ నష్టపరిహారం జీ.వో. నెం.123 ప్రకారం ఇస్తున్నామని ప్రభుత్వం చెప్పింది. ఏది ఏమైనప్పటికీ కూడా దానిని వ్యతిరేకించినంత మాత్రాన మేము ప్రాజెక్టులకి వ్యతిరేకమని కాదు. అభివృద్ధిలో భాగంగా మనకు ప్రాజెక్టులు అవసరం. అందులో కొంత నష్టం వస్తుంది, అది వాస్తవమే. కానీ, దాని ఇంపాక్ట్ ఎంత వరకు అవసరమో అంత వరకు అవసరం. ప్రభుత్వం 40టిఎంసీల నీటి నిలువ కొరకు ఎక్కువ భూమి ప్రజలు కోల్పోతున్నారని బిజెపి పార్టీ మల్లన్నసాగర్ ప్రాజెక్టును ప్రొటెక్ట్ చేయడం జరిగింది. సాగుకి అనుకూలంగా ఉన్న భూములు పోతాయి కాబట్టే, మేము వాటిని వ్యతిరేకించడం జరిగింది.

We are not against Projects. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు విషయంలో కూడా మేము స్థానిక ఎం.ఎల్.సి.గా ఇనాగ్యురేషన్‌కు కూడా వెళ్ళడం జరిగింది. We are against harassment of farmers and against for forcible acquisition of land. అందుకే ఈ రోజున ఏ రైతైనా భూములు ఇచ్చేటప్పుడు మంచి పరిహారం రావాలని అనుకుంటారు. 2013 సంవత్సరంలో ఉన్న చట్టానికి, గతంలో ఉన్న చట్టానికి ఉన్న తేడా ఏమిటంటే, ఇందులో రిహాబిలిటేషన్ అన్నది చాలా ముఖ్యమైనది.

మన ప్రభుత్వం ఈనాడు తీసుకువచ్చిన చట్టం ఏదైతే ఉందో, ఇందులో అనేక అంశాలపైన మాకున్నటువంటి అనుమానాలను బట్టి వాటికి సంబంధించిన క్లారిఫికేషన్లు కూడా అవసరం ఉన్నాయి. మొదటగా ఈ సోషల్ ఇంపాక్ట్ అనే విషయంలో ప్రభుత్వ స్థలాలు, పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ మీద అనేకమైన ప్రభుత్వ స్థలాలు కూడా కవర్ అవుతాయి.

మీరు Section-30 voluntary acquisition of land Chapter III (a), section 10 (a) power of State Government to amend the Central Act for infrastructural projects including projects taken-up under PPP model where ownership of the land continues to vest with the Government. ఇప్పుడు ప్రభుత్వానికి సంబంధించిన స్థలంలో ఐ-మ్యాక్స్ థియేటర్ ఉన్నది. ఈ స్థలాలకు సంబంధించి సోషల్ ఇంపాక్ట్‌కు సంబంధించి ఏదైతే ఉన్నదో, దానిని 2013 చట్టం క్రింద కన్సిడర్ చేయవచ్చు. అది ప్రభుత్వ స్థలంలో ఉన్నది కాబట్టే సెక్షన్-ఇ క్లాజ్ పెట్టారు. అందులోనే 10-ఎ క్లాజ్ 4, 23-ఎ not withstanding anything contained u/s 23, the District Collector is to be satisfied. Here what is the yardstick to satisfy the District Collector. భూసేకరణకు సంబంధించి నోటీసులు ఇచ్చి, ఎంక్వైరీ చేయడం మొదలైన ప్రొసీజర్ అంతా ఉన్నది. కానీ, ఇక్కడ మొత్తం ప్రాసెస్ అంతా కలెక్టర్ మీద పెట్టారు కాబట్టే,

wisdom of mind needs to be applied. అది ఎంతవరకు pro-farmer ఉంటుంది అనే విషయాన్ని కూడా ఇందులో క్లారిఫై చేయవలసిన అవసరం ఉన్నది. If the Collector is not satisfied what is the yardstick to satisfy him. వాటికి సంబంధించి కూడా క్లారిఫికేషన్ ఇవ్వవలసిన అవసరం ఉన్నది.

అధ్యక్షా, అలాగే 30-A clause-4 the lum-sum. What is the lumsum amount? ఈరోజున మన ముఖ్యమంత్రిగారు ఉదార స్వభావులు కాబట్టి, పదిసార్లు కాంపన్‌సేషన్ అడిగినా ఇవ్వవచ్చు. మళ్ళీ కొంతకాలమైన తరువాత ప్రభుత్వాలు మారుతున్నప్పుడు ఎటువంటి పరిస్థితులు ఉంటాయో తెలియదు. Then how are you going to come to the conclusion? అటువంటి పరిస్థితులలో కలెక్టర్లు గానీ, ముఖ్యమంత్రి గారు గానీ, ప్రభుత్వం చట్టంలో ఏవైతే అంశాలు ఉన్నాయో, వాటికి సంబంధించిన అమెండ్‌మెంట్లను మా పార్టీ తరపు నుంచి తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు : అధ్యక్షా, ఆ నోటీసు ఇప్పుడిస్తే కాదు. మీకు ఐడియా ఉండాలని చెపుతున్నాను. మీరు సభలో క్రొత్తగా వచ్చిన సభ్యులు కుమక, I want to clarify you. అమెండ్‌మెంట్స్ ఏమన్నా ఇవ్వాలంటే, వ్రాతపూర్వకంగా సెక్రటరీ గారికి ఇచ్చి, బిల్లు టేబుల్‌పై పెట్టినప్పుడు ముందుగా మీరు ఇస్తారు. దానిపైన ప్రభుత్వాన్ని అడుగుతారు. అవన్నీ లిస్ట్ అవుట్ అవుతాయి. కానీ, డైరెక్టుగా అమెండ్ పెట్టడానికి అవకాశం ఉండదు.

శ్రీ యన్. రామచంద్రరావు : అంటే, సార్, నేను చెప్పేనవి కూడా ఉంటే, ఇంకా క్లారిఫికేషన్ కావలసిన అవసరం ఉన్నది.

Sri T. HARISH RAO : If any Member wants to seek any clarifications or any doubt, I can clarify them. But, the amendments to the Bill at this stage cannot be moved when the Bill is being discussed.

Sri N. RAMACHANDRA RAO : Yes, sir, I don't like to bring any amendment to this Bill because we know the fate of the amendment. అధ్యక్షా, అందుకనే దానిలో ఈ Rehabilitation and Resettlement అనేది ఏ విధంగా ఉంటుంది? అనే వాటికి సంబంధించిన క్లారిఫికేషన్ కూడా కావాలి. క్లాజ్-13లో కొంత క్లారిఫికేషన్ ఉన్నది. లేదని కాదు. ఇప్పుడు మీరు అమెండ్‌మెంట్ చేసిన చట్టంలో ఇవన్నీ ఉండాలి. రైతులకు నష్టం జరగకూడదు. ప్రాజెక్టులకు మేము వ్యతిరేకం కాదు. ఇంతకు ముందు మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వర రావుగారు చెప్పారు. రహదారులను కూడా అక్వైర్ చేయాలి. అనేక ప్రాజెక్టులను కూడా అక్వైర్ చేస్తాము. మేము అభివృద్ధికి వ్యతిరేకులం కాదు కానీ, farmers should not be harassed and their lands should not be acquired against their will and consent. ఈ చట్టం ద్వారా రైతులకు ఒక వెసులుబాటును కలిగించి, వారికి ఆప్షన్లకు అవకాశం కల్పించి, if they feel better, గతంలో మీరు వారికి ఇచ్చారు. 123 యాక్టా లేక 2013 చట్టమా? కాబట్టి, ఇందుకు సంబంధించిన చట్టాలలో రైతులకు కూడా అవకాశాలు, ఆప్షన్లు ఇవ్వాలని కోరుతూ, నాకు మాట్లాడడానికి అవకాశమిచ్చిన తమరికి ధన్యవాదాలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పూల రవీందర్ : అధ్యక్షా, ఈ బిల్లును సంపూర్ణంగా స్వాగతిస్తున్నాను. గతంలో కూడా ప్రాజెక్టులు టేకప్ చేసినా తప్పకుండా ప్రజల భాగస్వామ్యంతో రైతుల దగ్గరకు వెళ్ళి, ఆనాడు భూములు తీసుకుంటేనే ఈనాడు ఈ కార్యక్రమాలన్నీ చేయగలిగారు. మన రాష్ట్రం పూర్తిగా వ్యవసాయం పైన ఆధారపడ్డ రాష్ట్రంకాబట్టి, ఇక్కడ రైతులకు మేలు చేయాలి, ఎక్కువ టిఎంసిల నీటిని నిల్వ చేయాలనే సదుద్దేశ్యంతో గోదావరి జలాలను రైతులకు త్రాగు, సాగు నీరు తెచ్చుకోవాలనే సద్దుద్దేశ్యంతో చేసినటువంటి కార్యక్రమాలు ఇవన్నీ. అందుకోసం తెలంగాణ ప్రభుత్వం, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కె.చంద్రశేఖరరావు గారు, మంత్రిగారు చిత్తశుద్ధితో రైతాంగానికి న్యాయం చేయడం కొరకే కట్టుబడి ఉన్నారు కాబట్టి, దీనికి సంపూర్ణమైన మద్దతు ప్రకటిస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : మంత్రిగారు క్లారిఫికేషన్ ఇవ్వండి.

శ్రీ టి. భానుప్రసాద రావు : (మైకు లేదు) అధ్యక్షా, మాకు కూడా మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి. . .

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : పార్టీకి ఒక్కొక్కరి చొప్పున మాట్లాడడానికి అవకాశం ఇచ్చాను, ఒక్కొక్కరు మాట్లాడారు. నేను ఈ విషయం గౌరవ సభ్యులకు ముందరే చెప్పాను. నేను అవకాశం ఉన్న ప్రతిసారి గౌరవ సభ్యులకు అవకాశం ఇచ్చాను. నేను అవకాశం ఇచ్చినా మాట్లాడలేదంటే ఏం చేస్తాం? గౌరవ మంత్రిగారు వివరణ ఇచ్చిన తరువాత సభ్యులకు ఏమన్నా వివరణ కావాలంటే అప్పుడు అడగండి. దయచేసి గౌరవ సభ్యులు ముందు నేను చెప్పే మాటలు వినండి.

(అంతరాయం)

దయచేసి ముందు నేను చెప్పిన మాటలను వినండి. ఆ తరువాత ఏమన్నా అవసరం ఉంటే అడగండి. మీరు ఒత్తిడి చేసి నాతోటి ఒప్పించలేరు. మొదటగా నేను చెప్పింది మీరువింటే మీరు చెప్పింది నేను వినే ప్రయత్నం చేస్తాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: (మైకు లేదు) చాలా ఇంపార్టెంట్ విషయాలు ఉన్నాయి.

మిస్టర్ ఛైర్మన్ : అన్నీ ఇంపార్టెంటువే ఉన్నాయి. శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు మంత్రిగారు చెప్పిన తరువాత మీరు క్లారిఫికేషన్ అడుగుదురు. నేను సమయం ఇస్తాను అంటున్నాను. నేను అనేది ఏమిటంటే గౌరవ మంత్రిగారు వివరణ ఇచ్చినతరువాత మీకు సమయం నేను ఇస్తానంటున్నాను.

(అంతరాయం)

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, ఇది చాలా ఇంపార్టెంట్ బిల్లు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు సంబంధించిన బిల్లు. వారి ఆశలకు, భవిష్యత్తుకు ముడిపడి ఉన్న బిల్లు. ఇటువంటి బిల్లుకు సంబంధించి కేవలం ఒక్కళ్ళే మాట్లాడి, మా సీనియర్ మెంబర్లు మాట్లాడాలంటే మీరు అవకాశం ఇవ్వలేనప్పుడు, మీకు మెజారిటీ ఉంది, మీరు బిల్లు పాస్‌చేసుకుంటానంటే చేసుకోండి. కాబట్టి, మేము నిరసన తెలుపుతూ, ఈ హౌజ్ నుంచి మేము బాయ్‌కాట్ చేసి వెళ్ళిపోతున్నాము.

(ప్రతిపక్ష కాంగ్రెస్ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు.)

(అంతరాయం)

మిస్టర్‌ఛైర్మన్ : మంత్రిగారు వివరణ ఇవ్వండి.

శ్రీ టి. హరీష్‌రావు : అధ్యక్షా, షబ్బీర్ సాబ్ సభలో ఉంటే బావుండేది. కానీ, బాయ్‌కాట్ చేశారు. ఈరోజున కాంగ్రెస్ పార్టీ నాయకులు చాలా విషయాలు అడిగి వాటిని వినకుండా పోవడం చాలా బాధాకరం.

అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒక ఫిక్స్‌డ్ అజెండాతో వచ్చారు. వారు చాలా ప్రశ్నలు అడిగారు. వాటికి ప్రభుత్వం ఏం సమాధానం చెబుతుందో వినాలి కదా! ఇప్పుడు ప్రతిపక్షనాయకుడు గారు దాదాపు 15 ప్రశ్నలు అడిగారు. నేను దాదాపుగా అన్నీ వ్రాసుకున్నాను. ప్రతి ప్రశ్నకు సమాధానం చెపుదామని నేను అన్నీ వ్రాసుకున్నాను. ప్రతిపక్షనాయకుల మీద ఉండే గౌరవంతో వారు అడిగిన ప్రతి ప్రశ్నను నేను నోట్ చేసుకున్నాను. వారికేమో అజెండా ఉంది. ప్రొద్దున్నే అసెంబ్లీలో బాయ్‌కాట్ చేశాము. ఇక్కడ కూడా బాయ్‌కాట్ చేసి, రాజకీయం చేయాలి, దాంతో లబ్ధి పొందాలనే అజెండా వారికి ఉంది. ఎందుకంటే, వారికి ఈ రాష్ట్రప్రయోజనాల కంటే కూడా రాజకీయ ప్రయోజనాలే ముఖ్యం. ఈ రాష్ట్ర ప్రయోజనాలు కావాలనుకునే వారు ఎవరైనా ఈ బిల్లుకు సపోర్ట్ చేస్తారు. ఈరోజున వారు ఒక మాట అన్నారు. అదేమిటంటే – తెలంగాణ భవిష్యత్తుతో ఈ బిల్లు ముడిపడి ఉందని షబ్బీర్ అలీ గారు అన్నారు. ఇది వాస్తవం అధ్యక్షా. ఈ బిల్లు తెలంగాణ భవిష్యత్తుకు అత్యంత అవసరమైన బిల్లు.

(ట్రెజరీ బెంచెస్ నుండి సభ్యుల హర్షధ్వానాలు)

ఈనాడు మన భారత దేశంలో 'తెలంగాణ' అనే కొత్త రాష్ట్రం ఏర్పడిన తరువాత ఈ రాష్ట్రంలోని ప్రజలకు ఎన్నో ఆకాంక్షలు ఉన్నాయి. అన్ని రంగాలలో కూడా ఉన్నాయి. ముఖ్యంగా నీళ్లు – నిధులు – నియామకాలు అనే స్లోగన్‌కు సంబంధించే ఉద్యమం జరిగింది. నీటి పారుదల రంగంలో గత 6 దశాబ్దాల కాలంగా జరుగుతున్న అన్యాయాన్ని సవరించుకొని, ఈనాడు కోటి ఎకరాల మాగాణిగా నా తెలంగాణ మారాలని, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారు ఒక శపథం పూనారు. ఈనాడు మన రాష్ట్రంలో ఏం జరిగింది? గత ప్రభుత్వాలు అధికారంలో ఉన్నా ఏనాడూ, వాటిని పట్టించుకోలేదు. మనకు ఒక సామెత ఉన్నది. "తలాపున సముద్రం ఉన్నా, చేప దూపకు ఏడ్చినట్లు" మనకు కుడి ఎడమన కృష్ణా–గోదావరి నదులున్నా కూడా ఈనాడు మన రైతుల ఆకలి చావులకు, ఆత్మహత్యలకు కారణం గత పాలకులు కాంగ్రెస్ పార్టీవారే.

ఎట్టకేలకు మనకంటూ ఒక రాష్ట్రం వచ్చింది. మన రైతుల ఆత్మహత్యలు, ఆకలి చావులు ఆగాలి. మనరైతాంగం యొక్క కలలు నిజం కావాలన్నది ఈనాడు మన రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్క రైతు కోరుకుంటున్నాడు. ముఖ్యంగా మన తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రైతుల బ్రతుకులలో మార్పులు రాకపోతే ఇక వచ్చిన ఈ తెలంగాణకు అర్థం ఏం ఉంటుంది? అర్థమే లేదు అధ్యక్షా! అందుకోసమే ఈనాడు మన ముఖ్యమంత్రిగారు కృష్ణా–గోదావరి నదులు మరియు ప్రాణహిత–చేవెళ్ళ గానీ, పెన్‌గంగ పైన ప్రత్యేక దృష్టి పెట్టి ఈ ప్రాజెక్టులన్నీ పూర్తిచేయాలనే పట్టుదలతో ఈ ప్రభుత్వం ముందుకు పోతోంది. అసలు ఈ ప్రాజెక్టులు పూర్తి చేయడానికి ఉన్నటువంటి ఇబ్బందులు ఏమిటి? అని మేము ఒక రెవ్యూ చేసుకున్నప్పుడు మాకు నాలుగు అంశాలు కనపడ్డాయి.

అందులో ఒకటి – భూసేకరణ. రెండవది – డిజైన్లు. మూడవది – రైల్వేలు, జాతీయ రహదారులు మొదలైన వాటికి సంబంధించిన క్లియరెన్సులు తెచ్చుకోవడం. ఫారెస్ట్ క్లియరెన్సులు తెచ్చుకోవడం,

మరొకటి నీటికి గతంలో బడ్జెట్ తక్కువగా కేటాయించడం. ఇవన్నీ గమనించిన మన గౌరవ ముఖ్యమంత్రిగారు బడ్జెట్‌ను రూ.25,000 కోట్ల వరకు పెంచారు.

2.20 మ. 30 కేసులు వేశారు. కాంగ్రెస్‌పార్టీవారు టెండర్లు, భూసేకరణ, ఫారెస్ట్ క్లియరెన్స్‌ల మీద కేసులు వేశారు. హైకోర్టులో స్టే దొరకడం లేదని చెన్నైలో ఉన్నటువంటి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసులు వేసి ప్రాజెక్టులు ఆపే ప్రయత్నాలు చేశారు. ఒకే పార్టీ, ఒకే లాయర్, ఆ నాయకులే కేసులు వేస్తున్నారు.

పాలమూరు ఎత్తిపోతల పథకం మీద కాంగ్రెస్ పార్టీ నాయకుడు హర్షవర్ధన్ రెడ్డి కేసు వేశారు. అదేవిధంగా దేవరకద్రలో శాసన సభ్యులు వెంకటేశ్వర రెడ్డి మీద కాంగ్రెస్ పార్టీ నాయకుడు వి.పవన్ కుమార్ కోర్టుకు వెళ్లారు. కాళేశ్వరం ప్రాజెక్టు మీద కేటిఆర్‌గారి మీద పోటీ చేసి ఓడిపోయిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కె.కె. మహేందర్ రెడ్డి కోర్టుకు వెళ్లారు.

గౌరవ ముఖ్యమంత్రిగారి మాటంటే మాట. ఆయన తెలంగాణ తెచ్చుడో, కేసీఆర్ చచ్చుడో అన్నడు. అన్నట్లు ఈ రోజు తెలంగాణ తెచ్చారు. ప్రాజెక్టులు కట్టి కోటి ఎకరాల మాగాణీగా మారిస్తే మా కాంగ్రెస్ పార్టీకీ పుట్టగతులు ఉండవని భయంతో కేసులు వేస్తున్నారు. ఎవరైతే రేటు నచ్చి స్వచ్ఛందంగా భూ సేకరణకు ముందుకు వస్తే వారి భూమిని సేకరిస్తే వీరికి ఏం ఇబ్బంది? ఎవరైతే రారో వారికి 2013 యాక్ట్ అమలు చేస్తాం.

మా మిత్రులు, ఎంఐఎం సభ్యులు అడిగారు ఎంత వరకు భూసేకరణ చేశారని? ఇప్పటివరకు దాదాపు 47,000 ఎకరాలు జీ.ఓ.123 క్రింద చేశాం. 2013 యాక్ట్ క్రింద 13,000 ఎకరాలు సేకరించాం.

جنہوں نے چاہا، ان کے لئے ہم نے G.O.No.123 کے تحت کیا، جنہوں نے نہیں چاہا، ان کے لئے 2013 ایکٹ کے تحت کیا۔

రైతులు స్పష్టంగా తెలుసుకున్నారు.

కాంగ్రెసు నాయకులు కేసులు వేశారు. ఎవరిమీద అంటే ఊర్లకు పోతే అక్కడ ఎవరూ సంతకాలు చేయకపోతే చనిపోయినవారి మీద కేసులు వేశారు. కాంగ్రెసు పార్టీకి మద్ధతు ఇచ్చే సంఘాలు కూడా ఆలోచించుకోవాలి. తెలంగాణ వస్తే నీళ్లు వస్తాయి అని ఎదురు చూస్తున్న రైతుల కళ్లలో మట్టి కొట్టడం కోసం ముసుగు వేసుకొని ఇటువంటి కార్యక్రమాలకు పాల్పడుతున్నారు. మామిడాల రామచంద్రగారు చనిపోయింది 1.2.2015, కానీ కేసు వేసినది 23.8.2016. చనిపోయిన రైతు వచ్చి సంతకం పెట్టాడా? ఇది డెత్ సర్టిఫికెట్ అధ్యక్షా, ఆధారాలతో చెబుతున్నాను.

جو آدمی مرگیا، وہ کیس کیسے ڈال سکتا ہے صاحب؟ کیس کس نے ڈالا؟ کانگریس پارٹی کے لیڈر نے ڈالا۔ کن کے نام پر؟ وہاں کہاں ہے؟ وہاں صرف انگوٹھا ہے۔ Sign نہیں ہے، جو آدمی مرگیا، اس کا انگوٹھا لگائے، اس کے نام پر کیس ڈالے۔ ایسا صرف ایک جگہ نہیں ہے۔

వేముల ఘాటు గ్రామం సత్యనారాయణ రైతు ఈయన 13.12.2015నాడు చనిపోయారు.

ڈسمبر 2105 میں مر گیا۔ لیکن 2016 میں اس کے اوپر کیس ڈالا ہوا ہے۔ یہ Death Certificate ہے۔

ఇలా చెప్పుకుంటే పోతే ఎన్నో ఉన్నాయి. సర్వే నెం.350 మల్లన్న సాగర్ వేముల ఘాటు గ్రామంలో బాస శ్రీనివాసగారు చనిపోతే వారి మీద కూడా కేసు వేశారు. కుంట మల్లయ్య మొదలైన కేసులన్నింటికి ఒకే న్యాయవాది కె.కె. మహేందర్ రెడ్డి. చనిపోయినవారి పేరు మీద వేలు ముద్రలు వేసి హైకోర్టులో కేసులు వేసి స్టేలు తెచ్చారు.

جو آدمی ہندوستان میں نہیں ہے، دبئی چلا گیا، تین، چار، پانچ، چھ سال ہو گئے، ان کا انگوٹھا لگانا، کیس ڈال دینا۔

వీరు అనేక రకాలుగా అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. మల్లన్న సాగర్‌లో రైతులను రెచ్చగొట్టి ధర్నాలు, నిరాహార దీక్షలు, పాదయాత్రలు, ప్రజలను రెచ్చగొట్టి ఉపన్యాసాలు ఇచ్చారు. మీరు ఎక్కడైతే టెంట్లు వేసి ధర్నాలు చేశారో అక్కడే, అదే ప్రజలు మాకు నమ్మకం ఉందని భూములు ఇస్తామని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఆ టెంటు క్రిందనే రిజిస్ట్రేషన్లు చేయడం జరిగింది.

ప్రజలు ముందుకు వచ్చి భూములిస్తుంటే మీరు కేసులు వేస్తున్నారు. మీరు చేసే కుటిల రాజకీయలను తిప్పికొట్టడం కోసమే ఈనాడు ఈ చట్టాన్ని తీసుకొస్తున్నాం.

ఈ చట్టం నిలుస్తదా? ఈ చట్టం ఎట్లా తెస్తారు అనే మాటలు అడిగారు. రాష్ట్రానికి సంబంధించిన అంశాలలో కేంద్ర ప్రభుత్వం చేసినటువంటి పార్లమెంటు పరంగా తెచ్చిన చట్టాలను మార్పులు, చేర్పులు చేసుకోవాలనుకున్నప్పుడు, రాష్ట్రం తిరిగి తను ఒక కొత్త చట్టాన్ని చేసుకొని రాష్ట్రపతి అనుమతి పొందితే ఆ చట్టం చెల్లుబాటు అవుతుందని మన భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 254 సెక్షన్ 2లో చాలా స్పష్టంగా చెప్పబడింది.

ఆ చట్టం ప్రకారమే మనం కూడా సవరణలు తెచ్చాం. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇదే భూసేకరణ చట్టంలో 6సార్లు తీసుకువచ్చారు. గతంలో ఉండేటటువంటి సెంట్రల్ యాక్టుకు నాగర్జున్ సాగర్ ప్రాజెక్టు అక్విజిషన్ ల్యాండ్ యాక్ట్ 1956లో ఒకసారి

తెచ్చారు. ల్యాండ్ అక్విజిషన్ ఆంధ్రప్రదేశ్ ఎక్స్‌టెన్షన్ అండ్ అమెండ్‌మెంట్ 1959లో ఒక సవరణ తీసుకొచ్చారు. విశాఖపట్నం స్టీల్ ప్రాజెక్టుకు ఒకసారి సవరణ తీసుకొచ్చారు. ల్యాండ్ అక్విజిషన్ ఆంధ్రప్రదేశ్ అమెండ్‌మెంట్ 1976, ల్యాండ్ అక్విజిషన్ యాక్ట్ 1983 సవరణలు తీసుకొచ్చారు. 5సార్లు సవరణ కాంగ్రెస్ పార్టీ వారు తెచ్చారు. అవి చెల్లుబాటు అయ్యాయి. ఈనాడు వారే అడుగుతున్నారు ఎలా తెస్తారని.

జూలై 21, 2011లో సుప్రీంకోర్టులో ఒక జడ్జిమెంట్ వచ్చింది. మన రాష్ట్రంలో కేంద్రప్రభుత్వ చట్టానికి ఒక అమెండ్‌మెంట్ తీసుకొచ్చాం. రెండవ సారి పెళ్లి చేసుకుంటే బెయిలబుల్ శిక్ష ఉండేది. మేము నాన్-బెయిలబుల్ శిక్షవేసే విధంగా మన రాష్ట్ర శాసన సభలో చట్టం చేసి, రాష్ట్రపతి ఆమోదంతో ఆ చట్టాన్ని అమలులోకి తెచ్చుకున్నాం. దాని మీద హైకోర్టుకు, సుప్రీంకోర్టుకు వెళ్లారు. సుప్రీంకోర్టు రాష్ట్రం చేసిన చట్టం చెల్లుబాటవుతుంది అని స్పష్టంగా చెప్పింది.

మన రాష్ట్రం ఏర్పడ్డ తరువాత నేనే మార్కెటింగ్ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్‌తో ఒక చట్టాన్ని తీసుకొచ్చాం. With effect from 1.1.2012 మార్కెటింగ్ శాఖ మంత్రిగా ఒక చట్టాన్ని తీసుకొచ్చాను. దీని మీద హైకోర్టులో కేసు వేశారు. హైకోర్టు రాష్ట్రానికి అధికారం ఉందని తీర్పు ఇచ్చింది. దీని మీద సుప్రీంకోర్టులో కేసు వేశారు. సుప్రీంకోర్టు రాష్ట్రానికి అధికారం ఉందని తీర్పు ఇచ్చింది.

అక్టోబర్ 24, 2016నాడు ఈ జడ్జిమెంట్ వచ్చింది. అప్పీల్ నెం.13604 of 2015. సుప్రీంకోర్టు ఏం చెప్పిందంటే the efforts passage makes it crystal clear that after the State Legislature came into existence, it is competent to enact any law either retrospectively or prospectively within the parameters of the Constitution. రాష్ట్రానికి అధికారం ఉంది. మనం కూడా ఎందుకు తేవాల్సి వచ్చిందంటే 1.1.2014 నుండి 2013 యాక్ట్ అమలులోకి వచ్చింది. తరువాత 3 సార్లు ఆర్డినెన్స్ వచ్చాయి. ఆ సమయంలో కూడా లీగల్‌గా సమస్యలు రాకుండా ఉండటం కోసం దానిని 1.1.2014 పెట్టుకున్నాము తప్ప మరో ఉద్దేశ్యం లేదు.

గౌరవ మిత్రులు అడిగారు ఇది చెల్లుతుందా? మీరు ఎట్లా చేస్తారు? అని అడిగారు. చాలా రాష్ట్రాలు కూడా చేసాయి. ఇది గుజరాత్ రాష్ట్రం చేసినటువంటి చట్టం. గుజరాత్ రాష్ట్రం ఏమిచేసిందంటే the following Act of the Gujarath Legislature was assented by the President of India. On 08-08-2016, it is hereby published for general information. దీనికి లాస్ట్‌కు ఏం చెప్పారంటే further to amend The Right to Fair Compensation and Transparency in Land Acquisition, Rehabilitation and Resettlement (Telangana Amendment) Bill, 2016 in its application to the State of Gujarath. Hence, it is also applicable to the State of Telangana. అనేటువంటిది చాలా స్పష్టంగా తెలుస్తుంది.

షబ్బీర్ అలీగారు సభలో లేకున్నా వారు టీవీలలో అన్నా చూస్తారు. ప్రజలకు కూడా స్పష్టత వస్తుంది. వారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ప్రభుత్వం ఇచ్చే సమాధానాలు విని, క్లారిఫికేషన్ రాకపోతే they can walk out and they have every right to register their protest.

ہم جتنی بات کرنا ہے بات کرتے، آپ کو نہیں سنتے، ہم چلے جاتے۔ یہ کیا طریقہ ہے صاحب؟

వారు మరొక మాట అన్నారు. మన ప్రజలే కదా, ఎక్కువ ఇవ్వండి ఎక్కువ ఇస్తే తప్పేమిటి? ఎందుకు ఇవ్వరు? అని మాట్లాడుతున్నారు. మేము ఎంత ఎక్కువ ఇచ్చామో వారు తెలుసుకోవలసిన అవసరం ఉంది. కరీంనగర్ జిల్లాకు ముఖ్యమంత్రిగారు వెళ్లినప్పుడు, ఇదే కాంగ్రెస్ పార్టీ మిడ్ మానేరు, ఎల్లంపల్లి ప్రాజెక్ట్ కట్టి సంవత్సరాల తరబడి పెండింగ్‌లో పెడితే, ఆ రోజు 18సంవత్సరాల వయసు రానటువంటి వారికి ఇబ్బంది జరుగుతుంది, మేము నష్టపోయినాము అంటే ఈ రోజుకు ఎవరైతే 18 సంవత్సరాలు వయసు వచ్చిన వారందరికీ కూడా తలా రెండు లక్షలు ఎక్స్‌గ్రేషియా రూపంలో ఇస్తామని తెలిపారు. మీరు చేసిన తప్పుకు ఒక్క మిడ్‌మానేరులో 4231 మందికి ఒక్కొక్కరికి రూ.2.00 లక్షల చొప్పున రూ. 84.62 కోట్లు ఇచ్చినటువంటి ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం. ఎల్లంపల్లి ప్రాజెక్టులో 5,101మందికి రూ.102 కోట్లను ఇవ్వడం జరిగింది. అంటే దాదాపు రూ.186 కోట్లును ప్రభుత్వం మన ప్రజలు, మన రైతులు అనుకొని ఇవ్వడం జరిగింది.

అదే విధంగా జీ.ఓ.123 కంటే తక్కువిస్తున్నారని అన్నారు. షబ్బీర్ అలీగారు ఏ ఊరు గురించి చెప్పారో నేను ఆ ఊరు గురించే చెబుతాను. ఉదాహరణకు వేముల ఘాటు గ్రామంలో 2013 భూసేకరణ చట్టం క్రింద భూమిని సేకరించాం. అక్కడ ఇచ్చింది ఎంత అంటే 11 మంది రైతులకు 10 ఎకరాలకు గాను రూ.3.27 కోట్లను ఇవ్వడం జరిగింది. అదే గ్రామంలో సర్వే నెం.లో 72 మంది రైతులకు 99.3 ఎకరాలకు ఒక్కొక్క ఎకరానికి రూ.3,27,000 చొప్పున

రూ.3.54 కోట్లు ఇవ్వడం జరిగింది. రైతులు య్యాక్ట్ ప్రకారం అడిగితే దాని ప్రకారము, 123 ప్రకారం కావాలంటే ఆ విధంగానే ఇవ్వడం జరిగింది.

ایک میں گئے تو 3,27,000 روپے ملے، G.O.No.123 میں آئے تو چھ لاکھ روپے ملے۔

మార్కెట్ విలువ ప్రకారం అక్కడ రూ.52,123లు ఉంటే దానికి 10Times ఎక్కువ ఇచ్చాము. అదే విధంగా జనగాంలో ఒక ఎకరానికి రూ. 13.00 లక్షలు, ఖమ్మం ఒక ఎకరానికి రూ.12.00 లక్షలు ఇలా చాలా చోట్ల అక్కడ స్థానికంగా ఉండే ధరను బట్టి ప్రభుత్వం ఇస్తూ పోతుంది.

గతంలో కరీంనగర్, మిడ్‌మానేరు, ఎల్లంపల్లిలో కాంగ్రెస్ పార్టీ వారు ఇచ్చినది డ్రైల్యాండుకు రూ.75,000 ఇచ్చారు. వెట్‌ల్యాండుకు రూ. 1,50,000 లు ఇచ్చారు. టిఆర్ఎస్ ప్రభుత్వం 123 క్రింద రూ.6.00 లక్షల నుండి రూ.8.00 లక్షల వరకు ఇస్తున్నది. నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ రూ.45,000 నుండి రూ.1,50,000లు ఇస్తే, మనం రూ.5.00 లక్షల నుండి రూ.6.00 లక్షల వరకు టిఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తున్నది. 2015—16లో రూ.7.00 లక్షల వరకు మన రైతులు అనుకునే ముఖ్యమంత్రి గారు ఇవ్వడం జరిగింది.

**2.40 మ.** ఇది కరీంనగర్ జిల్లా, ఇల్లంతకుంట మండలంలోకి వస్తుంది. అనంతగిరి రిజర్వాయర్ ప్రాంతం. చట్ట ప్రకారం వాళ్లకు వచ్చేది రూ.4,74,000, కాని ప్రభుత్వం వారికి రూ.6,75,000 ఇవ్వడం జరిగింది. వారికి ఈ విధానం నచ్చింది కనుకనే, ఎక్కువ డబ్బు వస్తుంది కాబట్టి, జి.ఓ. 123 క్రింద నష్టపరిహారాన్ని ఒప్పుకున్నారు. మల్లన్నసాగర్ విషయానికి వస్తే ఇప్పటికే 80 శాతం మంది రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, తమ భూములను ప్రభుత్వానికి అప్పగించారు. ముఖ్యమంత్రిగారు చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా నిన్న శాసన సభలో హౌసింగ్ రుణాలు రూ.3,900 కోట్ల మేరకు మాఫీ చేశారు. వారు మోపిన భారం అయినప్పటికీ, ముఖ్యమంత్రిగారు ఈ నిర్ణయం తీసుకోవడానికి కారణం మన ప్రజలు అనుకోవడమే. ఈ రాష్ట్రంలో రైతులకు ఇబ్బంది ఉండకూడదని రూ.17,000 కోట్ల మేరకు రుణ మాఫీని ప్రకటించారు. అదే విధంగా పేదలకు ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా మన రాష్ట్రంలో మనిషికి ఆరు కిలోల చొప్పున బియ్యం ఇచ్చిన ప్రభుత్వం ఈ టిఆర్ఎస్ ప్రభుత్వం. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇంట్లో పదిమంది మనుషులు ఉన్నా, 25 కిలోల బియ్యం ఇచ్చారు. కాని ఈ రోజు పదిమంది ఉంటే 10X6=60 కిలోల బియ్యం ఈ ప్రభుత్వం ఇస్తున్నది. భారతదేశంలో ఎక్కడాలేని విధంగా విద్యార్థులకు కూడా సన్నబియ్యంతో సంవత్సరానికి రూ.600 కోట్లు ఖర్చుపెట్టి, అన్నం పెడుతున్నది. దేశంలో ఎక్కడా లేని విధంగా నెలకు వెయ్యి రూపాయలు ఆసరా పింఛన్లు ఇస్తున్న ప్రభుత్వం ఈ టిఆర్ఎస్ ప్రభుత్వం. అలాగే కళ్యాణ లక్ష్మీ. భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా పేదల పెళ్లిళ్లకు రూ.51,000 ఇస్తున్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల గురించి చెప్పుకుంటే భారతదేశంలో ఎక్కడా లేని విధంగా గ్రామీణ ప్రాంతాలలో రూ.5,03,000 ఖర్చుతో, పట్టణ ప్రాంతాలలో రూ.5,30,000 ఖర్చుతో ఇళ్లను నిర్మించి ఇస్తున్న ఏకైక ముఖ్యమంత్రి శ్రీ కెసిఆర్‌గారు.

ఇంత బాగా చేస్తుంటే కూడా ప్రతిపక్షాలు ఈ విధంగా మాట్లాడటం సరైనటువంటిది కాదు. రైతులకు ప్రభుత్వం నోటీసులు ఇచ్చి, ఖాళీ చేయిస్తున్నదని చెప్పారు. ఆ నోటీసులను చూపించమని మేము అడిగితే, చూపించరు. మీ ముందే చట్ట సభల్లో అవాస్తవాలు మాట్లాడుతుంటే, బయట ఏ రకంగా మాట్లాడుతున్నారో ప్రజలు గమనించడం లేదా? సభను పక్కదోవ పట్టిస్తూ, అబద్ధాలు మాట్లాడుతున్నారు. అత్యున్నతమైన పెద్దల సభలోనే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ విధంగా మాట్లాడుతుంటే, ప్రజల దగ్గరకు పోయి, రాజకీయాల కోసం ఏ రకంగా మాట్లాడుతారనేది, మరి ఏ రకంగా ప్రజలను రెచ్చగొడుతున్నారో ఇవ్వాళ ప్రజలు అర్థం చేసుకోవడం లేదా?

రైతులు ఇబ్బందుల్లో ఉన్నారని వారు చెప్పారు. నిజమే. వాళ్ల పొలాలకు నీళ్లు లేక చాలా ఇబ్బందుల్లో ఉన్న మాట వాస్తవమే. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వారికి ఎరువులు, విత్తనాలకు కొరత లేకుండా చూశాము. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు, పోలీస్ స్టేషన్‌ముందు లైన్లు. టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత, 9 గంటలపాటు నాణ్యమైన విద్యుత్తును రైతులకు అందించాము. వారి హయాంలో పొద్దున 3 గంటలు, సాయంత్రం 3 గంటల పాటు, రెండు విడతలలో కరెంటిచ్చేవారు. గంటగంటకు ట్రిప్పు, మోటర్లు కాలిపోవడం, బోర్లు పాడైపోవడం వంటి సమస్యలు రైతులు ఎదుర్కొన్నారు. కాని ఈ రోజు ఆ పరిస్థితి లేదు. పత్తికి రూ.4150 మద్దతు ధర ఉంటే, మేము రూ.5,000 ఇస్తున్నాము. మొక్కజొన్నలకు, వరి ధాన్యానికి మద్దతు ధర కంటే ఎక్కువ మొత్తం రైతులకు లభిస్తున్నది. ఇవన్నీ మేము చేశాము. ఇంకా చేయవలసింది ఏమిటంటే సాగు నీటి ప్రాజెక్టులను పూర్తిచేసి, రైతాంగానికి నీళ్లివ్వవలసిన అవసరం ఉంది. ఇది ఒక్క సాగునీటి ప్రాజెక్టుల గురించి మాత్రమే చేయడం లేదు. ఇప్పుడే శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు చెప్పినట్లు కేంద్ర ప్రభుత్వం ఏ రోడ్డుకైతే భూసేకరణ పూర్తయిందో ఆ రోడ్డుకి ముందు నిధులు కేటాయించి, పనులు

మొదలుపెడతామన్నారు. మరి త్వరగా భూసేకరణ చేసుకుని, మన రాష్ట్రానికి వీలైనంత ఎక్కువ నిధులు తెచ్చుకుని, అతి త్వరగా నేషనల్ హైవేలను ఏర్పాటు చేసుకోవలసిన అవసరం ఉందా, లేదా అని అడుగుతున్నారు.

చేనేత కార్మికులు ఈ ప్రభుత్వం మీద ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. సమైక్య రాష్ట్రంలో వారికి అన్యాయం జరిగిందని, బీవండికి, బొంబాయికి వలసలు పోయారు. గుజరాత్, మహారాష్ట్రకు పోయి బ్రతుకుతెరువుని వెదుక్కుంటున్నారు. ఈ రోజు వాళ్లకోసం వరంగల్‌లో ఒకమెగా టెక్స్‌టైల్ పార్క్ తీసుకువచ్చి, వలసలు పోయిన వారంతా వాపసు రావాలని మేము ప్రయత్నం చేయడం కోసం భూసేకరణ చట్టం తీసుకువస్తే తప్పా అధ్యక్షా? దేనికోసం వీళ్లు వ్యతిరేకిస్తున్నారో నాకైతే అర్థం కావడం లేదు. రాష్ట్ర ప్రయోజనాల కంటే, రాష్ట్రంలో ఉండే పేద ప్రజల ప్రయోజనాల కంటే వీళ్లకి రాజకీయ ప్రయోజనాలే ఎక్కువైపోయినాయి. ఈ రోజు మనం కొత్తగా ఎయిర్‌పోర్టులు తెచ్చుకోవలసిన అవసరం ఉంది. రైల్వే లైన్లను వేగవంతం చేసుకోవలసిన అవసరం ఉంది. హైదరాబాద్‌లో మెట్రో రైలును పూర్తిచేసుకోవలసిన అవసరం ఉంది. ఇవన్నీ రైతులకు, ప్రయోజనం లేకుండా, రాష్ట్రప్రభుత్వము, రైతులు కలిసి సహకారంతో భూసేకరణ వేగంగా చేసుకుందామంటే దీనిని ఈ రోజు వ్యతిరేకించి, రాజకీయం చేయడం కరెక్టు కాదు. ఈ బిల్లుని వ్యతిరేకిస్తున్నారంటే వాళ్లు రాష్ట్రప్రయోజనాలను వ్యతిరేకిస్తున్నట్లు, రైతు ప్రయోజనాలను వ్యతిరేకిస్తున్నట్లు, రాష్ట్రంలో ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణాన్ని వ్యతిరేకిస్తున్నట్లుగా ప్రజలు భావిస్తున్నారు.

గౌరవ సభ్యులు శ్రీ జాఫ్రిగారు rehabilitation and resettlement గురించి ఒక ప్రశ్న అడిగారు. ఆ విషయం గురించి జి.ఓ. 190, 191లో చెప్పడం జరిగింది. ఈ బిల్లులో rehabilitation and resettlement గురించి, అందుకు చెల్లించవలసిన డబ్బుల గురించి పెట్టకూడదు. ఎందుకంటే హైదరాబాద్‌లో ఒకరేటు ఉంటుంది, కరీంనగర్‌లో ఒకరేటుంటుంది, నల్గొండలో ఒక రేటు ఉంటుంది. భూముల విలువలు అన్ని చోట్ల ఒకే రకంగా ఉండదు. దానికి సంబంధించిన ఇతర విషయాలు రూల్స్‌లో పొందుపరచడం జరుగుతుంది. Once the President's accent comes, then Rules will come out. ఆ రూల్స్‌లో అన్ని వివరాలు పొందుపరచడం జరుగుతుంది.

అదే విధంగా మొత్తం ఎంత భూమిని సేకరిస్తున్నారని అడిగినారు. ఇరిగేషన్ వరకైతే ఇప్పటివరకు 60,000 ఎకరాలను సేకరించడం జరిగింది. అందులో 47,000 ఎకరాలు జి.ఓ. 123 క్రింద సేకరించడం జరిగింది. 13,000 ఎకరాలు యాక్ట్ క్రింద సేకరించడం జరిగింది. ప్రతిపక్షం వాళ్లు అసలు ప్రభుత్వం యాక్ట్ అమలు చేయడం లేదంటున్నారు. ప్రభుత్వం యాక్ట్‌ను పక్కదోవ పట్టిస్తున్నదని ప్రచారం చేస్తున్నారు. ఏ రైతులు భూమిని ఇవ్వడానికి సుముఖంగా లేరో, వారికి యాక్ట్ ప్రకారం నష్టపరిహారం చెల్లిస్తున్నాము. కాని వాళ్లు ఏం చేస్తున్నారు? చనిపోయిన వాళ్ల పేర్లమీద, బొంబాయికి, దుబాయికి బ్రతకడానికి వెళ్లిన వాళ్ల పేర్ల మీద వేలి ముద్రలు వేసి, దొంగకేసులు పెట్టి, మీరు భూసేకరణ, ప్రాజెక్టులను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు.

అదే విధంగా గౌరవ సభ్యులు శ్రీ రామచంద్రరావు గారు యాక్ట్ గురించి అడిగారు. దాదాపు 90-95 శాతం గుజరాత్ మరియు కేంద్ర చట్టంలో ఉన్న అంశాలనే మన చట్టంలో పెట్టాము. సులభతరమైనటువంటిది, వేగవంతమైనది, 2013 చట్టం కంటే మెరుగైన అంశాలనే మేము ఈ బిల్లులో పెట్టాము. 2013 చట్టంలో కంటే ఎక్కువ పరిహారమే రైతులకు అందాలి, సులభతరమైన మరియు వేగవంతమైన విధానం ఉండాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము. అంతే తప్ప, ఎవరికో అన్యాయం చేయడమో, ఎవరికో వ్యతిరేకంగా చేయాలనో కాదు. Lumpsum amount గురించి కూడా వారు అడిగినారు. కొంతమంది రైతులు భూసేకరణలో ఇల్లు, భూములు కోల్పోయారనుకుంటే, ప్రభుత్వం వారికి ఇళ్లను నిర్మించి, మీరు అక్కడనే ఉండాలంటే ఎలా? In better search of their livelihood, వారు నేను పక్కన ఉండే పట్టణానికి పోతా, లేకపోతే హైదరాబాద్‌కి పోతానండే మేము వారికి నగదు పరిహారం ఇస్తే, వారు అక్కడికి పోయి, తమకు నచ్చినట్లు బతుకుతారు. నువ్వు అక్కడికి పోవద్దు, ఇక్కడే నీకు ఇల్లిస్తాము, ఇక్కడే బతకాలంటే వాళ్లు నష్టపోతారు. It is an optional thing.

కలెక్టర్లకు ఎక్కువ అధికారాలను ఇచ్చామని చెప్పారు. రెగ్యులర్ 2013 చట్టప్రకారం జరిగితే ప్రిలిమినరీ నోటిఫికేషన్ ఇచ్చి, Collector has to do an enquiry. అక్కడ మార్కెట్ ధర ఎంత ఉంది, రైతుల అభిప్రాయం ఎలా ఉంది? ఆ భూమి వెట్టా, డ్రై ల్యాండా, రాళ్లున్నాయా, ఏమున్నాయి, ఆ వివరాలన్నిటినీ తెలుపుతూ ఒక రిపోర్టు తయారుచేస్తారు. ఇక్కడ మనం ఏం చేశామంటే it is a consent award. రైతు మనం నిర్ణయించిన ధరకు ఒప్పుకున్నాడు, కలెక్టర్ భూమిని తీసుకోవడానికి అంగీకరించారు. ఇంక ఎంక్వైరీ దేనికి? You pass the award అన్నాము. When the rate is to be fixed, the enquiry is required to be conducted. రైతు భూమిని ఇవ్వడానికి ఒప్పుకోకపోయినప్పుడు, రేటు విషయం నిర్ణయం కానప్పుడు, బలవంతంగా భూమిని తీసుకోవాలనుకున్నప్పుడు అప్పుడు ఎంక్వైరీ,

తదితర ప్రాసెస్ ఉంటుంది. Consent Awardలో ఎంక్వైరీ అవసరం ఉండదు. నేరుగా అవార్డ్ పాస్ చేసుకునే అవకాశం ఉంది. వేగవంతంగా ప్రక్రియను పూర్తిచేసుకోవడానికి మనకు సౌలభ్యం ఉంటుంది.

మొత్తంగా ఇది రాష్ట్రంలో రైతుల ప్రయోజనాల కొరకు, రాష్ట్ర అభివృద్ధి కొరకు ఉద్దేశించబడినదని ఈ సభకు మనవి చేస్తున్నాను. ముఖ్యంగా ఇరిగేషన్ ప్రాజెక్టులన్నీ వేగవంతంగా పూర్తి చేయడం కోసం ఈ బిల్లు తీసుకురాబడింది. ఇది ప్రైవేట్ ఫ్యాక్టరీలకుగాని, SEZ లకు గాని, ప్రైవేటు వ్యక్తులకుగాని మనం తెచ్చే భూసేకరణ చట్టం వర్తించదు. ఒకవేళ ప్రైవేటు వ్యక్తుల దగ్గరనుండి తీసుకోవలసి వస్తే అప్పుడు 2013 చట్టం ప్రకారమే భూసేకరణ చేయవలసి ఉంటుంది. ఇది ప్రభుత్వ ప్రయోజనాల కొరకు, రాష్ట్ర ప్రయోజనాల నిమిత్తం ఈ బిల్లును తీసుకురావడం జరిగింది. కాబట్టి గౌరవ సభ్యులందరూ దీనిని ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతున్నాను.

MR. CHAIRMAN: The question is:

SRI T. HARISH RAO, MINISTER FOR IRRIGATION & LEGISLATIVE AFFAIRS (DEPUTIZING THE HON'BLE DEPUTY CHIEF MINISTER): Chairman Sir, I beg to move that:

"That the Right to Fair Compensation and Transparency in Land Acquisition, Rehabilitation and Resettlement Act (Telangana Amendment) Bill, 2016 (L.A. Bill No.26 of 2016) (as passed by the Telangana Legislative Assembly)" be taken into consideration.

(PAUSE)

The motion was carried and the Bill was considered.

**Clauses 2 to 14, Clause 1, Enacting Formula & Long Title:**

MR. CHAIRMAN: The question is:

"That Clauses 2 to 14, Clause 1, Enacting Formula & Long Title" do stand part of L.A. Bill No.26 of 2016.

(PAUSE)

The motion was carried and the Clauses 2 to 14, Clause 1, Enacting Formula and Long Title was added to the Bill.

SRI T. HARISH RAO, MINISTER FOR IRRIGATION & LEGISLATIVE AFFAIRS (DEPUTIZING THE HON'BLE DEPUTY CHIEF MINISTER): Chairman Sir, I beg to move that:

"That the Right to Fair Compensation and Transparency in Land Acquisition, Rehabilitation and Resettlement Act (Telangana Amendment) Bill, 2016 (L.A. Bill No.26 of 2016)" be passed.

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That the Right to Fair Compensation and Transparency in Land Acquisition, Rehabilitation and Resettlement Act (Telangana Amendment) Bill, 2016 (L.A. Bill No.26 of 2016)" be passed.

(PAUSE)

The motion was carried and the Bill was passed.

MR. CHAIRMAN: Now, the House is adjourned to meet again on 30th December, 2016 at 10.00 a.m.)

(The House then adjourned at 2.54 p.m. to meet again at 10.00 a.m. on Friday, 30th December, 2016)

☺☺☺

**“Published under Rule 316 of the Rules of Procedure and Conduct of Business in the Telangana  Legislative Council and Printed at  the Assembly Press, Public Gardens, Hyderabad.”**